హాసంలో గత వారం రోజుల్లో జరిగిన

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

7-12-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 309 పేజీలు: 16 వెల: 6.50


కాలిఫోర్నియాలో భూకంపం

దక్షిణ కొరియా అధ్యక్షుడి కొంపముంచిన సతీమణి బ్యాగ్

5లో

# నాలెడ్జ్ హబ్‌గా ఏపి



శుక్రవారం విశాఖలో డీప్ టెక్ ఇన్నోవేషన్ సదస్సును ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

### మనిషి జీవితంలో అంతర్భాగమైన టెక్నాలజీ
### ఫ్యూచర్ సిటీగా విశాఖ
### రెండు లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్
### లాజిస్టిక్స్ వ్యయం తగ్గించేందుకు ప్రణాళికలు
### డీప్‌టెక్ ఇన్నోవేషన్ సదస్సులో సిఎం చంద్రబాబు వెల్లడి

**విశాఖపట్నం, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ఎపిని నాలెడ్జ్ హబ్‌గా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలియజేశారు. స్థానిక ఓ హోటల్లో నేషనల్ కాంక్లేవ్ ఆన్ డీప్‌టెక్ ఇన్నోవేషన్ సదస్సు శుక్రవారం జరిగింది. ఈకార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ముఖ్యమంత్రి మాట్లాడుతూ 90వ దశకంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గురించి తక్కువగా మాట్లాడు కునేవారు. ఈరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి హైద రాబాద్‌లో హైటెక్ టవర్‌ను నిర్మించి వేలాది మందికి ఉద్యోగ అవకా శాలు కల్పించాం అని అన్నారు. ఆ తర్వాత తాను 14రోజులు పాటు అమెరికాలో పర్యటించి అనేక ఐటీ కంపెనీలు ఏపీకి తీసుకు రావడంలో విజయవంతం అయ్యాయమని వివరించారు. ఆనాడు ఐటీ రంగంలో తాను తీసుకున్న విప్లవాత్మక మార్పులే ఇందుకు కారణం అని చెప్పారు. అప్పట్లో రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీలు అం తంత మాత్రంగానే ఉండేవని అవి ఇప్పుడు గణనీయంగా పెరిగా యని తెలిపారు. కాలక్రమేణా రాష్ట్రంలో ఐటీ విప్లవంతోపాటు వ్యవ సాయ పారిశ్రామిక విప్లవాలు కూడా వచ్చాయని ముఖ్యమంత్రి చెప్పారు. జీవితంలో టెక్నాలజీ ఒక భాగమైపోయిందని దీనిలో వస్తున్న మారు ్పలను ఎప్పటికప్పుడు గమనించి ముందుకు సాగాలని లేకుంటే గ్లోబల్ లెవెల్‌లో టెక్నాలజీతోపాటు పడలేమని ఆయన అన్నారు. ప్రధాని మోడీకూడా ఐటీ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో టెక్ కంపెనీలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ, రియల్ టైం గవ ర్నెన్స్‌లో మన రాష్ట్రంముందంజలో ఉందని డ్రోన్ల విప్లవానికి

>>2



శుక్రవారం విజయవాడలో కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి సురేష్‌గోపి. చిత్రంలో రాష్ట్రమంత్రి దుర్గేష్

## వారసత్వ సంపద పరిరక్షణకు కృషి

### కేంద్రమంత్రి సురేష్ గోపి

### 3రోజులపాటు కృష్ణవేణి సంగీత నీరాజనం

**విజయవాడ.డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ సాంస్కృతిక,కళా వారసత్వ సంపదలను పరిరక్షించేందుకు ప్రభుత్వం అంకిత భావంతో కృషి చేస్తుందని కేంద్రమంత్రి సురేష్ గోపి స్పష్టం చేసారు. సంగీత పర్యాటకం, వారసత్వాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో కేంద్ర,రాష్ట్రప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వశాఖలు సంయుక్తంగా విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో

>>2

## రేషన్ బియ్యం అక్రమ రవాణాపై 'సిట్'

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆరుగురు సభ్యులతో కూడిన సిట్‌కు చీఫ్‌గా వినీత్ బ్రిజ్‌లాల్‌కు బాధ్యతలు అప్పగించారు. సిట్ సభ్యులుగా సీఐడీ ఎస్పీ ఉమామహేశ్వర్, డీఎస్పీలు అశోక్ వర్ధన్ గోవిందరావు,డిఎస్పీలు బాలసుందర్ రావు, రత్తయ్యలను నియమించారు. ప్రతి 15 రోజులకు ఒక సారి కేసు పురోగతిపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. సిట్‌కు పూర్తి స్థాయి అధికారాలు అప్పగించింది. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై కాకి నాడలో ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి.

>>2



## ఎపిలో రూ.1,046 కోట్లతో 18 ఫ్లైఓవర్లు

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

### లోక్‌సభలో వైఎస్సార్సీ ఎంపి మిథున్‌రెడ్డి ప్రశ్నకు సమాధానం

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారులపై రూ.1,046కోట్లతో చేపట్టిన 18 ఫ్లైఓవర్ల నిర్మాణాలు వివిధదశల్లో ఉన్నాయని కేంద్ర రవాణా, రహదారి శాఖమంత్రి నితిన్ గడ్కరి తెలిపారు.ఎన్‌హెచ్216ఎపై మోరంపూడి, ఉండ్రాజవరం జంక్షన్, జొన్నాడ, తేతలి, కైకరం వద్ద నిర్మిస్తున్న ఐదువంతెనలు 2025 ఏప్రిల్ 2 నాటికి పూర్తి అవుతాయని తెలిపారు. ఎన్‌హెచ్16పై గొలగమూడి జంక్షన్, నెల్లూరు టీ జంక్షన్‌ల వద్ద నిర్మిస్తున్న 2 వంతెనలు 2025 సెప్టెంబర్ 11కి, విశాఖపట్నం ఎయిర్‌పోర్టు జంక్షన్ వద్ద నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ 2025 ఫిబ్రవరి 15కి, గుంటూరు మిర్చి యార్డు వద్ద నిర్మిస్తున్న వంతెన జనవరి 6వ తేదీ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఎన్‌హెచ్16పై నాగులుప్పలపాడు గ్రోత్‌సెంటర్, రాజుపాలెం జంక్షన్‌ల వద్ద తలపెట్టిన వంతెనల నిర్మాణాలకు అనుమతి లేఖలు ఇచ్చామని, ఇదే జాతీయ రహదారిలో రాజుపాలెం క్రాస్‌రోడ్డు, జొన్నతాళి క్రాస్‌రోడ్డు, చెవ్వూరు క్రాస్‌రోడ్డు, రణస్థలంటౌన్ పోర్షన్‌తో

>>2



## విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు చర్యలు

### సిఎండిలతో సమీక్షా సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వ పాలనలో నిర్వీర్యమైన విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ రంగానికి సంబంధించి ట్రాన్స్ కో, జెన్ కో, డిస్కంల సీఎండీలతో మంత్రి గొట్టిపాటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే 6 నెలలకు సంబంధించి విద్యుత్ ఉత్పత్తి, వినియోగం, సరఫరాతో పాటు పలు అంశాలను చర్చించారు. ఆరు నెలలకు సంబంధించి విద్యుత్ వినియోగం, డిమాండ్‌లకు అనుగుణంగా ఏ విధంగా విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలి అనే దానిపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గత ప్రభుత్వ తప్పిదాలు ప్రజలకు భారంకాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు భారం లేకుండా విద్యుత్ కొనుగోళ్లు ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు

>>2

## ఎస్సీ విద్యార్థుల శిక్షణకు 7 ఐఐటి, నీట్ కోచింగ్ అకాడెమీలు

### సిఎం చంద్రబాబు

**విజవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఐఐటీ , వైద్యవిద్య, ఇతర జాతీయ స్థాయి విద్యా సంస్థల్లో ఎస్సీ విద్యార్థులు ప్రవేశాలు పొందడమే ఆశయంగా పరిశ్రమించే విద్యార్థుల కోసం ఏపీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.“ ఎక్స్ ”వేదికగా ఆయన వెల్లడించిన సమాచారాన్ని అనుసరించి ఈ ఏడాది నుంచే కార్పొరేటు విద్యా సంస్థలకు దీటుగా 7 ఐఐటీనీట్ కోచింగ్ అకాడమీలను అందుబాటులోకి తీసుకు రానుంది. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా

>>2






వాగ్గేయకారుల చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి సురేష్‌గోపి,రాష్ట్రమంత్రి దుర్గేష్

# వారసత్వ సంపద పరిరక్షణకు కృషి

>> చేపట్టిన కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమానికి కేంద్ర మంత్రి సురేష్ గోపి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక సలహాదారు జ్ఞానభూష్, రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్.ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటిలతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాగ్గేయకారుల చిత్రపటాన్ని కేంద్ర,రాష్ట్రమంత్రులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి సురేష్ గోపి మాట్లాడుతూ కృష్ణవేణి సంగీత నీరాజనం 2వ ఎడిషన్ ప్రారంభోత్సవంలో మీ అందరితో కలిసి పాల్గొనడంగర్వకారణంగా ఉందన్నారు. కేరళలోని ట్రావెన్‌కోర్ రాయల్టీ యొక్క అమూల్యమైన సహకారం, ప్రత్యేకించి స్వాతి తిరునాల్, కొన్ని అత్యంత అద్భుతమైన కర్నాటక కృతులను స్వరపరిచారు. ఇది కేరళలో ఇలాంటి పండుగకు ఇతివృత్తం కావచ్చునన్నారు. ఇటువంటి సంఘటనలు ఈ సంప్రదాయాలకు నివాళులర్పించడం మాత్రమే కాకుండా, ప్రాంతాల అంతటా మన సాంస్కృతిక వారసత్వం యొక్క పరస్పర అనుసంధానంపై మరింతగా పెంచుతాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి, ప్రోత్సహించడానికి నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. విజయవాడకు రావడం నా సొంత ఇంటికి వచ్చినట్టు ఉంది. కర్ణాటక సంగీతాన్ని విజయవాడ నగర వాసులకు పరిచయం చేయడం చాలా సంతోషంగా ఉంది. అన్నమచార్య, త్యాగరాజు, రామదాసులాంటి వ్యక్తులు ఈ గడ్డమీద పుట్టారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సంగీతం, సంస్కృతి, పర్యాటకం, ఆధ్యాత్మిక సంపదను ప్రదర్శించడం ద్వారా "సంగీత పర్యాటకాన్ని" ప్రోత్సహిస్తోన్న మహత్తర కార్యక్రమంగా కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని అభివర్ణించారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల ఆర్థిక సలహాదారు జ్ఞాన భూషణ్ మాట్లాడుతూ నేటి నుండి మూడు రోజుల పాటు (డిసెంబర్ 6,7,8,తేదీల్లో) కార్యక్రమం జరుగుతుందన్నారు. 3 రోజుల్లో 35 ప్రదర్శనలు, 140 మంది ప్రతిభావంతులైన కళాకారులు, అనుభవజ్ఞులైన మేస్ట్రోలతో ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో అయితే కళలు విలసిల్లుతాయో ఆ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కళలు, సంస్కృతి దేదీప్యమానంగా వెలుగొందుతాయన్నారు. రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ రాష్ట్ర కళలు, సంగీతం, సంస్కృతి, సంప్రదాయాలను అద్భుతంగా వివరించి చెప్పిన తేజస్వి సంగీతం గొప్పదనాన్ని చక్కగా వర్ణించారు. మలయాళంలో కేంద్ర మంత్రి సురేష్ గోపిని పొగడ్తలతో ముంచెత్తారు. కార్యక్రమంలో టూరిజం శాఖ సెక్రటరీ వినయ్ చంద్, ఎండి కే. ఆమ్రపాలి, కేంద్ర, రాష్ట్ర టూరిజం అధికారులు పాల్గొన్నారు.. తొలుత తుమ్మలపల్లి కళాక్షేత్రం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆహార, చేనేత, హస్తకళలు ఉత్పత్తులు ప్రదర్శించిన స్టాల్స్ ను పరిశీలించిన వారిలో కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రి టూరిజం శాఖ ఉన్నతాధికారులు, తదితరలు ఉన్నారు.

# నాలెడ్జ్ హబ్‌గా ఏపి

>> నాంది పలకడం పరిపాలన సౌలభ్యం మరింత అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఏపీ ను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నామని ఇందులో భాగంగా సుమారురెండు లక్షల కోట్ల రూపాయలను గ్రీన్ హైడ్రోజన్ పై ఖర్చు చేస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే గ్రీన్ కారిడార్లను ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

ఇది ఇలా ఉండగా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు టెక్నాలజీ రంగాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసికుంటున్నామని కానీ జనాభా ఈరోజు మనకు కొదవలేనంత మానవ వనరుగా మారిందని సీఎం చంద్రబాబు చెప్పారు. లాజిస్టిక్ కాస్ట్ పెరుగుతోందన్న విషయం చాలమంది తన దృష్టికి తీసుకువచ్చారని దీనిని తగ్గించేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. ఇదిలా ఉండగా 1098లో విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకువచ్చామని తద్వారా ఈ రంగంలతో మంచి ఫలితాలను సాధిస్తున్నామని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో తయారు వుతున్న వివిధ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి గుర్తింపు రావాలని తన ఆకాంక్షిస్తున్ననని ఎందుకు ఆయా వర్గాలు కృషి చేయాలని చంద్రబాబు కోరారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త ఒక ఐటీ నిపుణుడు ఎదగాలని చంద్రబాబు ఆకాంక్షించారు. రతన్‌టాటాను తాను ఆదర్శంగా తీసుకొని పనిచేశా నని పారిశ్రామికవేత్తలు కూడా ఆయన మార్గాన్ని అనుసరించాలని విజ్ఞప్తి చేశారు.

చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ మాట్లాడుతూ విజన్ 2047లక్ష్యంగా చంద్రబాబు నాయుడు పలు లక్ష్యాలతో ముందుకు వెళుతున్నారని ప్రతి ఏడాది 15శాతం అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తు న్నామని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతం చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. మాజీ చీఫ్ సెక్రటరీ టక్కర్ మాట్లాడుతూ టెక్నాలజీ రంగంలో అనేక దేశ విదేశీ సంస్థలు మనతో కలిసి పనిచేయడానికి ముందుకు వస్తున్నాయని తెలిపారు.

స్టార్టప్ కంపెనీలు పెద్ద సంఖ్యలో మన రాష్ట్రంలో ఏర్పాటు కానున్నా యని వివరించారు. జిఎంఎస్‌టి చైర్మన్ కుటుం బరావు మాట్లాడుతూ 2014-15లో ముఖ్య మంత్రి చంద్రబాబు దావోస్‌లో పర్యటించిన తర్వాత మన రాష్ట్రానికి అనేక కంపె నీలు తరలివచ్చాయని చెప్పారు. టెక్నాలజీ పరంగా ముందున్న మన రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉం దని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టెక్‌ఎగ్జిబిషన్‌ను సందర్శించారు.

# ఎపిలో రూ.1,046 కోట్లతో 18 ఫ్లైఓవర్లు

>> పాటు ఎన్‌హెచ్44పై కియా వద్ద తలపెట్టిన ఫ్లై ఓవర్ల నిర్మాణాలకు బిడ్లు పిలిచామని అన్నారు. ఎన్‌హెచ్16లో శ్రీసిటీ జీరో పాయింట్, చిల్లకూరు సెంటర్‌ల వద్ద తలపెట్టిన ఫ్లై ఓవర్ల నిర్మాణాలకు బిడ్లుపిలవాల్సి ఉందని నితిన్ గడ్కరి వివరించారు.లోక్‌సభలో నిన్న వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు.వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఒక ప్రకటనలో వెల్లడించింది.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై 'సిట్'

>> ఇటీవల కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు తరలిస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తించారు. ఆ క్రమంలో ఆ బియ్యం నిల్వ ఉన్న నౌకను సీజ్ చేయాలని అధికారులను ఆయన ఆదేశించిన విషయం విధితమే. అయితే ఇటీవల అమరావతిలో సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. వీరిద్దరు భేటీలో కాకినాడ పోర్టు నుంచి బియ్యం చర్చించారు., ఇ దే అంశంపై ఇటీవల కేబినెట్ భేటీలో చర్చించినట్లు సమాచారం. ఆ క్రమంలో తాజాగా కాకినాడ నుంచి బియ్యం అక్రమ రవాణాపై సిట్ ఏర్పాటు చేస్తే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మరోవైపు కాకినాడ పోర్ట్‌లో దాదాపు 40 శాతానికి పైగా వాటాను చైర్మన్ కేవీ రావుపై గత ప్రభుత్వంలోని వైసీపీ పెద్దలు ఒత్తిడి తీసుకు వచ్చారనే ఆరోపణలు వచ్చాయి. ఇదే అంశంపై సీఎం చంద్రబాబు సైతం స్పందించారు. ఆ క్రమంలోవైకాంగ్రెస్ పార్టీ అగ్రనేతలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే సిట్‌ను ఏర్పాటు చేసారు.దర్యాప్తులో భాగంగా సిట్‌కు.వివిధ ప్రభుత్వ శాఖలకు సంబం ధించిన సమాచారం అందించేందుకు సహకరించాలని సూచించింది.



శుక్రవారం ఒడిశాలోని ఉపర్‌బేద ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బాల్యస్నేహితులను కలుసుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు చర్యలు

>> సూచించారు. గత ఐదేళ్ల పాటు చేసిన చారిత్రాత్మక తప్పిదాలు ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు గుదిబండగా మారాయని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటుందని, అందుకు అనుగుణంగానే విద్యుత్ రంగానికి సంబంధించి ఎటువంటి సమస్యలూ ఎదురు కాకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. సోలార్, విండ్ వంటి పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో ఉత్పత్తిని డిమాండ్ మేరకు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఏ ఏ ప్రాంతాల్లో, ఏఏ కాలాల్లో విద్యుత్ వినియోగం పెరుగుతుందో, ఎప్పుడు తగ్గుతుందో పరిశీలించి దానికి తగినట్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు సూచించారు. అదే విధంగా లోఓల్టేజ్ సమస్యలు తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్వా, ఫౌల్ట్రీ రంగాలకు ఇచ్చే రాయితీలపై అధికారులతో మంత్రి చర్చించారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు అందించే ఉచిత విద్యుత్ పై చేస్తున్న దుష్ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలన్నారు. రాబోయే 6 నెలల కాలానికి విద్యుత్ రంగానికి సంబంధించి ఎటువంటి సమస్యలు లేకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని మంత్రి పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ అలసత్వం కారణంగా గ్రామాల్లో నెలకొన్న అంధకారాన్ని తొలగించేదుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో భ్రష్టుపట్టిన ఎల్‌ఈడీ వీధిదీపాల ప్రాజెక్టుకు జీవం పోసేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. పంచాయతీలకు గుదిబండగా మారిన వీధిదీపాల నిర్వహణను మళ్లీ కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇంధన సామర్థ్య సేవల సంస్థ (ఈఈఎస్‌ఎల్)కు అప్పగించే విషయాన్ని పరిశీలిస్తోంది. ఇందుకోసం ముగ్గురు ఐఏఎస్ అధికారులతో నియమించిన కమిటీ ఇప్పటికే రంగంలో దిగింది. ఎల్‌ఈడీ వీధిదీపాల ప్రాజెక్టును తిరిగి ప్రారంభించేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం పూర్తిచేసి పది రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. గ్రామాల్లో సంప్రదాయ ట్యూబ్‌లైట్ల స్థానంలో ఎల్‌ఈడీ వీధిదీపాలు ఏర్పాటుచేసే ప్రాజెక్టును 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించారు. ఎల్‌ఈడీలు ఏర్పాటు చేయడానికంటే ముందు ప్రతి సంవత్సరం విద్యుత్తు ఛార్జీలకు దాదాపు రూ.338.95 కోట్లు వరకు ఖర్చు అయ్యేది. ఆ తర్వాత ప్రతి ఏడాదికి విద్యుత్తు ఛార్జీల ఖర్చు రూ.169.47 కోట్లకు తగ్గడం గమనార్హం. ఇలా రెండేళ్లు చక్కగా సాగిన ప్రాజెక్టుకు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అనేక అడ్డంకులను సృష్టించారు. ఈఈఎస్‌ఎల్‌కి బిల్లులు భారీగా బకాయి పెట్టారు. పంచాయతీలు, గ్రామ సచివాలయాలకు వీధిదీపాల నిర్వహణను అప్పగించారు. దీంతో వాటి నిర్వహణ అధ్వానంగా తయారైంది. రెండున్నరేళ్ల క్రితం గ్రామాల్లో 95 ఎల్‌ఈడీ దీపాలు వెలిగేవి. రాష్ట్రంలో 22.22 లక్షల ఎల్‌ఈడీ దీపాలంటే అందులో 15 లక్షలు వరకు వెలగడం లేదు. ఎల్‌ఈడీ వీధిదీపాల ప్రాజెక్టు నిర్వహణలో కీలకమైన ఈఈఎస్‌ఎల్‌కి చెల్లించాల్సిన బకాయిలు రూ.570 కోట్లకు చేరాయి. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈఈఎస్‌ఎల్‌తో జరిగిన ఒప్పందంలో కుంభకోణం ఉందన్న అనుమానంతో గత ప్రభుత్వం అనేక విచారణలు చేయించింది. అవకతవకలకు ఆస్కారమే లేదని దర్యాప్తు సంస్థలు తేల్చేశాయి. 2017 నుంచి పదేళ్ల వరకు వాటి నిర్వహణ చేపట్టేందుకు ముందుకొచ్చింది. ఎల్‌ఈడీల ఏర్పాటుతో యూనిట్‌కు సరాసరి రూ.56 చొప్పున ఆదా అయిన విద్యుత్తు ఛార్జీల ఖర్చులో ఈఈఎస్‌ఎల్‌కి రూ.45 (80% ) చెల్లించాలి. మిగిలిన రూ.11 (20% ) తిరిగి పంచాయతీలకే జమకానుంది. సమీక్ష సమావేశంలో విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, జెన్ కో ఎండీ చక్రధర్ బాబు, ట్రాన్ కో జేఎండీ కీర్తీ చేకూరి తో పాటు డిస్కం ల సీఎండీలు, పలువురు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# 7 ఐఐటి,నీట్ కోచింగ్ అకాడెమీలు

>> ఏర్పాటు చేయనున్న ఐఐటీనీట్ కోచింగ్ అకాడమీలను ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికగా అందుబాటులోకి తీసుకురానున్నారు. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులకు సంబంధించిన 3 నీట్ ఐఐటీ కోచింగ్ అకాడమీలున్నాయి. వీటిని కూడా 201419 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో అడవితక్కెళ్ల పాడు(గుంటూరు), చిన్నటేకూరు(కర్నూలు), ఈడుపుగల్లు(విజయవాడ)లో నెలకొల్పారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం గత ఐదేళ్లలో అదనంగా ఒక్క కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయలేదు.తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడింటిని అందుబాటులోకి తీసుకువచ్చేలే చర్యలు చేపట్టినట్లు సీఎం చంద్రబాబు వివరించారు. వీటిని విజయనగరం జిల్లా చీపురుపల్లి, తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురం, అనంతపురం జిల్లాలోని బి.పప్పూరు, విశాఖపట్నంలోని శ్రీకృష్ణాపురం, ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండ, పశ్చిమగోదావరి జిల్లాలోని ద్వారకా తిరుమల, చిత్తూరు జిల్లాలోని కుప్పంలో ఏర్పాటు చేయనుంది. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే ఉన్న గురుకులాల్లోనే ఈ అకాడమీలకు అదనపు వసతులు కల్పిస్తారు. 1,120 మంది విద్యార్థుల ఎంపికకు అవకాశం : కొత్తగా ఏర్పాటు కానున్న ఐఐటీనీట్ కోచింగ్ అకాడమీల్లో 1,120 మంది విద్యార్థులకు శిక్షణ అందించనున్నారు. ఈ ఏడాది ఇప్పటికే విద్యాసంవత్సరం ముగింపునకు వచ్చినందున పదో తరగతి పాసైన విద్యార్థుల నుంచి కాకుండా ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల మార్కులు, తల్లిదండ్రుల అంగీకారం ఆధారంగా 560 మంది ఎంపిక చేసి ఉచిత శిక్షణ అందించాలని అధికారులు నిర్ణయించారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన మూడు ఐఐటీనీట్ కోచింగ్ అకాడమీల ఎస్సీ విద్యార్థులకు ఉచిత శిక్షణ కారణంగా ఇప్పటి వరకు 1,614 మంది ఐఐటీ, నీట్ ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించారు. గత 8 ఏళ్లలో జేఈఈ ప్రవేశ పరీక్షలకు ఈ అకాడమీలకు చెందిన 1,261 మంది విద్యార్థులు హాజరుకాగా 800 మంది అర్హత సాధించారు. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అదనంగా మరో 7 అకాడమీలు అందుబాటులోకి రానుండటంతో ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు మరింత లబ్ధి చేకూరే అవకాశముంది. పదోతరగతిలో సాధించిన మార్కులను ప్రాతిపదికగా తీసుకుని ఎంట్రెన్స్ టెస్ట్ ద్వారా ప్రతిభావంతమైన విద్యార్థులను ఎంపిక చేసి ఐఐటీ, నీట్ ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇస్తారు. సాధారణ గురుకులాలకు భిన్నంగా ఇక్కడి విద్యార్థులకు డిజిటల్ బోధన, ప్రత్యేక స్టడీ మెటీరియల్, ఇతర అత్యుత్తమ సదుపాయాలు అందుబాటులోకి తీసుకురానున్నారు.ఎక్కువ మంది సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యార్థులు జాతీయ స్థాయి ప్రవేశాల్లో అర్హత సాధించేలా శిక్షణ ఇచ్చేందుకు ఇప్పటికే నైపుణ్యం కలిగిన అధ్యాపకులను ఎంపిక చేశారు. ఆర్థిక శాఖ నుంచి అనుమతి వచ్చిన వెంటనే తరగతులు ప్రారంభించేలా సాంఘిక సంక్షేమ గురుకులాల సొసైటీ అధికారులు తదుపరి చర్యలు తీసుకుంటున్నారు.ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికగా ఏడు ఐఐటీనీట్ కోచింగ్ అకాడమీలు అందుబాటులోకి వస్తాయని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు." ఎక్స్ "లోనే మరో పోస్టులో జీరో టాలరెన్స్ విదానంతో వెళ్తాం. రాజకీయ ముసుగులో నేరాలు చేయాలనుకునే వారికి ముసుగు తొలగిస్తామని తెలిపారు. త్వరలో టూరిజం పాలసీ కూడా తీసుకొస్తాం. అమరావతి, పోలవరాన్ని పట్టాలెక్కించాం. గోదావరికృష్ణాపెన్నా నదులు అనుసంధానం చేస్తే రాష్ట్రంలో కరవు ఉండదు. సూపర్6 లో ఇచ్చిన దీపం2 పథకం అమలు చేశాం. 48 గంటల్లోనే సిలిండర్ కు డబ్బులు అందిస్తున్నాం. లబ్ధిదారులకు నేరుగా అందించే విధానాన్ని త్వరలో తీసుకొస్తాం 150 రోజుల్లో లక్షల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టాం. రూ.860 కోట్లతో రోడ్లపై గుంతలు పూడ్చుతున్నాం. గౌడలకు 10 శాతం మద్య షాపులు కేటాయించాం.

దూపదీపనైవేద్యాలకు రూ.10 వేలకు పెంచాం. వేద విద్య అభ్యసించిన వారికి రూ.3 వేలు భృతి అందిస్తున్నాం. రైతులకు పెట్టిన 1670 కోట్ల బకాయిలు చెల్లించాం. పాడి రైతులకు 90 శాతం రాయితీతో షెడ్లు నిర్మిస్తున్నాం. కొప్పర్తి, ఓర్వకల్లు, నక్కపల్లి, కృష్ణపట్నం ఇండస్ట్రియల్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నాం. ఓర్వకల్లులో 300 ఎకరాలు డ్రోన్ హబ్ కు కేటాయించాం. రైల్వే జోన్ కు భూమి కేటాయించాం..త్వరలో ప్రధాని మోదీ భూమి పూజ చేస్తాం. డిసెంబరులో లక్ష ఇళ్ల గృహ ప్రవేశాలు నిర్వహిస్తాం. గ్రామాల్లో 3, పట్టణాల్లో 2 సెంట్ల ఇంటి జాగా ఇస్తాం. సంపద సృష్టించి ఆదాయంపెంచి, మళ్లీ పేదల సాధికారతకు ఖర్చు చేస్తాం. సూపర్ 6 హామీలను పూర్తిగా నెరవేర్చడమే కాదు. అదనంగా మరిన్ని పథకాలు అమలు చేస్తాం. అని స్పష్టం చేశారు.అమరావతి, పోలవరం, విద్యుత్ రంగం విధ్వంసం చేశారు. ఐదేళ్ల పెట్టుబడి దారుల్లో నమ్మకం పోయింది. ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఏమీ కల్పించలేదు. ఐదేళ్ల పాటు రాష్ట్రం విష వలయంలో చిక్కింది. ఆస్తుల సృష్టి లేదు...ఆదాయం పెరగలేదు. ఆదాయం తగ్గింపుతో పాటు పన్నులు పెంచారు. బటన్లు నొక్కేందుకు అప్పులు తెచ్చారు...ఆస్తులు తాకట్టు పెట్టారు.

మేము అధికారంలోకి రాగానే 7 శ్వేత పత్రాలు విడుదల చేశాం. స్వర్ణాంధ్ర విజన్ 2047 రూపకల్పన చేశాం. ప్రజలు 21 మంది ఎంపీలను గెలిపించడంతో ఢిల్లీలో పలుకుబడి పెరిగింది. కేంద్ర సహకారం లేకుంటే రాష్ట్రం ఏమయ్యేదో తెలిసేది కాదు. రాష్ట్రాన్ని వెంటిలేటర్ నుండి ఇప్పుడే వెలికి తీశాం. 150 రోజుల్లో ఎన్నో పథకాలు, నిర్ణయాలు, పాలసీలు తెచ్చాం. సంపద సృష్టించి, ఉపాధి మార్గాలు పెంచాలని ముందుకెళ్తున్నాం. ఏ రాష్ట్రంలో లేని విధంగా 6 పాలసీలు తెచ్చాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ముందుకెళ్తున్నాం. సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే 5 హామీల అమలపై సంతకం చేశాం. 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నా మన్నారు. రూ.4 వేలు సామాజిక పెన్షన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఏపీ. ధనిక రాష్ట్రాలు కూడా ఇవ్వడం లేదన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 07-12-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
షష్ఠి ఉ.11.06
ధనిష్ఠ సా.4.50
వర్జ్యం : రా.11.47-1.20
దు.ఉ.6.33-8.06
శుభసమయం : ఉ.7.58-8.30,
సా.3.00-4.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** అరుదైన ఆహ్వానాలను అందుకుంటారు. బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**వృషభం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. చర్చాగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

**మిథునం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. భూముల వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కర్కాటకం :** మానసిక వత్తిడి అధికంగా ఉంటుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**సింహం:** కొత్త వారితో పరిచయాలు ఏర్పడతాయి. ఇంట్లో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది.

**కన్య :** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఋణాలు తీరుతాయి.

**తుల :** పనులు అనుకున్న రీతిలో పూర్తికాగలవు. పాత బాకీలు వసూలవుతాయి.

**వృశ్చికం:** ఇంటర్వ్యూలలో పాల్గొంటారు. మంచి చెడులను వివరించి చెప్పే పెద్దలు సలహాలు మేలును చేకూరుస్తాయి.

**ధనుస్సు:** కార్యాలయంలో మీ శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మకరం:** ఊహించని ఆహ్వానాలను అందుకుంటారు. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** నూతన పెట్టుబడులకు తగిన లాభాలను పొందుతారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**మీనం :** భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. కళారంగాల వారికి అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 543860
2nd Prize Rs.7000/- 88876
3rd Prize Rs.3500/-
00821 01137 12949 21271 28765
33334 55470 56802 71871 79383
4th Prize Rs.200/-
1460 3500 4235 4372 4694
5747 6544 6567 7527 9490
5th Prize Rs.100/-
1198 3790 4269 4514 5882
6386 6485 7074 8337 9422
6th Prize Rs.50/-
0046 1530 2946 4699 7162 8529
0054 1588 3022 4793 7189 8630
0188 1762 3028 5044 7256 8702
0241 1851 3473 5148 7309 8855
0294 1969 3720 5563 7312 8963
0342 2066 3819 5678 7333 9039
0424 2076 3829 5783 7504 9240
0505 2078 3923 5800 7537 9287
0526 2154 3950 6015 7561 9346
0638 2266 4030 6437 7582 9379
0659 2348 4040 6516 7654 9429
0671 2514 4128 6708 8026 9554
0810 2602 4176 6741 8036 9585
1097 2643 4361 6885 8081 9629
1140 2742 4425 6947 8430 9998
1276 2815 4476 7107 8444
1332 2829 4510 7125 8509

KUIL SERIES Dr No:23
1st Prize Rs.100000/- 896442
2nd Prize Rs.7000/- 26391
3rd Prize Rs.3500/-
01458 07951 11645 23971 27178
41060 45702 73902 80733 83920
4th Prize Rs.200/-
1260 2036 3552 3898 4159
5129 5399 7644 7669 8095
5th Prize Rs.100/-
2252 2726 3572 3999 4775
6466 6708 7004 7213 9282
6th Prize Rs.50/-
0053 1650 3780 5749 7679 8637
0189 1733 3825 5753 7727 8727
0266 1896 4117 5860 7844 8753
0284 1909 4138 5961 7856 8784
0645 1967 4263 6067 7868 9210
0898 2039 4326 6133 7882 9212
0900 2082 4414 6234 7911 9245
0962 2197 4572 6317 7998 9275
1119 2521 4582 6381 8072 9350
1163 2933 4599 6627 8126 9373
1237 3230 4651 7180 8201 9462
1248 3253 4684 7292 8231 9554
1249 3284 4794 7320 8232 9590
1322 3308 5043 7440 8356 9645
1365 3410 5113 7501 8434 9656
1443 3468 5441 7514 8459
1609 3535 5514 7540 8522

DEAR SERIES Dr No:23
1st Prize Rs.100000/- 596411
2nd Prize Rs.7000/- 57072
3rd Prize Rs.3500/-
00555 10892 27243 40080 61476
68811 72597 83892 92184 96034
4th Prize Rs.200/-
0070 2103 3416 3743 4635
4704 5148 6746 7575 8153
5th Prize Rs.100/-
0087 0627 2884 3647 5179
6212 6423 7312 9027 9129
6th Prize Rs.50/-
0061 2063 4024 5711 7089 8721
0230 2267 4300 5742 7135 8735
0263 2571 4333 5865 7178 8936
0542 2936 4410 5880 7198 9092
0618 3082 4571 5895 7225 9113
0656 3178 4911 6125 7282 9221
0673 3213 4968 6239 7455 9305
0835 3404 4984 6456 7527 9397
1008 3516 5025 6478 7553 9463
1052 3594 5072 6509 7693 9545
1067 3674 5086 6663 8290 9566
1226 3774 5258 6744 8323 9806
1390 3779 5294 6779 8416 9911
1426 3815 5357 6959 8442 9927
1892 3881 5359 6986 8510 9964
1944 3949 5395 6997 8542
2041 3975 5542 7049 8585

SINGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 781886
2nd Prize Rs.7000/- 72620
3rd Prize Rs.3500/-
00067 08381 09730 26219 39547
48882 52203 59158 66509 72176
4th Prize Rs.200/-
0292 1346 2712 3724 5101
6017 6788 9275 9619 9626
5th Prize Rs.100/-
0056 3047 3764 4125 5014
8720 8748 9142 9656 9891
6th Prize Rs.50/-
0002 1252 3671 5344 6639 8757
0010 1475 3698 5350 6666 8760
0117 1688 3884 5377 6685 8879
0207 1859 4002 5414 6727 8888
0285 1888 4040 5449 7063 8959
0303 2345 4070 5458 7397 9121
0356 2346 4161 5559 7510 9159
0365 2576 4353 5633 7577 9191
0414 2622 4376 5666 7817 9258
0460 2718 4561 5792 7825 9437
0481 2727 4807 5877 7955 9495
0492 2896 5070 5922 8008 9670
0613 2911 5091 5945 8393 9676
0837 2933 5147 6053 8481 9709
1009 3214 5213 6373 8492 9934
1082 3430 5235 6524 8582
1169 3603 5260 6549 8644

ROSA SERIES Dr No:23
1st Prize Rs.100000/- 639145
2nd Prize Rs.7000/- 76545
3rd Prize Rs.3500/-
00318 03622 06332 25556 35222
35560 57791 69644 84279 98014
4th Prize Rs.200/-
1263 4064 5071 5964 6701
6859 7606 8668 8696 9367
5th Prize Rs.100/-
0506 1138 2781 3226 4245
5984 7133 7205 7533 8247
6th Prize Rs.50/-
0039 2251 4736 5911 7308 9006
0321 2298 4797 5925 7337 9007
0372 2498 4930 5946 7521 9057
0455 2626 4994 5947 7652 9070
0802 3012 5105 6086 7698 9137
0919 3346 5177 6088 7765 9185
1040 3459 5225 6128 7778 9209
1124 3774 5315 6156 7792 9212
1269 3849 5318 6315 7913 9225
1367 4207 5338 6548 8103 9268
1715 4236 5470 6570 8226 9284
1849 4378 5665 6585 8229 9286
1913 4419 5739 6647 8482 9346
2107 4524 5747 6668 8534 9458
2137 4546 5767 6850 8656 9836
2180 4562 5774 7125 8687
2184 4640 5860 7166 8802

THANGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 174119
2nd Prize Rs.7000/- 61717
3rd Prize Rs.3500/-
06582 12801 28852 31494 59720
65077 70926 74303 82040 99237
4th Prize Rs.200/-
0157 1246 2848 5557 5904
6019 7332 7449 7789 9293
5th Prize Rs.100/-
2213 2650 3292 3882 3906
4177 4750 6547 8441 9663
6th Prize Rs.50/-
0075 1397 2855 5384 6686 8559
0186 1562 2873 5470 6731 8590
0200 1629 2980 5520 6891 8595
0393 1674 3996 5811 6964 8696
0427 1679 4295 6105 7032 8837
0527 1740 4371 6112 7155 8984
0734 1860 4492 6122 7229 9104
0812 1901 4586 6169 7257 9115
0972 1905 4682 6294 7430 9154
0979 1920 4753 6322 7468 9340
0987 1967 4954 6328 7533 9373
1140 2171 5016 6331 7730 9527
1204 2312 5052 6371 7764 9627
1228 2390 5068 6466 7775 9817
1286 2549 5091 6586 8147 9899
1305 2561 5202 6636 8263
1376 2660 5264 6684 8360

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 228450
2nd Prize Rs.7000/- 54471
3rd Prize Rs.3500/-
05255 06641 08080 29492 42109
45862 61489 65619 80379 94009
4th Prize Rs.200/-
2211 3205 4849 5306 6535
7164 7537 8292 9551 9926
5th Prize Rs.100/-
2950 3004 3840 4296 4668
5446 5894 6389 6815 8664
6th Prize Rs.50/-
0016 1578 3408 4353 6523 8576
0094 1718 3424 4384 6579 8686
0125 1833 3433 4409 6687 8786
0215 1919 3543 4837 7170 8844
0263 1998 3592 4855 7287 9057
0285 2015 3660 5210 7308 9212
0522 2023 3743 5229 7403 9233
0533 2029 3809 5254 7484 9321
0802 2068 3936 5484 7671 9336
1074 2100 3946 5526 7811 9355
1177 2159 3985 5584 7896 9594
1371 2351 4176 5748 8059 9607
1388 2369 4223 5811 8134 9622
1399 2698 4231 6198 8207 9629
1416 2700 4268 6438 8310 9726
1427 3169 4317 6440 8380
1567 3233 4330 6519 8386

KUMARAN SERIES Dr No:23
1st Prize Rs.100000/- 723844
2nd Prize Rs.7000/- 76159
3rd Prize Rs.3500/-
05784 09182 21795 39743 61553
84150 88762 92257 96024 98655
4th Prize Rs.200/-
0826 0900 1566 2761 2934
3193 3417 5883 6519 9142
5th Prize Rs.100/-
0841 2237 2357 6232 6983
7163 7367 7783 9253 9713
6th Prize Rs.50/-
0113 2175 3684 4719 6897 8082
0114 2185 3746 4875 6908 8181
0202 2206 3754 4880 7074 8351
0331 2286 3799 4926 7107 8397
0848 2298 3817 5059 7419 8538
1111 2352 3818 5143 7564 8643
1175 2425 3840 5223 7614 8679
1372 2648 3953 5232 7662 8722
1424 2749 3993 5556 7698 8728
1684 2788 4074 5745 7717 9084
1804 2948 4165 5793 7745 9324
1819 2963 4204 5905 7746 9454
1909 3026 4263 5972 7815 9680
1968 3071 4391 6136 7824 9753
1993 3239 4393 6641 7994 9804
2070 3295 4595 6815 8006
2126 3552 4656 6843 8044

SWARNALAXMI SERIES Dr No:23
1st Prize Rs.100000/- 795240
2nd Prize Rs.7000/- 84410
3rd Prize Rs.3500/-
16774 27160 38625 49837 51904
62504 73449 73647 73810 95638
4th Prize Rs.200/-
0228 1446 5760 6484 6675
6892 6913 8066 8096 9168
5th Prize Rs.100/-
1009 1146 1479 2911 3245
4548 5354 5426 8804 9100
6th Prize Rs.50/-
0001 1681 3867 6010 7558 8682
0075 1774 3977 6297 7761 8711
0575 1950 4018 6450 7765 9113
0617 2191 4117 6468 7780 9150
0618 2396 4289 6473 7848 9162
0859 2461 4512 6504 7854 9355
0940 2527 4545 6614 7859 9385
0969 2680 4724 6626 7978 9401
0970 2682 4727 6667 8037 9417
0976 2826 4826 6777 8045 9419
1036 3089 5089 6854 8099 9542
1095 3095 5225 6984 8114 9547
1243 3139 5425 7050 8131 9555
1245 3171 5584 7068 8166 9601
1334 3269 5598 7091 8284 9771
1491 3395 5772 7193 8556
1511 3467 6001 7296 8587

NALLANERAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 415291
2nd Prize Rs.7000/- 14617
3rd Prize Rs.3500/-
21087 37427 49958 56687 70131
88450 94864 95419 95829 97042
4th Prize Rs.200/-
0829 1543 2188 2628 4440
4467 5121 5773 8888 9098
5th Prize Rs.100/-
0691 1317 2349 2870 3463
4116 4728 5396 8021 8291
6th Prize Rs.50/-
0046 2118 3620 5649 6903 8052
0097 2236 3716 5673 6985 8242
0135 2458 3900 5809 7060 8256
0517 2607 3916 5887 7080 8382
0647 2609 3935 6163 7185 8389
0751 2611 4226 6242 7282 8502
0788 2612 4278 6448 7439 8540
0858 2902 4592 6450 7444 8709
0968 3124 4760 6472 7452 8727
1147 3227 4838 6542 7574 8782
1308 3234 4878 6554 7593 9080
1377 3257 4920 6559 7618 9313
1515 3354 5038 6577 7649 9504
1631 3369 5236 6579 7684 9601
1706 3556 5312 6795 7708 9634
1844 3562 5314 6797 7710
2106 3583 5566 6806 8020

VISHNU SERIES Dr No:23
1st Prize Rs.100000/- 338585
2nd Prize Rs.7000/- 45504
3rd Prize Rs.3500/-
04268 08812 14291 19511 27169
30444 66101 68557 90901 99335
4th Prize Rs.200/-
1180 4027 5901 6031 6188
6498 6555 7547 8025 8624
5th Prize Rs.100/-
0825 0864 0917 0923 3621
5123 5854 6459 6904 9029
6th Prize Rs.50/-
0216 1831 3603 4823 6783 8304
0396 1865 3624 4924 6826 8427
0408 2179 3646 4955 7046 8472
0449 2197 3705 5110 7088 8722
0479 2372 3714 5152 7123 8732
0486 2374 3753 5156 7243 8796
0487 2376 4032 5167 7253 8813
0673 2389 4057 5386 7256 8844
0770 2440 4092 5413 7481 8965
0835 2512 4134 5428 7631 9084
1348 2794 4206 5653 7803 9143
1363 2817 4225 6046 7818 9464
1448 2977 4277 6124 7830 9603
1450 3092 4360 6489 7915 9706
1589 3150 4362 6547 7927 9956
1766 3228 4445 6581 8002
1791 3428 4484 6588 8205

LION SERIES Dr No:23
1st Prize Rs.100000/- 859924
2nd Prize Rs.7000/- 59139
3rd Prize Rs.3500/-
15807 26161 37761 48208 59559
61681 72656 83508 83600 94520
4th Prize Rs.200/-
0400 1062 3018 3467 3654
4324 4896 6517 7610 8992
5th Prize Rs.100/-
0546 0682 3548 4856 6123
6346 7805 8321 8811 9461
6th Prize Rs.50/-
0025 2530 4030 5584 6375 8193
0066 2693 4286 5741 6383 8217
0231 2756 4294 5766 6414 8460
0262 2942 4512 5778 6628 8677
0296 2949 4565 5837 6707 8684
0629 3194 4829 5869 6711 8701
0684 3334 4832 5920 6801 8878
0901 3486 4901 5943 6802 9032
1052 3630 4905 5960 7079 9054
1188 3662 4944 6004 7106 9197
1269 3671 5051 6045 7156 9336
1508 3711 5087 6095 7287 9344
1699 3803 5093 6105 7486 9660
2171 3850 5261 6137 7703 9798
2241 3881 5262 6196 7817 9960
2294 3947 5359 6347 7976
2375 3959 5424 6354 8105



డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రఘురామ

## డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించిన ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు

**విజయవాడ,,డిసెంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:**:భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం అసెంబ్లీ సమావేశ మందిరంలో రాష్ట్ర శాసన సభ ఉప సభాపతి రఘురామ కృష్ణ రాజు అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణ కమిటికి అధ్యక్షునిగా అంబేద్కర్ అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో రాజ్యాంగాన్ని రచించుటలో కీలక పాత్ర పోషించారని ఆయన ఈసందర్భంగా గుర్తు చేశారు. ఆనాడు సమాజంలోని పలు కులాల వెనుకబాటు తనాన్ని గుర్తించి త్వరితగతిన ఆయా కులాల వెనుకాటు తనాన్నిరూపు మాపేందుకు రాజ్యాంగంలో ప్రత్యేకంగా రిజర్వేషన్లను పొందుపర్చారని అన్నారు. మన దేశానికి ప్రపంచంలోనే ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఘణత అంబేద్కర్ కే దక్కుతుందని ఉప సభాపతి పేర్కొన్నారు. నేడు దేశమంతా అంబేద్కర్ సేవలను కొనియాడుతోందని ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అంబేద్కర్ సేవలకు గుర్తుగా మన రాష్ట్రంలో ఒక జిల్లా పేరును అంబేద్కర్ కోనసీమ జిల్లాగా నామకరణం చేయడం జరిగిందని ఉప సభాపతి రఘురామ కృష్ణ రాజు తెలిపారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎస్.ప్రసన్న కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఇంకా పలువురు అసెంబ్లీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై వైఎస్సార్సీ ఆందోళన డిసెంబర్ 13కు వాయిదా

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజా సమస్యలపై ఉద్యమ బాటలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 11న తలపెట్టిన రైతుల సమస్యలపై ఆందోళన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కోడ్ కారణంగా డిసెంబర్ 13కి వాయిదా వేసినట్లు వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం పార్టీ శ్రేణులకు సమాచారం పంపింది. డిసెంబర్ 11న 5 జిల్లాల్లో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కోడ్ అమలులో ఉంది. కూటమి ప్రభుత్వ మోసాలను నిలదీసి, ప్రజా సమస్యలపై ఉద్యమబాటకు శ్రీ వైయస్ జగన్ ఇప్పటికే పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా రైతు సమస్యలపై ఈ నెల 13న, కరెంటు ఛార్జీల మోతపై 27న, విద్యార్థులకు బాసటగా జనవరి 3 న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది.

## తిరుమలలో స్టీల్‌కడియంపై అన్యమత గుర్తు, పేరు - దుకాణం సీజ్



**తిరుమల,డిసెంబర్ 6 ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రమైన తిరుమలకొండపై హిందువులు గోవింద నామం తప్ప మరొకటి వినిపించకూడదని, భక్తితో భక్తులు కూడా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకునేందుకు భక్తితో వస్తుంటారు. అయితే అందుకు భిన్నంగా తిరుమలలో అన్యమత ప్రచారాలు, వీడియోలు, ఫోర్న్‌వెబ్‌సైట్‌లలో అన్యమత వీడియోలు వంటివి హల్‌చల్ చేస్తున్నాయి. తాజాగా తిరుమలలోని ఓ దుకాణంలో భక్తులు కొనుగోలుచేసిన చేతికి ధరించే స్టీల్‌కడెయంలో అన్యమత గుర్తు, ఆ మతం పేరు ఉండటంతో భక్తులు నివ్వెరపోయారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీధర్‌కుటుంబం తిరుమలకు వచ్చారు. శుక్రవారం ఉదయం షాపింగ్ కాంప్లెక్స్‌లోని ఓ దుకాణంలో స్టీల్‌కడెయం కొన్నారు. ఆ కడెయంను గదికి వెళ్ళి పరిశీలించిన భక్తులు ఆశ్చర్యపోవాల్సిన విషయం జరిగింది. కడెయంపై అన్యమత గుర్తు, అన్యమతం పేరు ఉండటంతో షాక్‌కు గురయ్యారు. దీనిపై వెంటనే బాధిత భక్తులు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు, విలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన విజిలెన్స్, తిరుమల పోలీసులు ఆరా తీసి దుకాణాన్ని సీజ్‌చేశారు. ఇంతకీ అన్యమత కడెయం ఎలా కొండపైకి వచ్చిందని, ఇక్కడ ఎలా విక్రయించారనేది విజిలెన్స్ అధికారులను విస్మయం చెందారు.

# బంగ్లాదేశ్ పై జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు



### - చిన్మయ్ కృష్ణ ప్రభు విషయంలో బంగ్లాదేశ్ తీరుపై ఆగ్రహం
### - యావత్ ప్రపంచ స్పందనతో మానవత్వాన్ని చాటాల్సిన అవసరంపై పిలుపు

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇస్కాన్‌కు చెందిన బంగ్లాదేశ్ స్వామి చిన్మయ్ కృష్ణ ప్రభు విషయంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ దేశానికి వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొడు తున్నారన్న ఆరోపణతో చిన్మయ్ కృష్ణ ప్రభును బంగ్లాదేశ్ ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టింది. ఈ అంశంపై భారత ప్రభుత్వం ఎన్ని వినతులు చేసినా బంగ్లా స్పందించలేదు. ఈ అంశంపై చిన్మయ్‌కు ఎలాంటి న్యాయపరమైన సాయం చేయడం లేదు. జైల్లో ఆయనను హింసిస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ ఆయనకు మద్దతుగా గతంలోనూ ఎక్స్‌వేదికగా ట్వీట్ చేస్తూ బంగ్లాదేశ్‌పై తీవ్రస్థాయిలో అభియోగం చేసారు.. తాజాగా మరోసారి ఆయన చిన్మయ్ కృష్ణ ప్రభు కోసం ప్రపంచం అంతా స్పందించాల్సిన అవసరం ఉందని పిలుపునిస్తూ శుక్రవారం సుదీర్ఘమైన మరో ట్వీట్ పెట్టారు. ముంబై దాడుల్లో పట్టుబడిన అత్యంత క్రూరమైన ఉగ్రవాది కసబ్ విషయంలో మనం (భారతదేశం) అత్యంత ప్రజాస్వామ్యంగా వ్యవహరించా మన్నారు. అన్ని రకాల న్యాయ సహాయాలు అందేలా చూశామని పవన్ కల్యాణ్ తన ట్వీట్ లో గుర్తు చేశారు. తన ట్వీట్ లో కేస్ నెంబర్ వన్ గా కసబ్ అంశాన్ని ప్రస్తావించారు. అతను దేశంపై దాడికి వచ్చినప్పటికి అతనికి హక్కుల పరంగా రావాల్సినవి కల్పించారని ..మంచి పటిష్ఠమైన భద్రత కల్పించారన్నారు. భాషాపరంగా వచ్చే సమస్యలను సైతం అధిగమించేందుకు ఏర్పాట్లు చేసి అన్ని అధారాలను ప్రపంచం ముందు పెట్టి శిక్షించారని అన్నారు. ఓ ఉగ్రవాది విషయంలో భారత్ ఇంత సహనంగా వ్యవహరించిన విషయాన్ని ప్రపంచం మొత్తం ఆనాడు చూసిందన్నారు. భారత్ లో ఉన్న హ్యూమన్ రైట్స్, సోషల్ టోలరెన్స్, పారదర్శక విచారణను ప్రపంచం మొత్తం గమనిం చిందని గుర్తుచేశారు. చిన్మయ కృష్ణ విషయంలో మాత్రం భిన్నంగా వ్యవహరిస్తు న్నారన్నారు. ఇక్కడ రెండో కేసు విషయాని అరెస్టు చేసిన చిన్మయకృష్ణ ప్రభు అంశాన్ని పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. నోబుల్ శాంతి బహుమతిగ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో ఉన్న దేశంలో హిందువుల కోసం గొంతెత్తిన చిన్మయ్ కృష్ణ ప్రభును అరెస్టు చేశారని. దేశ ద్రోహం కేసులు పెట్టారని గుర్తు చేశారు. ఆయనకు న్యాయపరంగా ఎలాంటి అవకాశాలు లేకుండా చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం కోర్టులోనూ హాజరు పెట్టడంలేదన్నారు. పారదర్శక విచారణకు అవకాశం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందరూ స్పందించాలని పవన్ పిలుపు ఈ అంశంపై ఇప్పుడు ప్రపంచం మొత్తం స్పందించాల్సిన అవసరం ఉందని పవన స్పష్టం చేశారు. సూడో సెక్యూలరిస్టులు, మానవ హక్కుల చాంపియన్లుగా ప్రకటించు కునేవారు, ప్రపంచ లీడర్లుగా కిరీటాలు పెట్టుకున్నవారు ఇప్పుడు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. సందర్భాలను బట్టి న్యాయం వేర్వేరుగా ఉంటోందని ప్రశ్నించారు. చిన్మయ్ కృష్ణ ప్రభుకు కనీస హక్కులు కల్పించాలని పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. ప్రపంచం మొత్తం ఈ విషయం పై స్పందించాలన్నారు.

# విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో అంబేద్కర్ వర్ధంతి 24వసారి రక్తదానం చేసిన మంత్రి డాక్టర్ నిమ్మల



అంబేద్కర్ చిత్రానికి నివాళులర్పించిన మంత్రి డాక్టర్ నిమ్మల

**విజయవాడ డిసెంబర్6 ప్రభాతవార్త ప్రతినిధి:**డా బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జలవనరుల శాఖా మంత్రి డాక్టర్‌నిమ్మల రామానాయుడు 24 వసారి రక్తదానం చేశారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గత 18 సంవత్సరాలుగా పాలకొల్లు లో అంబేద్కర్ వర్ధంతి రోజున ధర్మారావు ఫౌండేషన్ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. అదే రోజున శిబిరం నందు రక్త దానం చేస్తూ వస్తున్నారు. ఈ రోజు కూడా పాలకొల్లు అంబేద్కర్ భవనం నందు 101 వ రక్త దాన శిబిరం నిర్వహించారు. దానిలో భాగంగా నేడు విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రి కి వెళ్ళి రక్తదానం చేశారాయన. తరువాత ఆస్పత్రిని తనికీ చేసి ,రోగులతో మాట్లాడి , వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నిమ్మల మాట్లాడుతూ రాష్ట్రంలో డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను తూ చా తప్పకుండా తెలుగు దేశం పార్టీ అమలు చేస్తుందన్నారు. దేశంలో మొదటి సారిగా దళిత వ్యక్తి జి.ఎం.సి బాలయోగి ని లోక్ సభ స్పీకర్ గానూ, ప్రతిభా భారతిని శాసన సభ స్పీకర్ గా చేసిన ఘనత కూడా టిడిపిదేనని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఛీఫ్ సెక్రటరీగా, దళిత బిడ్డ కాకి మాధవరావు ను, ఎస్సీ కమీషన్ ను ఏర్పాటు చేసి జస్టిస్ పున్నయ్య ను నియమించడం ద్వారా అంబేద్కర్ స్ఫూర్తితో నాడు చంద్రబాబు పని చేశారు అని గుర్తు చేశారు. ఇంక నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా నాడు ఎన్టిఆర్ ఉండగానే డా.బి.ఆర్ అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చి గౌరవించారు అని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎస్సీ సబ్ ప్లాన్ ను సమర్ధవంతంగా అమలు చేస్తే, ఆ తరువాత వచ్చిన వైసిపి పాలనలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కూడా దారి మళ్ళించారని విమర్శించారు. నా ఎస్సి, నా బిసి ,నా ఎస్టీ అంటూ 27 దళిత స్కీమ్స్ ను రద్దు చేసి, జగన్ దళితులకు వెన్నుపోటు పొడిచాడన్నారు. ఒక దళిత వ్యక్తిని వైసిపి ఎమ్మెల్సీ చంపేసి, ఇంటికి డోర్ డెలివరీ చేస్తే, అతనికి సన్మానం చేసిన ఘనుడు జగన్ అన్నారు. గత ఐదేళ్లలో దళితుల సంక్షేమ పథకాలను మాజీ సీఎం జగన్ రద్దు చేసి వారికి వెన్నుపోటు పొడిచారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో ఆయన రక్తదానం చేశారు. అంతకుముందు ఆసుపత్రిని తనిఖీ చేసి రోగుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గత 18 ఏళ్లుగా అంబేద్కర్ వర్ధంతి రోజు తమ తండ్రి పేరుతో ఉన్న ధర్మారావు ఫౌండేషన్ పేరిట రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తాను రక్తదానం చేయడం ఇది 24 వ సారి అని తెలిపారు. గతంలో తెదేపా హయాంలో ఎస్సీ సబ్‌ప్లాన్‌ను సమర్థంగా అమలు చేస్తే వైకాపా పాలనలో ఆ నిధులను సైతం దారి మళ్లించారు. దళిత వ్యక్తిని వైకాపా ఎమ్మెల్సీ చంపి డోర్ డెలివరీ చేస్తే అతడిని సన్మానించిన ఘనుడు జగన్. పార్లమెంట్ అసెంబ్లీలో దళితులకు ఉన్నత పదవులు కట్టబెట్టిన ఘనత తెదేపాది. అంబేద్కర్ స్ఫూర్తితో చంద్రబాబు పనిచేస్తున్నారు. జీఎంసీ బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా ప్రతిభా భారతికి శాసనసభ స్పీకర్ పదవి ఇచ్చాం.

## కుల గణనపై పెమ్మసానికి విజ్ఞప్తి చేసిన ఏపి, తెలంగాణ బిసి నేతలు:కేశన శంకరరావు



కేంద్రమంత్రిని కలిసిన ఏపి, తెలంగాణా బిసి నేతలు

**న చివాలయం,డి సెంబర్ 6,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈసారి నిర్వహించే జనగణనతో పాటే సమగ్ర కులగణన జరపాలంటూ, ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, న వ మాచార ప్రసార శాఖల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను, ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలోని ఆంధ్ర మరియు తెలంగాణ ఓబిసి ప్రతినిధిబృందం కలసి ఆ మేరకు కేంద్ర ప్రభుత్వానికి ఒప్పించి, పార్లమెంట్‌లో చట్టం చేయాలని కోరామని తెలిపారు. డిసెంబర్ 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కులగణన అంశంపై మహాధర్నాను నిర వ్వహించామని కేశన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాతుడూ అనాధిగా అణగారిన వర్గాలుగా ఉన్న ఓబిసిల సమగ్రాభివృద్ధితోనే దేశాభివృద్ధి ముడిపడి ఉందని, భవిష్యత్తులో భారత్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా కేంద్ర ప్రభుత్వం తీర్చిదిద్దాలంటే ముందుగా ఈసారి జనగణనతో పాటే సమగ్ర కులగణన జరపాల్సి ఉందన్నారు. మున్ముందు ఓబిసిలకు వారి జనాభా దామాషా మేరకు విద్య ఉద్యోగాలతోపాటు చట్టసభలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలుచేయాలన్నా, బడ్జెట్లో తగినన్ని నిధులు కేటాయించటానికి ఓబిసి సబ్‌ప్లాన్ రూపొందించి అమలు చేయాలన్నా, కేంద్రంలో ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పరిచి వివిధ ఆరి ్థక పథకాల ద్వారా విధానపర రాయితీలు ప్రకటించాలన్నా, మహిళా రిజర్వేషన్ చట్టంలో బిసి మహిళలకు సబ్ కోటా నిస్తూ సవరణ చేయించాలనా ్న, ఓబిసిల సాధికాతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నా తప్పనిసరిగా సమగ్ర కులగణన జరపాల్సిందేనన్నారు. అందుకే ఈసారి జనగణనలో ప్రత్యేక ఫార్మేట్ తో ఓబిసి కులం కాలం పెట్టి దేశంలోని అన్ని కులాల జనాభా వివరాలను లెక్కించాలన్నారు.

## రాష్ట్ర పంచాయతీలకు దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ వికాస్ పురస్కారాలు

**విజయవాడ డిసెంబర్ 06 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం అందించే దీన్ దయాళ్ ఉ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ ఆంధ్రప్రదేశ్ నుంచి నాలుగు పంచాయతీలు అగ్రస్థానంలో నిలిచి పురస్కారాలు కైవసం చేసుకున్నాయి. హెల్దీ పంచాయత్ అనే విభాగంలో చిత్తూరు జిల్లాలోని బొమ్మ సముద్రం వాటర్ సఫిషియెంట్ విభాగంలో అనకాపల్లి జిల్లాలోని న్యాయంపూడి క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో అనకాపల్లి జిల్లాలోని తగరంపూడి , సోషల్లీ జస్ట్ అండ్ సోషల్లీ సెక్యూర్డ్ పంచాయత్ విభాగంలో ఎన్టీఆర్ జిల్లాలోని ముప్పాళ్ళ పంచాయతీలు అవార్డులు పొందాయి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ పురస్కారాలు పొందిన పంచాయతీలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర పంచాయతీలకు పంచాయతీల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా పంచాయతీలు సాధిస్తునన విజయాలు స్ఫూర్తిదాయకంగా ఉంటున్నాయి. పురస్కారాలు సాధించి గొప్ప విజయాన్ని పొందిన పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బందికి అభినందనలు . క్షేత్ర స్థాయిలో స్థానిక సంస్థల పాలనను బలోపేతం చేసి అభివృద్ధి సాధనకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా గ్రామ పంచా యతీలు దృఢ చిత్తంతో పని చేస్తున్నా యన్నారు.

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు 15న చలో కడప

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 6 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం మైనారిటి ముస్లిం ఆస్తులపై కన్నెసి ప్రభుత్వ పరం చేయాలంటూ తీసుకుంటున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మైనారిటి ముస్లింలు దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నారు. మసీదుల్లో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాయలసీమ వ్యాప్తంగా ఉన్న ముస్లింలతో ఈ నెల 15న కడప పట్టణంలో భారీ ఎత్తున బహిరంగ సభను నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ బహిరంగ సభకు శ్రీకాళహస్తి నుంచి కనీసం 20 బస్సుల్లో జనాన్ని తరలించుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని ప్రతి మసీదుల్లోనూ మత గురువులు ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తెస్తున్న చట్టంను అమలు పరిస్తే మసీదులు, మదరసాలు, వక్ఫ్‌బోర్డు ఆస్తులన్ని ప్రభుత్వ పరం అవుతాయని ముఫ్తి నయిం సాహెబ్ వివరించారు. కడపలో జమియత్ ఉలమా సారధ్యంలో నిర్వహిస్తున్న బహిరంగ సభ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10వరకు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ బహిరంగ సభలో కేంద్ర ప్రభుత్వ కుచ్చిత వ్యవహారాన్ని హజ్రత్ మౌలానా సయ్యద్ అర్షద్ మదని ముస్లింలకు వివరిస్తారని వివరించారు. అంతేకాక ఈ బహిరంగ సభను రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా జాతీయ ఐక్యత కోసం పిలుపు నిచ్చారు.



ముఫ్తీనయీం సాహెబ్

# తిరుమల సమాచారం

## వెంకన్న నుండి పద్మావతికి సాంప్రదాయ సారె

### - మంగళవాయిద్యాల నడుమ కాలినడకన తరలింపు

**తిరుమల,డిసెంబర్ 6 ప్రభాత వార్త ప్రతినిధి:** అమ్మలగన్నఅమ్మ అలివేలు మంగమ్మ కొలువైన తిరుచానూరులో అమ్మవారికి జరిగిన బ్రహ్మోత్సవాల్లో చివరి ఘట్టమైన పంచమీ తీర్థానికి శుక్రవారం ఉదయం తిరు మలలో శ్రీవారి నుండి సాంప్రదాయంగా సారేను ఊరేగింపుగా తీసుకెళ్ళారు. ప్రతి ఏటా అమ్మవారికి జరిగే పంచమీతీర్థం రోజు తన స్వామివారి నుండి సారేను తీసుకురావడం ఆనవాయితీ. శుక్రవారం వేకువజామున 2.30గంటలకు నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ సుగంధద్రవ్యాలు కలగలిపిన మిశ్రమం విమానప్రాకారంలో ఊరేగింపు చేపట్టారు. అనంతరం శ్రీవారి వక్షస్థలలక్ష్మీ అమ్మవారికి ఏకాంతంగా తిరుమంజనం నిర్వహించారు. ఆలయంనుండి అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, ప్రసాదాలు, తులసి, వస్త్రాలు ,ఆభరణాలతో కూడిన సారేను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి తలపై పెట్టుకుని భక్తితో కాలినడకన తిరుమల నుండి బయలుదేరారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఆలయ వర్గాలు ,మంగళవాయిద్యాలనడుమ అలిపిరి మెట్లమార్గంలో తిరుపతికి వెళ్ళారు. ఎంతో భక్తితో సారేను సమర్పించారు. అలిపిరి వద్ద టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం, ఆలయ అర్చకులు సారేను స్వీకరించి తిరుచానూరుకు తీసుకెళ్ళి అమ్మవారి పంచమీతీర్థంకు అందజేశారు.



## దేవదేవుడి నుండి దేవేరికి రూ.1.11కోట్ల విలువైన ఆభరణాలు

**తిరుమల,డిసెంబర్ 6 ప్రభాత వార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా ఖ్యాతి చెందిన ఏడుకొండల వేంకటేశ్వర స్వామి తన దేవేరి పట్టపురాణి తిరుచానూరులో కొలువైన పద్మావతి అమ్మవారికి విశేష విలువైన ఆభర ణాలు పంపారు. తిరుచా నూరులో కన్నులపండువగా జరిగిన పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరగా శుక్రవారం ఉదయం పవిత్రంగా విశిష్ఠమైనదిగా నిర్వహించిన పంచమీతీర్థంరోజు ఈ విలువైన ఆభరణాలను తన దేవేరికి పంపారు. పద్మావతిఅమ్మవారికి టిటిడి స్వయంగా తయారుచేయించిన పాండ్యన్‌కిరీటం, లక్ష్మీపతకం, డైమండ్‌నెక్లస్, వజ్రాలగాజులు, వజ్రాలుపొదిగిన కమ్మలను దాదాపు మూడుకిలోలపైగా 1.11కోట్లు రూపాయలు విలువైన నగలను అమ్మవారికి శుక్రవారం సమర్పించారు. అంతకుముందు వేకువజామున ఈ ఆభరణాలను ఆలయంలో శ్రీవారి పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. తిరుమల నుండి తిరుచానూరుకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి తీసుకురాగా అక్కడ టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ శ్యామలరావుకు అందజేశారు. ఈ ఆభరణాలన్నీ అమ్మవారికి అలంకరింపజేశారు.



## పటిష్ట ఏర్పాట్లతో ప్రశాంతంగా పంచమితీర్థం

### - లక్షమంది భక్తులు పుణ్యాస్నానాలు





**తిరుపతి,డిసెంబర్ 6పభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి పట్టపురాణి తిరుచా నూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాల్లో ఎంతో విశిష్టమైన పంచమీతీర్థం ఘట్టం శుక్రవారం మధ్యాహ్నం పటిష్ట ఏర్పాట్లు నడుమ ప్రశాంతంగా ముగిసింది. శుక్రవారం వేకువజాము నుండే తిరుపతి, తిరుచానూరు పరిసర ప్రాంతాల ప్రజలేగాక తమిళనాడు, నెల్లూరు ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం నుండే టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు , టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ రవిమనోహరాచారి, తమ సిబ్బందితో భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు. తిరుచానూరు ప్రవేశద్వారం నుండే పుష్కరిణిలోకి ప్రవేశించేందుకు క్యూలైన్లు, హోల్డింగ్ ప్రాంతాలతోబాటు ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు సాఫీగా ఉండటంతో భక్తులు సంతోషంగా పవిత్ర స్నానాలాచరించారు. పుష్కరిణిలో ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు పుణ్యస్నానాలాచరించారు. 12వేలమంది భక్తులు ఒక్కసారిగా పుణ్యస్నానాలాచరించే అవకాశం ఉండటంతో భక్తులను పూర్తిగా నియంత్రిస్తూ వరుసక్రమంలో చిన్నపాటి లోపాల లేకుండా సాఫీగా ముగించారు. 1,800మంది పోలీసు సిబ్బంది బందోబస్తు విధులునిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుచానూరుకు ప్రవేశించే ప్రధాన మార్గాలు ట్రాఫిక్ మళ్ళించారు. గ్రామం లోపలకు .బయటకు వాహనాలు రాకుండా బారికేడ్లుతో మూసేశారు. మెరుగైన సౌకర్యాలతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### మంత్రి వాసంశెట్టి సుభాష్

**తిరుమల,డిసెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల వెంకన్న కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సంతోషంగా వుండాలని రాష్ట్రమంత్రి వాసంశెట్టి సుభాష్ ఆకాంక్షించారు. శుక్రవారం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఆయన వెంకన్నను దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకులు మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## తెలంగాణలో ఇందిరాగాంధీ కలలుగన్న రాజ్యం

### అందరికీ మంచి జరగాలి: టిజి మంత్రి పొంగులేటిసుధాకర్‌రెడ్డి

**తిరుమల,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాలో ప్రజలకు మంచి చేస్తున్నామని, అభివృద్ధిపథంలో రాష్ట్రం నడుస్తోందని తెలంగాణామంత్రి పొంగులేటి సుధాకర్‌రెడ్డి తెలిపారు. సంక్షేమ పథకాలు అమలుచేసి అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండటం తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇరురాష్ట్రాల్లో ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు ఆయన తెలిపారు.

VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA, Visakhapatnam invites the following tenders on "e" Procurement Platform for 6 Nos of works with a total ECV of Rs. 207.84 Lakhs with last dates varying from 19-12-2024 & 20-12-2024
For further details logon to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.6-7/EE, PRI, NRPM/2024-2025, తేది: 29.11.2024
అనకాపల్లి జిల్లా, S. రాయవరం మండలం మరియు నాథవరం నుండి కల్వర్టులు మరియు డ్రైన్ మరియు CC రోడ్ మరియు కమ్యూనిటీహాల్ యొక్క నిర్మాణం. అంచనా వ్యయం: రూ.18.00 లక్షలు 2 పనుల కొరకు. బిడ్ డౌన్‌లోడ్: 05.12.2024 తర్వాత. పూర్తి వివరాలకు ఇ-మార్కెట్ ప్లేస్: http://www.apeprocurement.gov.in చూడండి. ఫోన్: 9492341751.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PRI డివిజన్, నర్సీపట్నం
DIPR.No.14788/CL/Advt/1/1/2022-23, తేది: 06.12.2024

# రైల్వే ఎన్నికలలో 86.73శాతం పోలింగ్

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 6,ప్రభాతవార్త**
తెలుగు రాష్ట్రాలతో సహా,దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రైల్వే కార్మిక సంఘాల గుర్తింపుకై జరిగిన సార్వత్రిక ఎన్నికలు-3-2024 తుదిరోజు పోలింగ్ ముగిసే సమయానికి 86.73శాతంగా పోలింగ్ నమోదైంది. గత బుధవారం నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ శుక్రవారం సాయంత్రం 6గంటలకు ముగిసింది. పోలింగ్ ముగిసే సమయానికి అత్యాధికంగా పోలింగ్ నమోదు కావడం గత రికార్డులను బద్దలుకొట్టి పటాపంచలు చేస్తూ సరికొత్తగా రికార్డును తిరగరాసింది. దీంతో ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. ఏపి,తెలంగాణ,కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 10డివిజన్లలో 170పోలింగ్ కేంద్రాలలో 78,434మంది ఓటర్లకు గాను తొలిరోజు బుధవారం 41,342మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా రెండోరోజున గురువారం పోలింగ్ ముగిసే సమయానికి అదనంగా 24,529మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో రెండ్రోజులకు కలిపి 65,871మంది ఓటర్లు(83.94 శాతం పోలింగ్ నమోదైంది)ఇక మూడవ రోజైన శుక్రవారం సాయంత్రానికి 2,158మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మొత్తం 68,029మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో పోలింగ్ శాతం 86.73కు చేరుకుంది. డివిజన్ల వారిగా నమోదైన పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి. రైల్వే వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు..రైల్వే జీఎం కార్యాలయంలో(హెడ్‌క్వార్టర్స్) 87.86శాతం ఓట్లు పోల్ కాగా,సికింద్రాబాద్ డివిజన్‌లో-83.55శాతం,విజయవాడ-89.08శాతం,గుంతకల్లు డివిజన్-12,364మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 86.11శాతం పోలింగ్ రికార్డు అయింది. గుంటూరు-90.28శాతం,నాందేడ్-83.79శాతం ,తిరుపతి వర్క్‌షాప్- 95.43శాతం, గుంటుపల్లి (రాయనపాడు) వ వర్క్‌షాప్-93.46శాతం

చొప్పున మొత్తం మూడురోజులకు కలిపి 68,029మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో ఓటింగ్ 86.73శాతంగా నమోదైంది.



# డా.బిఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త**
డాక్టర్ అంబేద్కర్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘన నివాళులు శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేదక్కర్ 68వవర్ధంతిని పురష్కరించుకొని శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బాల వీరందజనేయ స్వామి రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, చిరంజీవి రావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జి , జనరల్ సెక్రటరీ పొలమరశెట్టి శ్రీనివాసరావు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు పంచకర్ల రమేష్‌బాబు గణబాబు ఆరోగ్యశ్రీ కార్పొరేషన్ చైర్మన్ విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయ్ అధ్యకత వహించారు.

# దేశవ్యాప్తంగా ఉర్జావీర్ కార్యక్రమం ప్రారంభించనున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**
దేశవ్యాప్తంగా అమలు చేసే ఉర్జావీర్ కార్యక్రమాన్ని 7వతేదీ శనివారం ఉదయం కృష్ణాజిల్లా పోరంకిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర ఇంధనశాఖామంత్రి మనోహర్‌లాల్‌లు ప్రారంభించనున్నారు. ఈమేరకు పోరంకిలోని మురళీరిసార్ట్స్‌లో సభ ఏర్పాట్లను ఇంధనశాఖ కార్యదర్శి కె.విజయానంద్ శుక్రవారం పరిశీలించి అధికారులకు పలు సూచనలిచ్చారు. ఈసందర్భంగా విజయానంద్ మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఇంధన సామర్థ్యం సుస్థిరతను పెంపొందించే లక్ష్యంలో భాగంగా ఆర్థికాభివృద్ధితోపాటు ఇంధన పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఇంధన సమర్ధవంతమైన ఉపకరణాలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఉర్జావీర్ కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వంతోపాటు కేంద్రప్రభుత్వసంస్థ ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్(ఈఈఎస్ఎల్) సహకారంతో ఈకార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

# తెలుగమ్మాయి సుస్మిత సోమిరెడ్డి మిసెస్ న్యూయార్క్ ఎలైట్ యూనివర్స్2025 విజేతగా ఎంపిక



విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి: గోదావరి తీరంలో పుట్టిన తెలుగు అమ్మాయి సుస్మిత సోమిరెడ్డి న్యూయార్క్ అందాల వనితగా ఎంపికయ్యారు.ఆంధ్రప్రదేశ్‌కు విశ్వవిఖ్యాత గుర్తింపును తీసుకుని వచ్చారు.ఆమె తొలిసారిగా పాల్గొన్న పోటీల్లోనే ప్రథమ స్థానంలో నిలిచి అందరి ప్రశంసలందుకున్నారు. రాజమహేంద్రవరానికి చెందిన సుస్మిత సోమిరెడ్డి మిసెస్ న్యూయార్క్ ఎలైట్ యూనివర్స్2025 విజేతగా ఎంపికయ్యారు. సుస్మిత రాజమహేంద్రవరంలోని బాలవిజ్ఞాన మందిర్ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేశారు. 2007లో గెయిట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ పూర్తి చేసి టాపర్‌గా నిలిచారు. 2011లో వివాహమయ్యాక ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేసేవారు. భర్త కూడా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావడంతో ఇద్దరూ ఉద్యోగంలో మరింత ఎదుగుదలకు 2014లో న్యూయార్క్ వెళ్లి అక్కడే స్థిరపడ్డామని చెప్తున్నారీ మిసెస్ న్యూయార్క్ ఎలైట్ యూనివర్స్ 2025 తెలిపారు. అందాల పోటీల్లో మొదటిసారి ఎల్‌కేజీలో ఉండగా నాలుగేళ్ల వయసులో తొలిసారిగా ఆనం కళాకేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో మొదటి బహుమతి పొందినట్లు తెలిపారు.ఆ తర్వాత మరెప్పుడు ఎలాంటి పోటీలకు వెళ్లినా కూడా సరైన గుర్తుంపు రాలేదదన్నారు సుస్మిత.. తనకు డ్యాన్స్ అంటే చాలా ఇష్టమని తెలిపారు. పాఠశాల, కళాశాలల్లో జరిగే వార్షికోత్సవాలతో పాటు న్యూయార్క్‌లో తాను పని చేసే సంస్థలో ఏడాది కోసారి జరిగే వేడుకలో డ్యాన్స్ చేస్తుంటానని తెలిపారు.భర్త ప్రోత్సాహంతోనే తాను ఈ విజయాన్ని సాధించామన్నారు. గతేడాది ఇక్కడే జరిగిన మిసెస్ భారత్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైనా అనారోగ్య కారణంతో వెళ్లలేకపోయానని తెలిపారు. భర్త సుధాకర్ ప్రోత్సాహంతో ఈసారి న్యూజెర్సీ వేదికగా జరిగిన ‘మిసెస్ న్యూయార్క్ ఎలైట్ యూనివర్స్2025 పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. టాలెంట్ రౌండ్, ర్యాంప్ వాక్, నేషనల్ టాలెంట్ రౌండ్, ర్యాంప్ వాక్, నేషనల్ కాస్ట్యూమ్స్ తదితర విభాగాల్లో ప్రతిభ చూపించారు. ప్రశ్నల విభాగంలో గృహహింస, స్త్రీ స్వేచ్ఛ తదితర అంశాలకు బదులిచ్చి తుది పోటీలకు ఎంపికయ్యారు. డిసెంబరు 1న న్యూజెర్సీలోని రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్‌లో జరిగిన తుది పోటీల్లో విజేతగా కిరీటం అందుకున్నారు.

# ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కృషి

## ఐఎంసి రాష్ట్ర అధ్యక్షుడు గారపాటి

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:**
రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కృషి చేస్తోందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి నందకిషోర్ తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐఎంఏ శాఖకు 22 వేల మందికిపైగా సభ్యులు ఉన్నారని.. 26 జిల్లాలలో 99 శాఖలు ఉన్నాయని తెలిపారు. ప్రతి జిల్లాలో ఐఎంఏ కనీసం నాలుగు గ్రామాలను దత్తత తీసుకొని, అక్కడ ప్రజల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు.
ఏ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న అక్కడ ప్రజల ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణలో తమ సభ్యులు ప్రభుత్వానికి చేయూతనిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు ఎక్కువగా రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇప్పుడు క్యాన్సర్ , రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాల వ్యాధులు పెరిగిపోతున్నాయన్నారు. అలాగే మన దేశంలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఎఎం.ఆర్) ప్రమాదం పొంచి ఉందన్నారు. దీనివల్ల రాబోయే రోజుల్లో అంటు వ్యాధుల నుంచి ప్రజల్ని రక్షించటం కష్టమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విచక్షణారహితంగా యాంటీబయాటిక్స్ వాడటమే అందుకు కారణమని చెప్పుకొచ్చారు.మోతాదు ప్రకారం మందులు వాడకపోతే యాంటీ మైక్రోబియల్ రెసిడెన్స్‌కు దారితీస్తుందన్నారు. ఇప్పటికే ఈ రెసిస్టెన్స్ కారణంగా క్షయ వ్యాధిని నిర్మూలించలేక పోతున్నమన్నారు. రాష్ట్రంలోని ఫార్మసీలలో పనిచేస్తున్న ఫార్మసిస్టులు, అసిస్టెంట్లను ఏఎంఆర్‌పై శాస్త్రి అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం నుంచి కూడా కొన్ని విషయాలలో వైద్యులకు సహకారం అవసరమని తెలిపారు. ముఖ్యంగా విద్యుత్తు చార్జీలు కమర్షియల్‌గా వేయడం, బిల్డింగ్ ఆస్తిపన్నులలో, మందులపై, వైద్య పరికరాలపై జీఎస్టీ తగ్గించటం ద్వారా వైద్యాన్ని భారం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వైద్యులు అన్ని వ్యాధులను, యాక్సిడెంట్లో రోగులను అన్ని సందర్భాల్లో బతికించడం సాధ్యం కాదన్నారు. అనివార్య కారణాల వల్ల వ్యాధితో ఉన్న పేషెంట్ చనిపోతే డాక్టర్లపై దాడులు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 2011లో ఒక చట్టం తీసుకు వచ్చిందని.. ఆ చట్టంలో ప్రస్తుతం మరికొన్ని మార్పులు చేసి కఠినంగా అమలు చేయడం ద్వారా వైద్యులపై దాడులను అరికట్టాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి నందకిషోర్ పేర్కొన్నారు.

# ప్రతిభావంతుడు డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్

## - ప్రశంసలతో ముంచెత్తిన ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం , డిసెంబర్ 6, ప్రభాతవార్త**
డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ను ఎంపీ విజయసాయిరెడ్డి ఎక్స్ వేదికగా ప్రశంసలతో ముంచెత్తారు. జాతీయ స్థాయిలో అనేకమంది ప్రశంసలు అందుకుని ప్రత్యేక వ్యక్తిగా ప్రతిభావంతునిగా పవన్‌కళ్యాణ్ కు గుర్తింపు ఉందని కొనియాడారు.
రాష్ట్రంలోని ఎన్‌డిఏ కూటమిలో ఉన్న నాయకుల కన్నా పవన్‌కళ్యాణ్ కు నాయకత్వ లక్షణాలు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. పాపులారిటీతో పాటు పవన్‌కు వయసు కూడా ఉందని విజయసాయిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ యంగెస్ట్ స్టేట్ , దీనిని 75ఏళ్ల వయసు కలిగిన నాయకులు నడిపించడం సాధ్యం కాదు అని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న కేంద్ర మంత్రి

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 6, ప్రభాత'వార్త' :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో 2 రోజులపాటు కృష్ణవేణి సంగీత నీరాజనం జరుగుతుందని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. శనివారం ఉదయం 8 నుండి 10.30 వరకు దుర్గాఘాట్‌నందు, ఆదివారం 8వ తేదీ ఉదయం 8 నుండి 10.30 వరకు మహామండపంలోని 7వ అంతస్తులోని కళావేదికపై జరుగుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ గవర్నమెంట్ ఆఫ్ టూరిజం శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ సంగీత నీరాజనంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. దుర్గమ్మ సేవలో కేంద్రమంత్రి: దుర్గమ్మను శుక్రవారం కేంద్ర పెట్రోలియం మరియు నాచురల్‌గ్యాస్ మరియు టూరిజం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపీ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - దుర్గమ్మకు నృత్య నీరాజనం: దుర్గమ్మకు శుక్రవారం విశాఖపట్నంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శ్రీ జిల్లాభవన్ కు చెందిన నాట్యాచార్యులు లలిత శ్రీనివాస్ తమ 30 మంది శిష్యబృందంతో కలిసి అందించిన నృత్యనీరాజనం అలరించింది. ఏకదంతాయ, మూషికవాహన, కనకాచలములో శ్రీ అమ్మవారి పాట, ప్రణవములో నివశించే పరమేశ్వరి, జయజనార్ధన కోలాటం, అమ్మలగన్నమ్మ నీవమ్మ, లక్ష్మివైభవం, నమస్తేస్తు మహామాయే లక్ష్మిస్తుతి, సరస్వతి స్తుతి, గణపతి తాళం, బాలగోపాల తరంగం, యిట్టి ముద్దులాడ బాలుడు, డోలాయం చలా తదితర కీర్తనలకనుగుణంగా నృత్యరీతులందించి ఆహుతుల మన్ననలందుకున్నారు. కళాకారులకు ఇఓ కెఎస్ రామారావు, డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు, ముఖ్య అర్చకులు చెరువు ఆదినారాయణలు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందించారు.



కేంద్రమంత్రి సురేష్‌గోపి కి దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# పరిష్కారం కాని సమస్యలకు ప్రత్యేక ప్రణాళిక

## - భూహక్కు భరోసా రెవిన్యూ సదస్సులో రెవిన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్‌పి సిసోడియా

**జగ్గయ్యపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్ళి సత్వర సమస్యల పరిష్కారం చూపుతుందని, భూహక్కు భరోసా రెవిన్యూ సదస్సుల్లో తక్షణమే పరిష్కారం కాని సమస్యలను ప్రత్యేక ప్రణాళికతో పరిష్కరిస్తామని రాష్ట్ర రెవిన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్‌పి సిసోడియా అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భూహక్కు భరోసా రెవిన్యూ సదస్సులో సిసోడియాతోపాటు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పాల్గొన్నారు. తొలుత సభలో సిఎం సందేశాన్ని చదివి వినిపించారు. రాష్ట్ర రెవిన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్‌పి సిసోడియా మాట్లాడుతూ ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్ళి సత్వర సమస్యల పరిష్కారం చూపుతుందని, భూహక్కు భరోసా రెవిన్యూ సదస్సుల్లో తక్షణమే పరిష్కారం కాని సమస్యలను ప్రత్యేక ప్రణాళికతో పరిష్కరిస్తామని అన్నారు. గతంలో ప్రతి సంవత్సరం రెవిన్యూ సదస్సులు జరిగేవని 2017లో చివరి సారిగా సదస్సు జరిగిందన్నారు. భూమి అనేది ప్రత్యేక ఒనరని, దాదాపు 60 శాతం మంది భూసాగు ఆధారంగా జీవిస్తున్నారని అన్నారు. మిగిలిన 40 శాతం మంది ఏదో విధంగా భూమితో అనుసంధానమై ఉన్నారన్నారు. పిజిఆర్‌ఎస్‌కు వచ్చే అర్జీల్లో నలభైశాతం అవే ఉంటున్నాయన్నారు. అధికారులు, సిబ్బందిపై గౌరవం పెరిగేలా ప్రజలకు సేవలందించాలని ఆయన సూచించారు. సభలో ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి ఈసదస్సులు మంచి వేదికలవుతున్నాయన్నారు. మీ భూమి-మీ హక్కు నినాదంతో భూములకు రక్షణ కల్పించేలా ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొబిహిషన్) చట్టం-2024ను ప్రవేశపెట్టినట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దీని కొనసాగింపుగా జనవరి 8వ తేదీ వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతికుటుంబానికి భూమి అనేది ఒక భరోసా అయితే గత ప్రభుత్వం ఐదేండ్ల కాలంలో భూకబ్జాలు, రికార్డుల మార్పు, రీసర్వే అంటూ కష్టాలు తెచ్చిపెట్టిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో భూ సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో రెవిన్యూ సదస్సుల నిర్వహణ ప్రభుత్వం తలపెట్టిందని, ప్రజల ఆస్థులను కాపాడేందుకే కూటమి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసిందని, అదే విధంగా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ -2024ను ప్రవేశపెట్టిందన్నారు.
ఇనాం భూములు, సీలింగ్ భూములు తదితరాలకు సంబంధించిన సమస్యలు కూడా పరిష్కారం కానున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశా మాట్లాడుతూ భూ సమస్యలకు చరమగీతంతో సమాజం బాగుపడుతుందన్నారు.



రెవిన్యూ సదస్సులో ప్రసంగిస్తున్న రెవిన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్‌పి సిసోడియా, వేదికపై ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, ఎన్‌టిఆర్ కలెక్టర్ లక్ష్మీషా

# అంబేద్కర్‌కు నివాళి అర్పించిన మాజీ సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:**
పేద ప్రజల సంక్షేమానికి రాజ్యాంగ రచన ద్వారా భారత రత్న అంబేద్కర్ అందించిన సహకారం మరువలేనిదన్నారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా తమ అయిదేళ్ళ ప్రభుత్వ పాలనలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మహిళా సంక్షేమానికి ఎన్నో చర్యలు చేపట్టామన్నారు.పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించమన్నారు.ఆరు నెలల్లోనే ప్రస్తుత ప్రభుత్వం దళిత,బహుజన సంక్షేమాన్ని నీరుగార్చిందన్నారు.విద్యా,ఆరోగ్యరంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ నివాళులర్పించారు. ఈ సందర్భంగాఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రులు మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు వరికూటి అశోక్‌బాబు, కాకుమాను రాజశేఖర్, కొమ్మూరి కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో 14న మహానటుడు డాక్టర్ నందమూరి తారక రామారావు చలనచిత్ర వజ్రోత్సవాలు

## - ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టీడీ జనార్దన్



**విజయవాడ, డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో 14న మహానటుడు,రాజకీయ వైతాలికులు డాక్టర్ నందమూరి తారక రామారావు చలనచిత్ర వజ్రోత్సవాలు జరుగుతాయని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టీడీ జనార్దన్ తెలిపారు. ఎన్టీఆర్ సినీ జీవితంలోకి వచ్చి 75 ఏళ్ల అయిన సందర్భంగా ఘనంగా వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నామని విజయవాడలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఎన్టీఆర్ కుమారులు, కుమార్తెలు హాజరవుతున్నారని వెల్లడించారు.అక్కినేని కుటుంబం, చిరంజీవి కుటుంబం నుంచి కొంతమంది హాజరవుతారన్నారు. వీరే కాక నిర్మాతలు, సినీ ఇండస్ట్రీ వారు కూడా హాజరవుతారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ తో కలిసి పని చేసిన వారిని ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగంలో మకుటం లేని మహారాజు అని, అన్ని రాజకీయ పక్షాల వారిని ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామన్నారు. త్వరలో ఎన్టీఆర్ జీవిత విశేషాలతో కూడిన పుస్తకాలను అన్ని భాషలలో విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ చరిత్ర త్వరలో పాఠ్యపుస్తకాలలో కూడా వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ఎన్టీఆర్‌తో అనుబంధం ఉన్న అనేక మంది కళాకారులు,సాహిత్యవేత్తలు,అభిమాన సంఘాల నేతలకు ఈ కార్యక్రమంలో సముచిత రీతిన గౌరవిస్తామని తెలిపారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తి

## - రైల్వేలో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 6,ప్రభాతవార్త** దేశ ప్రజలు స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలతో,పరస్పర గౌరవభావంతో కలిసిమెలసి జీవనం సాగించాలనే వసుదైక కుటుంబ దృక్పథాన్ని తన రాజ్యాంగం ద్వారా సమాజానికి అందించిన గొప్ప మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని డిఆర్‌ఎం ఎం.విజయకుమార్ అన్నారు. ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా స్థానిక రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో నిర్వహించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహ పరినిర్వాన్ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు డిఆర్‌ఎం సుధాకర్,డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,జయశంకర్ చౌహాన్ తదితరులు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ నాడు తాను స్వయంగా అనుభవించిన సామాజిక వివక్షపై తన కృషి,పట్టుదలతో అత్యున్నత విద్యావంతుడై విజయం సాధించి విశ్వ మానవ సౌభ్రాతత్వానికి దిక్సూచిగా నిలిచారన్నారు. సామాజిక అసమానతల నిర్మూలనకై నిత్యం పోరాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో దర్శానికేతతో రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. అలాగే స్థానిక శాంతినగర్‌లోని అంబేద్కర్ పార్క్‌లో జరిగిన కార్యక్రమంలో డిఆర్‌ఎం ఎం.విజయకుమార్,అదనపు డిఆర్‌ఎం సుధాకర్,డీజిల్ షెడ్ సీనియర్ డిఎంఇ మంగాచార్యులు,సీనియర్ డిపిఓ చౌహాన్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో రైల్వే అధికారులు క్యాప్రిల్ అరోరా,వీరయ ,మంగాచార్యులు,మనోజ్,శ్రావణ్‌కుమార్, మురళీకృష్ణ,వాలి,రాజశేఖర్ నాయక్,రంజిత్‌కుమార్,పిఐ(ఆర్)ఎం.విజయ్‌కుమార్,కార్మిక సంఘాల నాయకులు సాయిబాబా,మురళీకృష్ణ,వెంకటేశ్వర్లు,జిఎస్ కిషోర్ కుమార్,కె ప్రభాకర్,యస్ విజయకుమార్,మల్లికార్జున,శ్రీనివాస శర్మ,రాజశేఖర్,తిక్కస్వామి,అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది,రైల్వే పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలలో భక్తుడు మిస్సింగ్



**తిరుమల,డిసెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తుడు కనిపించకుండా పోవడంతో కుటుంబసభ్యులు ఆలస్యంగా తిరుమల పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహారాష్ట్ర సోలాపూర్‌కు చెందిన అనిల్‌మార్ధాకెర్ కుటుంబంతో కలసి నవంబర్ 27న తిరుమలకు వచ్చారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించిన అనంతరం సర్వదర్శనంలో వెళ్ళారు. మహద్వారం వద్ద భక్తుల రద్దీతో తప్పిపోయాడు. ఆ తరువాత కుటుంబసభ్యులు సొంతగ్రామంలో వెదికినా దొరకలేదు. దీంతో శుక్రవారం తిరుమలకు చేరుకుని ఫోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్ కేసు నమోదు చేశాడు.

# ఎర్ర చందనం అమ్మకాలు, ఎగుమతికి సింగిల్ విండో విధానం మేలు

## - డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:**
ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతుల ప్రక్రియను సింగల్ విండో విధానానికి మార్చాలని, దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ -వేలంలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ స్పష్టం చేసారు.ఆ దిశలో కేంద్రంపై వత్తిడి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు..'ఎక్స్" వేదికగా పవన్ ఎర్రచందనం రక్షణ, స్మగ్లింగ్ నిరోధం, దుంగల అమ్మకం విషయంలో అనుసరిస్తున్న విధానాల మీద కేంద్రం చర్చించినట్లు తెలిపారు. బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా ఇటీవల ప్రతిపాదించిన ప్రకారం ఎర్రచందనం అమ్మకం, ఎగుమతి చేసే విషయంలో సింగిల్ విండో విధానం ఉంటే మేలు జరుగుతుంది. ఈ విధానానికి ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ కస్టోడియన్ గా వ్యవహరిస్తుంది. ఈ ప్రతిపాదనకు కేంద్రం నుంచి సముఖత లభిస్తుందనుకుంటున్నామన్నారు.ఆ దిశలో కేంద్రం స్పందించనున్నదన్నారు.. ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ ఆధ్వర్యంలో ఎర్రచందనం గ్రేడింగ్, వేలం, ఎగుమతి సాగిస్తుంది. తద్వారా ఈవేలం ద్వారా రెవెన్యూ పెరుగుతుంది.ఎర్రచందనం అరుదైన వృక్ష సంపద. ఆంధ్ర ప్రదేశ్ అటవీ ప్రాంతంలోనే పెరుగుతుంది. ఈ క్రమంలో కేంద్రం నిబంధనలను సవరించి ఆంధ్రప్రదేశ్ వెలుపల పట్టుబడిన ఎర్రచందనం సైతం సింగిల్ విండో వేలంలో భాగం కస్టోడియన్ గా ఉండే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికే దక్కేలా చూడాలి. దీనివల్ల ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం పట్టుబడిన ఎర్రచందనం అమ్ముకోవడానికి కుదరదు. అమ్మకాలు, ఎగుమతులు ఒకే విధానం ద్వారా కొనసాగుతుంది. కేంద్ర పర్యవేక్షణతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కస్టోడియన్ గా కొనసాగుతుందని పవన్ కల్యాణ్ తెలిపారు.

7-12Pg5.qxd:7-12Pg5.qxd 1/1/02 6:28 AM Page 1



# నేను కోరితేనే డిప్యూటీ సీఎంగా షిండే

## మీడియాతో మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్



**ముంబయి, డిసెంబరు 6:** నేను స్వయంగా అడిగితేనే ఉపముఖ్యమంత్రిగా కొనసాగేందుకు మాజీ సీఎం ఏక్‌నాథ్‌షిండే అంగీకరించారని మహారాష్ట్ర హ్యాట్రిక్ సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ పేర్కొన్నారు. ఎన్నికల్లో విజయం తర్వాత జరిగిన మహాయుతి తొలిసమావేశంలో సీఎం అభ్యర్థి బిజెపినుంచి ఉండేందుకు ఏక్‌నాథ్‌షిండే అంగీకరించారు. అయితే శిండే ప్రభుత్వంలో భాగం కాకూడదని, మహాయుతి కూటమి సజావుగా సాగేందుకు నేతృత్వం వహిస్తే చాలని శివసేనలోని ఒక వర్గం భావించింది. తమ పార్టీనుంచ సీఎంకావాలని శివసైనికులు కోరుకున్నారని, వ్యక్తిగతంగా షిండేతో నాకు మంచి సంబంధాలున్నాయని అన్నారు. ప్రమాణ స్వీకారోత్స వానికి రెండురో జులముందే షిండేతో భేటీ అయ్యానని అప్పుడే ఆయన ఉపముఖ్యమంత్రిగా ఉండేందుకు అంగీకరించారని ఫడ్నవిస్ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 230 స్థానాల్లో మహాయుతి కూటమి విజయం సాధించిన విషయం తెలి సిందే. ఈ క్రమంలో సీఎం ఎవరన్న అంశంపై కూటమి నేతలమధ్య తీవ్రమైన చర్చలు జరి గాయి. బిజెపి సీనియర్ నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్‌కే బాధ్యతలు కట్టబెట్టనున్నట్లు అం దరూ ఊహించారు. అందుకు తగ్గట్టుగానే బిజెపి కోర్‌కమిటీ సమావేశంలో ఫడ్నవిస్ పేరును ప్రతి పాదించగా అంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. రెండున్నరేళ్లపాటు సీఎం పదవిలో కొనసాగిన షిండే డిప్యూటి సీఎం బాధ్యతలు స్వీకరించేందుకు తిరస్కరించారన్న వార్తలువచ్చాయి. చివరకు డిప్యూటీగా కొనసాగేందుకు అంగీకరించడంతో అనిశ్చితికి తెరపడింది. గురువారం సాయంత్రం ఫడ్నవిస్‌తోపాటు డిప్యూటీలుగా ఏక్‌నాథ్‌షిండే, అజిత్‌పవార్‌లు కూడా ప్రమాణం చేసారు.

# శ్వేతసౌధం క్రిప్టో జార్‌గా 'పేపాల్' సభ్యుడు!



**వాషింగ్టన్, డిసెంబరు 6:** ఓ పక్క బిట్‌కాయిన్ విలువ లక్ష డాలర్లు దాటగా.. మరోవైపు కృత్రిమ మేధ, క్రిప్టో కరెన్సీలకు జార్‌గా పేపాల్ మాజీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డేవిడ్ శాక్స్‌ను ట్రంప్ నియమించారు. ట్రంప్ కార్యవర్గంలో ఈ పదవిని సరికొత్తగా సృష్టించారు. ఎఐ, క్రిప్టో అంశాలపై ఆయన దేశాధ్యక్షుడికి సలహాలు ఇస్తారని ట్రంప్ తన సోషల్ మీడియా ట్రూత్‌లో పేర్కొన్నారు. అమెరికా భవిష్యత్తుకు సంబంధించి ఈ రెండు అంశాలు అత్యంత కీలకమైనవని అభివర్ణించారు. 'పెద్ద టెక్ కంపెనీలు పక్షపాత ధోరణులను కట్టడి చేసి వారి వాక్‌స్వేచ్ఛను కాపాడతారు' అని పేర్కొన్నారు. దీంతోపాటు అధ్యక్షుడి సైన్స్ అండ్ టెక్ కౌన్సిల్‌ను కూడా డేవిడ్ నడిపిస్తారని ట్రంప్ తెలిపారు. డేవిడ్ శాక్స్ నూతన ఉపాధ్యక్షుడు జెడి వాన్స్‌కు అత్యంత బలమైన మద్దతుదారు. తన పాడ్‌కాస్ట్‌లకు కూడా వాన్స్ ఆహ్వానించాడు.

**ఏమిటీ పేపాల్ మాఫియా?:** డేవిడ్ వందల కోట్ల డాలర్లకు అధిపతి. అతడు ఫార్చ్యూన్ పత్రిక ప్రచురించిన ప్రముఖ 'పేపాల్ మాఫియా' ఫొటోలో సభ్యుడు. సాధారణంగా చెల్లింపుల్లో విప్లవాత్మక మార్పు లకు శ్రీకారం చుట్టిన 'పేపాల్' సంస్థలో వ్యవస్థాపకులు, అందులో మొదటి నుంచి పని చేసిన కీలక ఉద్యోగులను పేపాల్ మాఫియాగా వ్యవహరిస్తారు. ఈ బృందంలో ఎలాన్ మస్క్, పీటర్‌థేల్ వంటి ప్రతిభావంతులు కూడా ఉన్నారు. ఈ బృందంలోని వారు తర్వాత పలు టెక్ కంపెనీలను ఆరంభించి సిలికాన్ వ్యాలీ ముఖ చిత్రాన్నే మార్చేశారు. అమెరికాలోని శక్తిమంతమైన వ్యక్తుల్లో వీరు ఒకరు. 2002లో ఈబే సంస్థ పేపాల్‌ను కొనుగోలు చేశాక డేవిడ్ మరిన్ని టెక్ కంపెనీలను ఏర్పాటు చేశారు. దీనిలో యమ్మర్ కూడా ఒకటి. దీనిని ఆ తర్వాత మైక్రోసాఫ్ట్ కొనుగోలు చేసింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ అధిపతి ఎలాన్ మస్క్‌తో శాక్స్‌కు మంచి స్నేహబంధం ఉంది.

**పని ప్రారంభించిన మస్క్:** గురువారం మస్క్ కీలక చట్టసభ సభ్యులతో భేటీ అయ్యారు. ప్రభుత్వ వృథా వ్యయాలను కట్టడి చేయడంపై ఆయన వారితో చర్చలు జరిపారు. అమెరికా ప్రభుత్వం చేస్తున్న 2 ట్రిలియన్ డాలర్ల అనవసర ఖర్చును తాను తగ్గిస్తానని ట్రంప్ ఎన్నికల్లో వాగ్దానం చేశారు. ఈ బాధ్యతలను ఎన్నికల తర్వాత మస్క్, వివేక్ రామస్వామిలకు అప్పగించిన విషయం తెలిసిందే.

# సరిహద్దుల్లో ఉద్రిక్తంగా రైతుల ఆందోళన



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** రైతు సమస్యల పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ పంజాబ్ హర్యానా మధ్య ఉన్న శంభూ సరిహద్దుల్లో రైతులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. వివిధప్రాంతాల నుంచి వచ్చిన రైతులు శంభూ సరిహద్దులకు చేరుకుని ఢిల్లీలోప్రవేశించేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు టియర్‌గ్యాస్ ప్రయోగించారు. దీనితో ఆందోళనకారులు పరుగులుతీసారు. పలువురు సొమ్మసిల్లి కిందపడిపోయారు. పోలీసులు రైతులు ఉరుకులు, పరుగులతో ఆప్రాంతం అంతా నిరసన నినాదాలతో మారుమోగింది. కాగా వ్యవసాయ సంస్కరణల ద్వారా తమకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని పంటలకు కనీస మద్దతుధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళనకు దిగారు. ఇవాళ ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చారు.

# అధ్యక్షుడు కొంపముంచిన సతీమణి బ్యాగ్

## దక్షిణ కొరియాను కుదిపేసిన స్కామ్!



**సియోల్, డిసెంబరు 6:** అకస్మాత్తుగా దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించి పీకల్లోతు కష్టాల్లో చిక్కుకున్నారు దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్. ముంచుకొస్తున్న అభిశంసన ముప్పు నుంచి తన రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు పోరాడుతున్నారు. అయితే ఈ దేశాధినేత ఇలాంటి వివాదాల్లో ఇరుక్కోవడం ఇదే తొలిసారి కాదు. ఆ మధ్య సతీమణి అందుకున్న ఓ కానుక ఆయనను చిక్కుల్లో పడేసింది. దేశ రాజకీయాలను కుదిపేసిన ఆ కుంభకోణం ఆయ న ప్రతిష్ఠను మసకబార్చింది. ఇంతకీ ఏమిటా వివాదం?

**బ్యాగు తెచ్చిన రాజకీయ సునామీ:** అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్ సతీమణి కిమ్ కియోన్ హీ రెండేళ్ల క్రితం ఓ పాస్టర్ నుంచి ఖరీదైన డియోర్ బ్యాగ్‌ను గిఫ్ట్‌గా అందుకున్నారు. దాని విలువ 2250 డాలర్లు ఉంటుందని (భారత కరెన్సీలో దాదాపు రూ.1.9లక్షలు) అంచనా. ఉత్తర కొరియాపై అధ్యక్షుడి కఠిన వైఖరిని తీవ్రంగా వ్యతిరేకించే పాస్టర్ చాయ్ జే యంగ్ దీన్ని ప్రథమ మహిళకు కానుకగా ఇచ్చారు. దీనికి సంబంధించిన దృశ్యాలు 2023 నవంబరులో వెలుగులోకి వచ్చాయి. 2022లో ఫస్ట్‌లేడీ కిమ్ కియోన్ ఆఫీసుకు వెళ్లిన పాస్టర్ చాయ్ ఆమెకు ఈ బ్యాగ్ ఇస్తున్నట్లు ఆ వీడియో ఉంది. 'ఎందుకు ఇవన్నీ తీసుకొస్తున్నారు? ఇలాంటి ఖరైదన దాన్ని నేనెప్పుడు కొనలేదు' అని అన్నట్లు అందులో వినిపించింది. ఈ వీడియోను పాస్టర్ తన చేతికున్న వాచ్‌లోని రహస్య కెమెరాతో రికార్డ్ చేశారు. కొన్ని నెలల తర్వాత ఈ వీడియో ఓ లెఫ్ట్ వింగ్ పొలిటికల్ సైట్‌లో కన్పించడంతో ఇది కాస్తా వైరల్‌గా మారింది. దీంతో అధ్యక్షుడు, ఆయన సతీమణిపై అవినీతి ఆరోపణలు వచ్చా యి. వ్యక్తిగత ప్రయోజనాలను సాధించుకు నేందుకు కొందరు ప్రథమ మహిళకు లంచం ఇచ్చారని ప్రతిపక్షాలు దుయ్యబట్టాయి.

దక్షిణకొరియా చట్టాల ప్రకారం ఒకేసారి 750 యుఎస్ డాలర్లు లేక ఒక యేడాదిలో 2,200 డాలర్ల విలువైన బహుమతులను స్వీకరించడం చట్టవిరుద్ధం. దాంతో ఈ అంశం అక్కడి రాజకీయాలను కుదిపేస్తోంది. దీనిపై అప్పట్లో అధ్యక్ష కార్యాలయం స్పందిస్తూ ఆ గిఫ్ట్ తీసుకోవడం నిజమేనని ధ్రువీకరించింది. అలాగే దానిని ప్రభుత్వ ఆస్తి కింద భద్రపరిచినట్లు తెలిపింది. ఈ క్రమంలోనే ఈయేడాది జూలైలో ప్రథమ మహిళ కిమ్‌ను దర్యాప్తు అధికారులు దాదాపు 12 గంటలపాటు విచారించారు. ఆ బ్యాగ్‌ను లంచంగా తీసుకున్నారన్న ఆరోపణల్లో ఎలాంటి సాక్ష్యాలు లభించకపోవడంతో ఆమెకు క్లీన్‌చిట్ ఇచ్చారు. అయినా ప్రతిపక్షాలు ఇప్పటికీ దానిపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తూనే ఉన్నాయి.

**కొంపముంచిన ఎమర్జెన్సీ ప్రకటన:** సతీమణి బ్యాగు వివాదం తర్వాత దక్షిణ కొరియా ప్రజల్లో అధ్యక్షుడిపై వ్యతిరేకత ఎదురైంది. ఈ క్రమంలోనే ఇటీవల ఆయన చేసిన 'మార్షల్ లా' ప్రకటన పెను దుమారం రేపింది. ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నా యని ఆరోపిస్తూ.. యూన్ సుక్ యోల్ 'ఎమర్జెన్సీ మార్షల్ లా' విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో పార్లమెంట్‌లో ఓటింగ్ పెట్టి అత్యవసర స్థితికి వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించారు. చేసేదేం లేక వెనక్కి తగ్గిన అధ్యక్షుడు తన ప్రకటనను విరమించుకున్నారు. అయితే, ఈ పరిణామాల నేపథ్యంలో ఆయన రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. ఈ క్రమంలోనే ఆయనపై అభిశంసన తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నాయి.

అసలు సొంత పార్టీ నుంచి కూడా ఆయనకు మద్దతు కరవైంది. అధ్యక్షుడి రాజ్యాంగ హక్కుల్లో కోత విధించేందుకు అధికార పార్టీ సుముఖత వ్యక్తం చేసింది. ఇవన్నీ చూస్తే యూన్‌ను పదవి నుంచి దించేయడం ఖాయంగానే కన్పిస్తోంది.

## జాతీయ రహదారిపై టైర్‌పేలి కారు బోల్తా

# ముగ్గురు మరణం, మరో ఇద్దరికి తీవ్రగాయాలు

**రాయ్‌పూర్, డిసెంబరు 6:** జాతీయ రహదారిపై వేగంగా వెళుతున్న కారు ముందు టైరు పేలింది. దీంతో అది బోల్తా పడగా ముగునగరు మరణించారు. మరో ఇద్దరికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఛత్తీస్‌గఢ్‌లోని సూరజ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది.

శుక్రవారం ఉదయం పెళ్లి వేడుకకు హాజరైన కొందరు మనేంద్రగఢ్ నుంచి అంబికాపూర్‌కు కారులో వెళ్తున్నారు. జాతీయ రహదారి 43లోని చంద్రపూర్ గ్రామ సమీపంలో వేగంగా వెళ్తున్న ఎస్‌యువి ముందు టైర్ పేలింది. దీంతో ఆ కారు బోల్తాపడింది.

కాగా, ఆ కారులో ప్రయాణించిన ఐదుగురిలో ముగ్గురు మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. మృతులను ఒడిశాలోని ఝర్సుగూ డకు చెందిన ఆనంద్ చౌదరి (28), అంబికా పూర్‌కు చెందిన రీటాచౌదరి (46), కోర్బాకు చెందిన పుష్పా మాంఝీ (40)గా గుర్తించారు. మరోవైపు ఈ ప్రమాదంలో అజయ్‌నాథ్ చౌదరి (38), అతడి కుమారుడు అనికేత్ (10) తీవ్రంగా గాయపడ్డారు. వారిని సూరజ్‌పూర్‌లోని ఆస్పత్రికి తొలుత తరలించారు.

మెరుగైన చికిత్స కోసం అంబికాపూర్‌లోని మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



# రాజస్థాన్‌లోని శ్రీకృష్ణ దేవాలయం హుండీలో బంగారు బిస్కెట్లు, రూ.23 కోట్ల నగదు!

**జైపూర్, డిసెంబరు 6:** రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్ సమీపంలోని ప్రసిద్ధ శ్రీకృష్ణుడి ఆలయ హుండీకి రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. రెండు నెలల తర్వాత హుండీ లెక్కింపు చేపట్టగా కిలో బంగారు బిస్కెట్లు, రూ.23 కోట్లకు పైగా విలువైన నగదు కానుకలుగా వచ్చినట్లు అధికారులు తెలిపారు. శ్రీకృష్ణ భగవానుడికి చిన్న చిన్న బంగారు బిస్కెట్లు, వెండి కళాఖండాలు, వెండి పిస్టల్, వేణువులు వంటి ప్రత్యేక వస్తువులను సైతం భక్తులు ప్రేమతో కానుకలు సమర్పించుకున్నారని అధికారులు వివరించారు. ఆలయానికి ఇప్పటివరకు వచ్చిన ఆదాయంలో ఇదే అతిపెద్ద మొత్తమని పేర్కొంటున్నారు. విరాళాలు భారీగా ఉండటంతో దశల వారీగా లెక్కిస్తున్నారు. ఇప్పటివరకు రూ.23 కోట్లకు పైనే నగదు విరాళాలు అందినట్లు పేర్కొన్నారు. ఇంకా లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోందన్నారు. బంగారం, వెండి వస్తువులు, హుండీల నుంచి సేకరించిన వివిధ వస్తువులను తూకం వేసి వాటి విలువను మదింపు చేస్తున్నారు. చిత్తోర్‌గఢ్, ఉదయ్‌పూర్ హైవేలో ఉండే సన్వాలియా సేఠ్ ఆలయం. చిత్తోర్‌గఢ్, ఉదయ్‌పూర్ హైవేలో ఉండే సన్వాలియా సేఠ్ ఆలయం. చిత్తోర్ ఘర్ నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.

## శబరిమల అయ్యప్ప క్షేత్రంలో నటుడికి ప్రత్యేక దర్శనం

# తప్పుపట్టిన కేరళ హైకోర్టు



**తిరువనంతపురం, డిసెంబరు 6:** శబరిమలలోని అయ్యప్ప క్షేత్రంలో నటుడికి విఐపి దర్శనం కల్పించడాన్ని కేరళ హైకోర్టు తప్పుబట్టింది. ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డుపై ఆగ్రహం వ్యం చేసింది. మలయాళ నటుడు దిలీప్ శబరిమలలోని అయ్యప్ప క్షేత్రాన్ని దర్శించుకున్నారు. టిడిబి ఆయనకు విఐపి దర్శనం కల్పించింది. ఈ సమయంలో భక్తులు గంటల తరబడి క్యూలైన్లో వేచి చూడాల్సి వచ్చింది. కొందరు భక్తులు దేవుడిని దర్శించుకోకుండానే వెనుదిరిగారు. దీనిపై మీడియాలో వచ్చిన వార్తల ఆధారంగా కేరళ హైకోర్టు ఈ విషయాన్ని సుమోటోగా తీసుకుని విచారించింది. చాలా సమయంపాటు నటుడు ఆలయంలో ఉండటానికి ఎలా అనుమతిచ్చారని టిడిబిని ప్రశ్నించింది. ఆయన వల్ల పిల్లలు, వృద్ధులు సహా ఇతర భక్తులు గంటల తరబడి లైన్లలో వేచి ఉండాల్సి వచ్చిందని పేర్కొంది. యాజమాన్యమే ఇలా ప్రవర్తిస్తే భక్తులు ఎవరికి ఫిర్యాదు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తులకు మాత్రమే విఐపి దర్శనం కల్పించాల్సి ఉంటుందని, ఇతరులకు ప్రత్యేక దర్శనం కల్పించడం నిబంధనలకు విరుద్ధమని టిడిబిపై కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టి శనివారంలోగా ఈ విషయానికి సంబంధించిన వీడియో ఫుటేజీ, నివేదికను కోర్టుకు సమర్పించాలని న్యాయమూర్తులు జస్టిస్, నరేంద్రన్, జస్టిస్ మురళీకృష్ణలతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. నటుడిని ప్రతివాదిగా చేర్చాలని వస్తున్న డిమాండ్లను పరిశీలిస్తామని తెలిపింది. కాగా ప్రస్తుతం కేరళలో కొనసాగుతున్న వార్షిక మండలం, మకరవిళక్కుయాత్ర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు దర్శనానికి పోటెత్తుతున్నారు.

## ఛత్తార్‌పూర్‌లో పాఠశాల ప్రిన్సిపాల్‌ను కాల్చి చంపిన విద్యార్థి

# మరొకరితో బైక్‌పై పరార్

**భోపాల్, డిసెంబరు 6:** స్కూల్ ప్రిన్సిపాల్‌ను ఓ విద్యార్థి కాల్చి చంపాడు. ఆ తర్వాత మరో విద్యార్థి కలిసి ఆయన బైక్‌పై పరారయ్యాడు. కాల్పుల శబ్దానికి స్కూల్‌లోని టీచర్లు, విద్యార్థులు భయాందోళన చెందారు. మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ధమోరా ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుడైన సురేంద్రకుమార్ సక్సేనా (55) ఐదేళ్లుగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. శుక్రవారం స్కూల్‌లోని టాయిలెట్‌కు వెళ్తున్న ఆయనను 12వ తరగతి విద్యార్థి వెన్నంటి వెళ్లాడు.

ఆ తర్వాత ప్రిన్సిపాల్ తలపై గన్‌తో కాల్పులు జరిపాడు. ఆ తర్వాత మరో విద్యార్థితో కలిసి సురేంద్రకుమార్ సక్సేనా బైక్‌పై అక్కడి నుంచి పారిపోయాడు. కాగా, కాల్పుల శబ్దానికి స్కూల్‌లోని ఉపాధ్యాయులు, విద్యార్థులు భయాందోళన చెందారు. రక్తం మడుగులో పడి ప్రిన్సిపాల్ మరణించడాన్ని చూశారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ స్కూల్‌కు చేరుకున్నారు. సురేంద్రకుమార్ సక్సేనా మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మరోవైపు ఆ స్కూల్‌లోని సిసిటివి ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. ప్రిన్సిపాల్‌పై కాల్పుల తర్వాత మరో విద్యార్థితో కలిసి ఆ విద్యార్థి పారిపోవడాన్ని గమనించారు. క్రమశిక్షణారాహిత్య చరిత్ర ఉన్న ఆ ఇద్దరు విద్యార్థులు ధిలాపూర్ గ్రామానికి చెందిన వారుగా గుర్తించినట్లు పోలీసు అధికారి తెలిపారు. వారిని అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఈ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## కొడనాడు కేసుకు సంబంధించి పళనిస్వామి, శశికళ విచారణకు

# సిబిసిఐడి పోలీసులకు అనుమతిచ్చిన మద్రాస్ హైకోర్టు

**చెన్నై, డిసెంబరు 6:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కొడనాడు హత్య, దోపిడీ కేసులో మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి ప్రతిపక్ష ఎఐఎడిఎంకె నేత ఎడప్పాడి పళనిస్వామి, శశికళ తదితరులను విచారించేందుకు సిబిసిఐడి పోలీసులకు అనుమతిచ్చింది. వారిద్దరినీ విచారించకుండా ఊటిలోని జిల్లా కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది.

2017లో కొడనాడు ఎస్టేట్‌లో జరిగిన హత్య, దోపిడీ కేసుపై తొలుత పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దాదాపు అయిదేళ్లపాటు దర్యాప్తు కొనసాగినా ఎలాంటి ఫలితం లేకపోయింది. ప్రభుత్వం మారిన తర్వాత కేసు దర్యాప్తును సిఐడికి అప్పగించారు. ఈ కేసులో ఇప్పటి వరకు 10 మందిని అరెస్టు చేయగా సుమారు 100 మందిని విచారించారు. ఈ కేసులో పళనిస్వామి, శశికళను విచారించేం దుకు గతంలో దిగువ కోర్టు అనుమతి అనుమతి ఇవ్వలేదు. దీంతో సిబిసిఐడి మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

అంతేకాకుండా ఎస్టేట్‌లో కనిపించకుండా పోయిన కొన్ని విలువైన వస్తువుల గురించి శశికళ, ఇళవరసిని ప్రశ్నించాలని ఆదేశించింది. దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలితకు చెందిన కొడనాడు ఎస్టేట్‌లో 2017లో



గుర్తుతెలియని వ్యక్తులు చొర బడి కాపలా దారుడు ఓం బహదూర్‌ను హత్య చేసి పలు వస్తువులను దోచుకెళ్లిన సంగతి తెలిసిందే.

## న్యూయార్క్ టైమ్స్ 'మోస్ట్ స్టైలిష్ పీపుల్ ఆఫ్ 2024' లిస్టులో


# అనంత్ అంబానీ, రాధిక మర్చంట్




**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, ఫార్మా దిగ్గజం వీరేన్ మర్చంట్ కుమార్తె రాధికా మర్చంట్ వివాహం ఈ యేడాది అంగరంగవైభవంగా జరిగిన సంగతి తెలిసిందే. ఇక ప్రతి వేడుకలో వధూవరులు ధరించిన దుస్తులు, ఆభరణాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫ్యాషన్ ప్రియులను మంత్రముగ్ధులను చేశాయి. కాగా ప్రస్తుతం న్యూయార్క్ టైమ్స్ మోస్ట్ స్టైలిష్ లిస్టులో అనంత్, రాధిక చోటు సంపాదించుకుని మరో ఘనతను సొంతం చేసుకున్నారు. మోస్ట్ స్టైలిస్ పీపుల్ ఆఫ్ 2024 జాబితాలో అనంతర్, రాధిక అత్యంత స్టైలిస్ వ్యక్తుల్లో ఒకరిగా చోటు సంపాదించుకున్నట్లుగా న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది. వివాహ సమయంలో వారు ధరించిన దుస్తులు, నగలు, అత్యంత వైభవంగా జరిగిన వారి వివాహ కార్యక్రమాలు మొదలైన విషయాలను పరిగణనలోకి తీసుకున్నట్లు వెల్లడించింది. అనంత్, రాధిక నిశ్చితార్థం 2023 జనవరిలో ముంబయిలోని అంబానీ నివాసం యాంటిలియాలో జరిగింది. వివాహం ఈ యేడాది జులైలో సంగీత్, మెహందీ, హాల్దీ వేడుకలతో పాటు అంగరంగవైభవంగా జరిగింది. దీనికి ముంబయిలోని జియో వరల్డ్ సెంటర్ వేదికైంది. వారి పెళ్లికి దేశదేశాల నుంచి ప్రముఖ నటీనటులు, ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు పొందిన రిహన్నా, కేటీపెర్రి, ఆండ్రియా బోసెల్లి వంటి సెలబ్రిటీలు, ప్రపంచ దేశాల నేతలు, రాజకీయ నేతలు, పారిశ్రామిక వేత్తలు అతిథులుగా వచ్చారు. మూడు రోజుల పాటు జరిగిన ప్రీ వెడ్డింగ్ వేడుకల్లో వీరిరువురు పలు విలువైన ఫాషన్ దుస్తుల్లో మెరిశారు. వారి ఆచారాల ప్రకారం ముఖ్య ఘట్టమైన శుభ్ వివాహ్‌తో మొదలైన వివాహ వేడుకలు శుభ్ ఆశీర్వాద్, మంగళ్ ఉత్సవ్‌తో ముగిశాయి. వీరి వివాహాన్ని పురస్కరించుకుని అంబానీ కుటుంబం 50 పేద జంటలకు దగ్గరుండి వివాహం జరిపించింది. వారికి బంగారం, దుస్తులను కానుకగా అందించింది. భవిష్యత్‌లో మరిన్ని జంటలకు అండగా ఉంటామని తెలిపి తమ గొప్ప మనసును చాటుకుంది.

# కాలిఫోర్నియాలో భూకంపం

## రిక్టర్‌స్కేలుపై 7 గా నమోదు



**కాలిఫోర్నియా, డిసెంబరు 6:** అమెరికాలోని కాలిఫోర్నియా తీరప్రాంతంలో అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం 10.44 గంటలకు భారీ భూకంపం సంభవించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై ఏడుగా నమోదయింది. ఫెర్న్‌డెల్‌పట్టణంలో భూకంప కేంద్రం నమోదయింది. ఈ సమాచారాన్ని అమెరికా జియోగ్రాఫికల్ సర్వే విభాగంప్రకటించింది. తీరప్రాంతంలో భారీ భూకంపం రావడంతో అమెరికా సునామీ కేంద్రం ముందస్తు చర్యగా సునామి హెచ్చరికలు చేసింది. భూకంపప్రభావంతో పెట్రోలియా, స్కాటియా, కాబ్ తదితర ప్రాంతాల్లో తీవ్రస్థాయి ప్రకంపనలు నమోదయ్యాయి. ఉత్తరదిశలో వచ్చిన ప్రకంపనలు దక్షిణప్రాంతంలోని శాన్‌ఫ్రాన్సిస్కో దాకా వచానచయంటే తీవ్రత అర్థంచేసుకోవచ్చు. భూకంపం వల్ల భవనాల్లోని ప్రజలు కొంతసేపు అటూ ఇటూ ఊగిపోయారు. భూకంపం ముగిసిన తర్వాత కూడా అనంతరప్రకంపనలు వచ్చాయి. భూకంపం ధాటికిప్రాణ ఆస్తినష్టాలు ఏమాత్రం సంభవించాయన్నది తెలియాల్సి ఉంది.




# మహారాష్ట్ర ప్రొటెం స్పీకర్‌గా కొలాంబ్‌కర్

**ముంబయి, డిసెంబరు 6:** బిజెపి సీనియర్ నాయకుడు కాళిదాస్ కొలాంబ్‌కర్ మహారాష్ట్ర అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణ స్వీకారం చేసారు. రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ కొలాంబ్‌కర్ చేత ప్రమాణంచేయించారు. రాజ్‌భవన్‌లో సాదాసీదాగా ఈప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. సీఎం దేవేంద్రఫడ్నవిస్ సమక్షంలో కాళిదాస్ కొలాంబ్‌కర్‌ప్రమాణం చేసారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలందరిచేత కొలాంబ్‌కర్ ప్రమాణం చేయిస్తారు. ఆ తర్వాత అసెంబ్లీకి శాశ్వతస్పీకర్, డిప్యూటిస్పీకర్‌ను ఎన్నుకుంటారు.

# ప్రోబా-3 విజయంతో ఈసాతో ఇస్రో ఒప్పందం

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 6 ప్రభాతవార్త:** పిఎస్‌ఎల్‌వి-సి59 రాకెట్ ద్వారా యూరోపియన్ శాస్త్రవేత్తలు రూపొందించిన ప్రోబా-3 ఉపగ్రహాలను నిర్ణీత అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెట్టడంతో ఇస్రో, ఈసాల బంధం మరింత బలపడింది. ప్రస్తుతం ప్రోబా-3 ఉపగ్రహాలు క్షేమంగా పని చేస్తున్నాయని ఇస్రోకు ఈసా శాస్త్రవేత్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భవిష్యత్‌లో భారత్ ప్రయోగించే గగన్‌యాన్ ప్రాజెక్టులో ఈసా సహకారాన్ని ఇస్రో కోరింది. గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించి ట్రాకింగ్ వంటి సాంకేతిక సహాయాన్ని యూరోపియన్ అంతరిక్ష కేంద్రాల నుంచి ఇస్రో కోరింది. ఈ మేరకు ఈసా శాస్త్రవేత్తలు ఇస్ట్రాక్ డైరెక్టర్ ఎ.అనిల్‌కుమార్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, ఇతర కేంద్రాల డైరెక్టర్లు కూడా ఇందులో పాల్గొన్నారు.



ఈసా శాస్త్రవేత్తలతో ఒప్పందం కుదుర్చుకుంటున్న ఇస్రో శాస్త్రవేత్తలు

## డా.బిఆర్ అంబేద్కర్‌కు..

**విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

డాక్టర్ అంబేద్కర్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘన నివాళులు శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేదక్కర్ 68వవర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బాల వీరంజనేయ స్వామి రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, చిరంజీవి రావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జి, జనరల్ సెక్రటరీ పొలమరశెట్టి శ్రీనివాసరావు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు పంచకర్ల రమేష్‌బాబు గణబాబు ఆరోగ్యశ్రీ కార్పొరేషన్ చైర్మన్ విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయ్ అధ్యకత వహించారు.

## ప్రతిభావంతుడు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్..

**విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌ను ఎంపీ విజయసాయిరెడ్డి ఎక్స్ వేదికగా ప్రశంసలతో ముంచెత్తారు. జాతీయ స్థాయిలో అనేకమంది ప్రశంసలు అందుకుని ప్రత్యేక వ్యక్తిగా ప్రతిభావంతునిగా పవన్‌కళ్యాణ్‌కు గుర్తింపు ఉందని కొనియాడారు. రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమిలో ఉన్న నాయకుల కన్నా పవన్‌కళ్యాణ్‌కు నాయకత్వ లక్షణాలు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. పాపులారిటీతో పాటు పవన్‌కు వయసు కూడా ఉందని విజయసాయిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ యంగెస్ట్ స్టేట్, దీనిని 75ఏళ్ల వయసు కలిగిన నాయకులు నడిపించడం సాధ్యం కాదు అని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

## నాలెడ్జ్ హబ్‌గా ఏపీ..

**విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

ఏపీ నాలెడ్జ్ హబ్‌గా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలియజేశారు. స్థానిక నోవటల్ హోటల్లో నేషనల్ కాంక్లేవ్ ఆన్ డీప్ టెక్ ఇన్నోవేషన్ సదస్సు శుక్రవారం జరిగిందిఈకార్యక్రమానికి ముఖ్యఅతిదిగా ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడుతూ 90వ దశకంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గురించి తక్కువగా మాట్లాడుకునేవారు. ఈరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకవచ్చి హైదరాబాదులో హైటెక్ టవర్ ను నిర్మించి వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం... అని అన్నారు. ఆ తర్వాత తనాఉ 14రోజులు పాటు అమెరికాలో పర్యటించి అనేక ఐటీ కంపెనీలు ఏపీ కి తీసుకురావడంలో విజయవంతం అయ్యాయమని వివరించారు. ఆనాడు ఐటీ రంగంలో తాను తీసుకున్న విప్లవాత్మక మార్పులే ఇందుకు కారణం అని చెప్పారు. అప్పట్లో రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీలు అంతంత మాత్రంగానే ఉండేవని అవి ఇప్పుడు గణనీయంగా పెరిగాయిని తెలిపారు. కాలక్రమేణా రాష్ట్రంలో ఐటీ విప్లవంతోపాటు వ్యవసాయ పారిశ్రామిక విప్లవాలు కూడా వచ్చాయని ముఖ్యమంత్రి చెప్పారు. జీవితంలో టెక్నాలజీ ఒక భాగమైపోయిందని దీనిలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనించి ముందుకు సాగాలని లేకుంటే గ్లోబల్ లెవెల్ లో టెక్నాలజీ తో పాటు పడలేమని ఆయన అన్నారు. ప్రధాని మోదీ కూడా ఐటీ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో టెక్ కంపెనీలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ, రియల్ టైం గవర్నెన్సలో మన రాష్ట్రం ముందంజలో ఉందని డ్రోన్‌ల విప్లవానికి నాంది పలకడం పరిపాలన సౌలభ్యం మరింత అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఏపీను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నామని ఇందులో భాగంగా సుమారురెండు లక్షల కోట్ల రూపాయలను గ్రీన్ హైడ్రోజన్ పై ఖర్చు చేస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే గ్రీన్ కారిడార్లను ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఇది ఇలా ఉండగా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు టెక్నాలజీ రంగాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసికుంటున్నామని కానీ జనాభా ఈరోజు మనకు కొదవలేనంత మానవ వనరుగా మారిందని సీఎం చంద్రబాబు చెప్పారు. లాజిస్టిక్ కాస్ట్ పెరుగుతోందన్న విషయం చాలమంది తన దృష్టికి తీసుకువచ్చారని దీనిని తగ్గించేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. ఇదిలా ఉండగా 1098లో విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకువచ్చామని తద్వారా ఈ రంగంలతో మంచి ఫలితాలను సాధిస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో తయారువుతున్న వివిధ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి గుర్తింపు రావాలని తన ఆకాంక్షిస్తున్ననని ఎందుకు ఆయా వర్గాలు కృషి చేయాలని చంద్రబాబు కోరారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త ఒక ఐటీ నిపుణుడు ఎదగాలని చంద్రబాబు ఆకాంక్షించారు. రతన్‌టాటాను తాను ఆదర్శంగా తీసుకొని పనిచేశానని పారిశ్రామికవేత్తలు కూడా ఆయన మార్గాన్ని అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ మాట్లాడుతూ విజన్ 2047లక్ష్యంగా చంద్రబాబు నాయుడు పలు లక్ష్యాలతో ముందుకు వెళుతున్నారని ప్రతి ఏడాది 15శాతం అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతం చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. మాజీ చీఫ్ సెక్రటరీ టక్కర్ మాట్లాడుతూ టెక్నాలజీ రంగంలో అనేక దేశ విదేశీ సంస్థలు మనతో కలిసి పని చేయడానికి ముందుకు వస్తున్నాయని తెలిపారు. స్టార్టప్ కంపెనీలు పెద్ద సంఖ్యలో మన రాష్ట్రంలో ఏర్పాటు కానున్నాయని వివరించారు. జిఎంఎస్‌టి చైర్మన్ కుటుంబరావు మాట్లాడుతూ 2014-15 లో ముఖ్య మంత్రి చంద్రబాబు దావోస్‌లో పర్యటించిన తర్వాత మన రాష్ట్రానికి అనేక కంపెనీలు తరలివచ్చాయని చెప్పారు. టెక్నాలజీ పరంగా ముందున్న మన రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమానికి ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నోవటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టెక్ఎగ్జిబిషన్ను సందర్శించారు.

## గీతంలో దక్షిణ భారత చదరంగ పోటీలు ప్రారంభం

7వ పేజీ తరువాయి..

ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. గౌతమ్‌రావు మాట్లాడు తూ ఈ చదరంగం పోటీ ద్వారా మహిళలు మధ్య స్ఫూర్తిని సమాన అవకాశాలను పెంపొందిం చెం దుకు ఇది గొప్ప వేదికగా మారనున్నది, గీతం క్రీడా విభాగం డైరెక్టర్ డా.యు.విజయకుమార్ మాట్లా డుతూ ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహిళా 300మంది క్రీడాకారులతో పాటు 100మంది మేనేజర్లు 10మంది అధికారులు పోటీలకు హాజరయ్యారని ఆయన వెల్లడించారు. ఈపోటీలలో విజేతలు త్వరలో జరగనున్న జాతీయ స్థాయి మహిళల చదరంగం పోటీలకు అర్హత సాధిస్తారని వివరించారు. జీఎస్ఆర్ ప్రోవైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ బి గీతాంజలి, గీతం విద్యా విభాగం డీన్ ప్రొఫెసర్ బాలకుమార్, గీతం క్రీడా విభాగం మేనేజర్ రితేష్ సిన్హా వివిధ క్రీడావిభాగాలకు చెందిన కమిటీ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రిని..

**విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

విశాఖపట్నంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర మర్యాదపూర్వకంగా కలుసుకొని కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## విశాఖ రేంజ్ కార్యాలయంను..

7వ పేజీ తరువాయి..

పంటను గుర్తించి ధ్వంసం చేయటున్నారు. అలాగే గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని తెలిపారు. ఒడిస్సా తో పాటు రేంజ్ పరిధిలో ఉన్న జిల్లాల అధికారులు సమన్వయంతో అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్ట్‌లను డైనమిక్ చెక్‌పోస్ట్‌లను పటిష్ఠం చేయాలని తెలిపారు. ఇతర రాష్ట్రాలనుంచి వచ్చే గంజాయి వ్యాపారస్తులు గిరిజనులను మభ్యపెట్టి వారిని ఉచ్చులోకి లాగుతున్నారని గ్రామాల్లో గంజాయి పంట వలన జరిగే నష్టాలను వాణిజ్య పంటలు వేసుకునేలా గిరిజనులు ప్రోత్సహించాలని అవగాహన కల్పించాలన్నారు. అక్రమ రవాణా కోసం నిరంతర నిఘా ఉంచుతూ వాహనాలు ముమ్మర తనిఖీలు చేయాలని చెక్‌పోస్ట్ ల వద్ద సీసీటీవీ కెమెరా ద్వారా నిఘా ఉంచుతూ వాహనాలను ముమ్మర తనిఖీలు చేయాలని చెక్‌పోస్ట్‌ల వద్ద సీసీటీవీ కెమెరా ద్వారా నిఘా ఉంచాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచం మెచ్చిన మేధావి డా.బి.ఆర్.అంబేద్కర్

**జగదాంబ, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

ప్రపంచం మెచ్చిన మేధావిగా, భారత రాజ్యాంగ నిర్మాతగా ఎంతో పేరుతెచ్చుకున్న డా.బి.ఆర్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున 'విశ్వవిజేత'గా ఎదిగారని విశాఖ పోర్టు అథారిటీ ట్రాఫిక్ మేనేజర్, ఇన్‌చార్జి జి.రామ్‌శేఖర్ యాజి పేర్కొన్నారు. అణగారిన దీనజనుల హక్కులన సాంపించిన తీరు, అంబేద్కర్ పోరాటపటిమ అసామాన్య మైనదని కొనియాడారు. కార్గో హ్యాండ్లింగ్ డివిజన్ ట్రాఫిక్ డిపార్టమెంట్ వివిటి ఎస్సీ,ఎఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కైలాసపురం వి.కన్వెన్షన్ ఎదురుగుతున్న ఉద్యానవనంలో శుక్రవారం డాక్టర్ 69వ వర్ధంతి సభలో ముఖ్యఅతిథిగా రామ్‌శేఖర్ యాజి పాల్గొన్న ఈ సభలో విష్ణ అతిథులుగా సిహెచ్‌డి సీనియర్ డీటీఎం సిహెచ్ అవతారం నాయుడు, డిటిఎం బికె నాయక్ పాల్గొనగా, భారతరత్న డా.అంబేద్కర్ విగ్రహానికి వివిటి, సిహెచ్‌డి అధికారులు, సొసైటి ప్రతినిధులు పూలమాలలు వేసి ఘననివాళి నివాళులర్పించారు. సిహెచ్‌డి ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్.ప్రవీణ్‌కుమార్, బి.బి.పడాల్, జనరల్‌సెక్రటరీ పి.లింగమూర్తి, పి.నర్సింహులు, ఎ జగబంధు, ఎస్.శంకర్, సిహెచ్.శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకకు మంత్రి నారాలోకేష్ శుభాకాంక్షలు

**జగదాంబ, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

విశాఖ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, జిఎంవిసి 33వ వార్డుసెక్టర్ ఇన్‌చార్జి విల్లూరి తిరుమలేదేవి దంపతుల పుత్రిక నిశ్చితార్థ వేడుకకు ముందుగా నిర్ణయించబడిన కార్యక్రమాల కారణంగా తాను హాజరుకాలేకపోతున్నాని మంత్రి నారాలోకేష్ వర్తమానంతో ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారని డాక్టర్ విల్లూరి చక్రవర్తి తెలిపారు. ఈకార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్‌యాదవ్,ఎన్టీఆర్ వైద్యసేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్, పలువురు కార్పొరేటర్లు ,నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా డా.విల్లూరి చక్రవర్తి మాట్లాడుతూ కాబోయే వధూవరులకు పూజ,అనిల్‌ఆంటోనిలను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి..

7వ పేజీ తరువాయి..

అనంతరం మంత్రి మినుములురు గ్రామానికి చేరుకోగా మంత్రి నాదెండ్లకు గిరిజనులు సంప్రదాయ పద్ధతిలో గిరిజన మహిళలు థింసా నృత్యాలతో స్థానిక సర్పంచ్ లంకేలా చిట్టెమ్మ ఆద్వర్యంలో ఘనంగా ఆహ్వానించారు. అలాగే గిరిజన సంప్రదాయ చిహ్నాలతో, పాటలతి మంత్రి కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలోని గిరిజన మహిళలతో మంత్రి నేరుగా ముఖాముఖీ మాట్లాడారు. వారి సమస్యలు, అవసరాలు గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. గిరిజనుల ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై మంత్రి మహిళలతో చర్చించారు. మంత్రికి మహిళలు తమ గ్రామ సమస్యలను వివరించగా, వాటిని తక్షణం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని మంత్రి మనోహర్ హామీ ఇచ్చారు. కూటమి నాయకులు ఘనస్వాగతం పలికారు. ముందుగా పాడేరు ఘాట్‌లో ఉన్న శ్రీ మోదమాంబ అమ్మవారి పాదాలకు మంత్రి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం మినుములూరు గ్రామంలో డ్వాక్రా మహిళలతో ప్రత్యేకంగా సమావేశమై మినుములూరు డిఆర్ డిపో ను మంత్రి పరిశీలించారు. జనసేన పార్టీ పాడేరు మరియు అరకు పార్లమెంట్ ఇన్చార్జి డా.. గంగులయ్య విజ్ఞప్తి మేరకు పాడేరు జనసేన పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. పార్టీ కార్యాలయానికి తొలి సారిగా వచ్చిన మంత్రి నాదెండ్ల జనసేన పార్టీ వీరమహిళలు పూలదండలు వేసి హారతులు పట్టి తిలకాన్ని పెట్టి మంత్రిబ్యాళ్లను గిరిజన సంప్రదాయ పద్ధతిలో ఘంగా స్వాగతం పలికారు. మంత్రి నాదెండ్ల కు పూలవర్షం వీరమహిళలు కురిపించారు. అక్కడ నుంచి పాడేరు పట్టణంలో ఉన్న సుంద్రుపుట్టు డీ అర్ డీ పో మంత్రి సందర్శించి ఈ సందర్భంగా డిపో నిర్వాహకులతో మంత్రి మాట్లాడుతూ ప్రతి నెలా ఎంతమందికి నిత్యావసర సరుకులు సరఫరా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సంద్రుపుట్టు డిపో తనిఖీలో భాగంగా లబ్ధిదారులను సక్రమంగా నెలవారు ఇచ్చే రేషన్ సరుకులు సక్రమంగా అందుతుందా లేదా అని లబ్ధిదారులను అడిగితెలుసుకున్నారు. దీపం పథకం కింద ఎంత.మందికి డబ్బులు పడ్డాయని ఎంత మంది గ్యాస్ తీసుకున్నారని మంత్రి అడగ్గా రెండు మూడు రోజుల క్రితం పడినట్టు సమాధానం ఇచ్చారు. అందరినీ గ్యాస్ తీసుకున్నట్టు మహిళలు సమాధానం చెప్పారు. అలాగే డిపోల ద్వారా ఇంకా ఏ ఉత్పత్తులు అందుబాటులో ఉంచాలి అలాగే మహిళా సమస్యలను మంత్రి అడిగి తెలుసు కున్నారు. అలాగే మహిళలు తయారు చేసే అడ్డకులకు మార్కెట్ కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని మహిళలు కోరారు. అనంతరం పాడేరు పిఎం అర్ సి అతిథి గృహానికి మంత్రి వెళ్లి భోజన విరామం అనంతరం వివిధ సమస్యలపై వినతులు ఇవ్వడానికి వచ్చిన వారి నుంచి మంత్రి వినతులు స్వీకరించారు. అనంతరం హుకుంపేట మండలం కొట్నాపల్లి జి సి సి డిపో ను మంత్రి సందర్శించారు. గ్రామంలో డ్వాక్రా మహిళలతో మంత్రి సమావేశం అయ్యారు. అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం శోభ అంజలి దొర గంపుల పడప గ్రామానికి చెందిన జనసైనికుడు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతను గతంలో జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రమాద భీమా కింద పార్టీ ద్వారా 5 లక్షల రూపాయల చెక్ ను మంత్రి నాదెండ్ల మనోహర్ బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం అరకు మీదుగా మంత్రి అనంతగిరి చేరుకుని అక్కడ రాత్రి అక్కడ బసచేసారు. మంత్రి పర్యటనలో అరకు, పాడేరు జనసేనపార్టీ ఇంచార్జి డా. వంపూరు గంగులయ్య, కిట్లాంగి పద్మ, దివ్యలత, కమల్, డీ.జగన్, పాడేరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఈశ్వరి, రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ బొర్రా నాగరాజు, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు డప్పోడి వెంకటరమణ బుజ్జి పాడేరు నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దన్నేటిపలాసి సురేష్ జి.మాడుగుల మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు పాటి భీమ్ బాబు, జి సి సి బ్రాంచ్ మేనేజర్ బుక్క వెంకటేష్, డిపో సేల్స్ మెన్లు, జనసేనా పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైజాగ్ పోర్టు డ్రగ్స్ కేసులో వీడిన ఉత్కంఠ..

**విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

కంటైనర్ లో దొరికింది డ్రగ్స్ కాదు డ్రై ఈస్ట్ మాత్రమే అని సిబిఐ తేల్చి చెప్పింది. ఈ ఏడాది మార్చిలో విశాఖ కంటైనర్ కు డ్రై ఈస్ట్ కంటైన రోటి వచ్చింది. అయితే అందులో డ్రగ్స్ ఉన్నాయి అంటూ సమాచారం అందడంతో పోలీసులు సిబిఐ అధికారులు ఆ కంటైనర్ను పట్టుకొని శాంపిల్స్ ను పరీక్ష నిమిత్తం పంపించారు. అయితే ఆ కంటైనర్ షిప్‌లో ఎటువంటి డ్రగ్స్ లేవని సిబిఐ నిర్ధారించింది. ఈ దర్యాప్తు నివేదిక ను కోర్టు కు సిబిఐ సమర్పించింది.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, చర్యలపై ఏపి ఎస్సీపిసిఆర్ సమీక్ష



**జగదాంబ, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

బాలకార్మిక వ్యవస్త నిర్మూలనలో జిల్లా కార్మికశాఖ అధికారులు ప్రణాళికాయుతంగా చేపడుతున్న చర్యలపై ఆరా తీసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపిఎస్సీపిసిఆర్) సభ్యుడు గొండుసీతారాం, ఆదిలక్ష్మిత్రిపర్ణలు శుక్రవారం అక్కయ్యపాలెంలోని కార్మికశాఖ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. డిప్యూటీ లేబర్‌కమిషనర్ ఎం.సునీత సారథ్యంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్లు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్న ఈ సమావేశంలో సీతారాం ఆదిలక్ష్మిలు గత రెండేళ్ళలో జిల్లాలోను, నగరంలో పట్టుబడ్డ బాలకార్మికులపై ఆరా తీశారు. ఏఏ రంగానికి సంబంధించినవారో రికార్డులు పరిశీలించారు. షాపులు, నిర్మాణరంగం, హోటళ్ళు, ఇటుక బట్టీలు, ఇంటి పనులు, కార్ఖానాలు, ఇతర రంగాల వారు ఎంతమంది పట్టుబడ్డారు, ఎక్కడెక్కడ పట్టుబడ్డారో అడిగి తెలుసుకున్నారు. ప్రోత్సహించిన యజమానులపై ఎన్ని కేసులు నమోదు చేసారు తదితర విషయాలను, బాలలను కార్మికులుగా ప్రోత్సహిస్తున్న వారికి పడిన శిక్షలు, అసలు శిక్షలు లేకుండా తప్పించుకుంటున్న వారి శాతంతదితగర వివరాలను నిశితంగా రాబట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలల హక్కులు, వారి సంక్షేమానికి కోట్లాదిరూపాయలు బడ్జెట్లో కేటాయిస్తున్నాయన్నారు. బాలకార్మికవ్యవస్థ నిర్మూలనకు కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో వేగవంతమైన చర్యలకు జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు వివిధ సిఫారసులు చేస్తున్మాన్నారు. అనంతరం డిప్యూటీ లేబర్ కమిషనర్ ఎం.సునీత మాట్లాడుతూ రాష్ట్ర బాలల హక్కులపరిరక్షణ కమిషన్ ఆదేశాలు, రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు విశేష కృషిచేస్తామని చెప్పారు. సమావేశంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్లు జి.రాజు ఆర్.రమాదేవి, ఎస్.గోవిందు, లేబర్ ఆఫీసర్లు, జిల్లా బాలల సంరక్షణ అకారి లక్ష్మి, ఐసిపియు ప్రతినిధులు మమత, ఆనంద్, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## గేయరచయిత కులశేఖర్ లేని లోటు తీరనిది

**జగదాంబ, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



ప్రముఖ గేయరచయిత కులశేఖర్ లేని లోటు తీరనిదని వైజాగ్ ఫిల్మ్‌సొసైటీ కార్యదర్శి నరవప్రకాశరావు, పలువురు వక్తలు కొనియాడారు. ఈ మేరకు ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో నిర్వహించిన కులశేఖర్ సంస్మరణ సభలో వారు మాట్లాడుతూ కులశేఖర్ విశాఖనగరం సింహాచలంలో జన్మించి నగరంలోని బివికె కాలేజీలో డిగ్రీ చదివి చిత్రం సినిమా ద్వారా సినిమా గేయరచయితగా పేరుపొంది, ప్రప్రథమ మనస్విని అవార్డు పొందారని, అతి చిన్నవయసులోనే మరణించడం తెలుగు సినీ పరిశ్రమకు తీరని లోటని కొనియాడారు. తొలుత కులశేఖర్ గురువు వై.సత్యారావు మాస్టర్..సహ విద్యార్థి రచయితన లోగిస లక్ష్మినాయుడు, నరవప్రకాశరావు, కాశీ విశ్వేశ్వరరావు, కులశేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కులశేఖర్ మాస్టర్ వై.సత్యారావు మాట్లాడుతూ విద్యార్థిగా కులశేఖర్ చురుకైన మంచి విద్యార్థి అని ఆయన ప్రతిబను గుర్తించే సిరివెన్నెల సీతారామశాస్త్రికి సిఫారసు చేసానన్నారు. అనంతికాలంలోనే కీర్తిగడించాడని, 53ఏళ్ళకే కులశేఖర్ మరణించడం దురదృష్టకర మన్నారు. ఈకార్యక్రమంలో లోగిస లక్ష్మినాయుడు, డాక్టర్ బాబ్జి హుసన్, చాట్లబాబురావురెడ్డి, నరసింహారావు, అనురాధ పాల్గొన్నారు.

## ఈడీజీఈ శామ్‌సంగ్ టెక్ సొల్యూషన్ విజేతలు వెల్లడి

**ఆరిలోవ, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

శామ్‌సంగ్ ఈడీజీఈ ప్రోగ్రాం తొమ్మిదవ ఎడిషన్ విజేతలను ప్రకటించింది. వార్షిక ఫ్లాగ్‌షిప్ క్యాంపస్ ప్రోగ్రామ్, ఇది వేలాది మంది తెలివైన యువకులకు వారి వ్యాపర చతురత, వ్యూహాత్మక ఆలోచన, నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించడానికి అవకాశాలను అందిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. టాప్-టైర్ బీ-స్కూల్స్, ఇంజనీరింగ్ కాలేజీలు, డిజైన్ స్కూల్‌లతో సహా 40 ప్రముఖ క్యాంపస్‌ల నుండి 15వేల మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. దేశంలోనే కొంతమంది తెలివైన విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ, ఆవిష్కరణ మరియు సహకారం యొక్క స్ఫూర్తిని ప్రతిబింబించారు. గురుగ్రామ్‌లో జరిగిన గ్రాండ్ ఫినాలేలో కార్యక్రమంలో సాంసంగ్ అధ్యక్షులు జెబిపార్క్ , శామ్‌సంగ్ ఇండియాలోని ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## శీతాకాలంలో శిరోజాలకు అదనపు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం

**ఆరిలోవ, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

శిరోజాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా స్టైల్‌గా చేయడానికి, అది మృదువుగా, సరైన విధంగా నిర్వహించదగినదిగా ఉండటం చాలా అవసరమని, శీతాకాలంలో శిరోజాలకు అదనపు జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని అందుకోసం క్రమం తప్పకుండా చేసే సాధారణ హెయిర్‌ఆయిల్ రోటీన్‌కు మించింది లేదని దానికంటే ఏదీ మెరుగ్గా పని చేయదని మార్కెట్లో వివిధ రకాల నూనెలు అందుబాటులో ఉన్నందున, జుట్టుకు పని చేసే పదార్థాలతో ఒక దాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యమని పారాచూట్ అడ్వాన్స్‌డ్ అలోవెరా ఎన్‌రిచ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్ అనేది అలోవెరా యొక్క కండిషనింగ్ పవర్, కోకోనట్ బేస్డ్ హెయిర్ ఆయిల్ పోషణనుమిళితం చేసి చింపిరిని నియంత్రించడానికి జుట్టును మృదువుగా చేయడానికి జిడ్డులేని సరళమైన ఎంపికని సంస్థ మీడియా ప్రతినిధి తెలిపారు.

## ఘనంగా సీఎం చంద్రబాబుకు వీడ్కోలు

**విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

రెండు రోజుల పర్యటన అనంతరం విశాఖ నుండి విజయవాడ తిరుగు ప్రయాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా వీడ్కోలు పలికారు. రాష్ట్ర మంత్రి డి. బాల వీరాంజనేయ స్వామి, పార్లమెంట్ సభ్యులు ఎమ్.శ్రీభరత్, శాసనసభ్యులు పివిజి ఆర్ నాయుడు, పల్లా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హారేంధిర ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి , జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీలేఖ తదితరులు విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం శుక్రవారం సాయంత్రం 628 గంటలకు ప్రత్యేక విమానంలో ముఖ్యమంత్రి విజయవాడ బయలుదేరి వెళ్లారు.

## ఐసిఐసిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం

**విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

ఐసిఐసిఐ బ్యాంక్ , రాజా బ్లడ్ బ్యాంక్ మరియు ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు .గత 15 సంవత్సరాలుగా బీదీనీది బ్యాంక్ యాజమాన్యం భారత దేశ వ్యాప్తంగా తమ తమ శాఖల యందు సి ఎస్ ఆర్ సేవలలో భాగంగా 16 వ సంవత్సరం విశాఖపట్నం నందు వున్న సర్కిల్ శాఖ యందు శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు, విశాఖ నగర అధ్యక్షులు శ్రీ దిబీ.వంశీ కృష్ణ శ్రీనివాస్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ రు మాట్లాడుతూ ఐసిఐసిఐ బ్యాంక్ వారి సి ఎస్ ఆర్ సేవలను, రక్త దానం యొక్క ప్రాధాన్యత ఆవశ్యకత గురించి అందరికీ తెలియజేయాలని ఆకాంక్షించారు. రక్త నిల్వలు తక్కువగా వున్న నేపథ్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సర్కిల్ హెడ్ లు శ్రీ లంకా మణికంఠ శర్మ, మంగిశెట్టి ప్రవీణ్ గారు పాల్గొని సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ శిబిరం నుండి సుమారుగా 100 యూనిట్లు రక్తాన్ని సేకరించినట్టుగా బ్యాంక్ యాజమాన్యం తెలియపరిచారు. ప్రతిసంవత్సరం లాగానే ఈ మారు కూడా తమ బ్యాంక్ శాఖలన్ని కూడా సంయుక్త సహకారంతో 150 నుండి 200 యూనిట్ల రక్తాన్ని సేకరించాలని అభిప్రాయపడ్డారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**నక్కపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



మండలంలోని రాజయ్యపేట రహదారి మార్గంలో శుక్రవారం రాత్రి రోడ్డు మధ్యలో ఉన్న గోతిలో పడిన సంఘటన లో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు వివరాలు ఎలా ఉన్నాయి? మండలంలోని న్యాయం పూడి గ్రామానికి చెందిన మంతెన మధు రాజయ్యపేట గ్రామం నుంచి నక్కపల్లి వైపు బండి మీద వస్తుండగా ప్రమాదవశాత్తు గోతిలో పడడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మధుకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలిసిన వెంటనే పిక్కి స్వామితో పాటు పలువురు యువకులు చేరుకొని ఆసుపత్రికి తరలించారు. ఎన్నో రోజులుగా మండల స్థాయి అధికారులకు ఆర్‌ఆర్బీ అధికారులకు ఈ గొయ్య కప్పమని చెప్పినప్పటికీ నిర్లక్ష్యంగా వదిలేశారని వారి నిర్లక్ష్యానికి నిదర్శనం శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదమేనని ఇలా చాలామంది ప్రమాదానికి గురయ్యారని జనసేన పార్టీ రాజయ్యపేట గ్రామ అధ్యక్షులు పిక్కి స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రాష్ట్ర హోంమంత్రి వంగరపూడి అనిత దృష్టి పెట్టాలని రహదారి ప్రయాణికులకు ప్రాణాల రక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు.

## ఆ.. గ్రామానికి జాతీయ అవార్డు ఆనందంలో గ్రామస్తులు

**నక్కపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త**







ఊహించని అవకాశం ఎవరికి దక్కిన.. ఎవరి జీవితంలో దక్కిన... అది అందరికీ ఉపయోగపడేదంటే అందులో ఉండే ఆనందం మరొకటి ఉండదు.. అటువంటి ఊహించని అవకాశం మండలంలోని న్యాయం పూడి గ్రామానికి దక్కింది. ఆ.. అవకాశం దక్కించుకున్న అరుదైన పురస్కారం ఏంటంటే దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ శతత్ వికాస్ పురస్కార్ జాతీయ అవార్డుకు ఎంపికైన సందర్భం..! ఇటువంటి జాతీయ అవార్డు పొందిన గ్రామాల్లో అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం, న్యాయంపూడి గ్రామ పంచాయతీ తోపాటు అనకాపల్లి మండలం తగరంపూడి గ్రామానికి దక్కింది. ఇటీవల జాతీయ బృందం పర్యటించినప్పుడు ప్రధానంగా జల జీవన్ మిషన్ పనులను పరిశీలించడమే కాకుండా ఎంతవరకు ఉపయోగపడుతుంది. గ్రామానికి మంచినీటి కొరత లేకుండా ప్రతిరోజు మంచినీరు అందుతుందా లేదా అనేది పరిశీలించిన మీదట దానితోపాటు ఆ గ్రామ అభివృద్ధి విషయంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణ తోపాటు వారు పర్యటించినప్పుడు డిపిఓ శిరీష రాణి ఆధ్వర్యంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, గ్రామ అప్పటి కార్యదర్శి నరసింహరాజు ఇతర సచివాలయ సిబ్బంది సమన్వయంతో గ్రామ సర్పంచ్ రెడ్డి వరహాలు, ఎంపీటీసీ ఆకేటి గోవిందరావు ల ఆధ్వర్యంలో ఏ విధంగా అమలు జరుగుతుందనే విషయంపై పూర్తిస్థాయిలో పరిశీలన చేసిన విషయం తెలిసినదే..! వారు పరిశీలన చేసినప్పుడు ప్రతిరోజు బయటి నుంచి వచ్చే మంచినీటితో పాటు ఇంటింటికి కుళాయిలు ప్రత్యేక బోరు ఏర్పాటు చేయడం 45 లక్షలతో జలజీవన్ పనులు సకాలంలో చేపట్టడం ఈ విషయాలన్నీ తెలుసుకున్న కేంద్ర బృందం సంతృప్తి వ్యక్తం చేసి ఈనాడు ఈ గ్రామానికి రాష్ట్రంలో మొదటి స్థానం జాతీయస్థాయిలో మొదటి స్థానం దక్కించుకునే విధంగా జాతీయ అవార్డుకి ఎంపిక చేసింది.! ఆ ఎంపికైన ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆధ్వర్యంలో ప్రకటించడంతో ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆనందానికి హద్దులు లేవు..! గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది ఎనిమిది వార్డుల్లో 1256 మంది జనాభా ఉన్న 365 కుటుంబాలు న్యాయం పూడి గ్రామంలో జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఆ కుటుంబాలు సమృద్ధి నీటి సరఫరా విభాగంలో కేంద్ర స్థాయిలో మొదటి స్థానం పొంది, నేషనల్ అవార్డ్ సాధించడంతో ఇది మరువలేని రోజు అని మా జీవితానికి ఇది చాలని ఆ గ్రామ సర్పంచ్ రెడ్డి వరహాలు, ఎంపీటీసీ సభ్యులు ఆకేటి గోవిందరావులు సాటి ఉద్యోగులతో సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం తో కేంద్ర స్థాయిలో పోటీ పడి మొదటి స్థానంలో అవార్డ్ సాధించడం అందులో అనకాపల్లి జిల్లాలోనే రెండో పంచాయతీ కావడం మరింతగా అటు ఉద్యోగుల్లోని ఇటు ప్రజాప్రతినిధుల్లోని సంతోషం వెల్లువిరిసింది. పంచాయతీరాజ్ గోల్డ్ మంత్రిత్వ శాఖ ఈ అవార్డులను ప్రకటించింది. రాష్ట్రంలో ఈ జాతీయ అవార్డులకు నాలుగు పంచాయతీలు ఎంపిక చేసిన జాబితాలో న్యాయంపూడి గ్రామం చోటు దక్కించుకోవడం అదికూడా మొదటి స్థానంలో ఉండడం గ్రామంలో ఏ చోట చూసిన ఎక్కడ చూసినా చర్చ నియాంశమైంది. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సారధ్యంలో, జిల్లా పంచాయతీ అధికారి వారి ఆదేశాల మేరకు ఎండిఓ దెందుకూరి సీతారామరాజు పర్యవేక్షణలో న్యాయంపూడి గ్రామంలో ప్రతీ రోజు మంచి నీటి సరఫరా , శానిటేషన్, మంచినీటి పరీక్షలు చేస్తూ ప్రజలకి త్రాగునీరు సర్పంచ్ రెడ్డి వరహాలు బాబు నిత్య పరిశీలన గ్రామంలో అందరికి అందుబాటులో ఉంటూ పనుల్లో నిమగ్నం అవ్వడం దానికి తోడు ఎంపీటీసీ ఆకేటి గోవింద ప్రోత్సాహం అందించడంతో ఈనాడు ఈ గ్రామం జాతీయ అవార్డుకి ఎంపిక అయింది. అనడంలో అటు గ్రామస్తులు ఇటు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ దీన్ని దయాల్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయితీ శతత్ వికాస్ పురస్కార అవార్డును ఈ నెల 11 వ తేదీన ఢిల్లీ లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సర్పంచ్ రెడ్డి వరహాలు అందుకోనున్నారు. ఈ అవార్డు అందుకునేందుకు సర్పంచ్ తో పాటు ఎంపిటిసి ఆకేటి గోవిందరావు, అప్పటి పంచాయతీ కార్యదర్శి నరసింహ రాజు , జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు , జిల్లా పరిషత్ సీఈవో లు వెళ్ళనున్నారు. ఈ అవార్డు ప్రధానోత్సవంతోపాటు సీల్డ్, కోటి రూపాయలు చెక్కు పంచాయతీ అభివృద్ధికి అందుకోనున్నట్లు తెలిసింది.! ఈ సందర్భంగా ఎంపికైన గ్రామపంచాయతీలకు రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ తోపాటు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ డిపిఓ శిరీష రాణిలు అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామం ఈరోజు జాతి స్థాయిలో అవార్డు సాధించగలిగిందంటే గ్రామ ప్రజల సహకారం ప్రజాప్రతినిధుల ప్రోత్సాహం ఇవ్వడమే దీనికి ప్రధాన కారణం అని ఆ విధంగా పంచాయతీ సిబ్బందితోపాటు గ్రామీణ నీటి సరఫరా విభాగం సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయబట్టేనని అన్నారు. ఇది మా ఉద్యోగుల జీవితంలో మరుగు లేని సంఘటనని చెబుతూ గ్రామ అభివృద్ధి విషయంలో జిల్లా కలెక్టర్ తో పాటు డిపిఓ ,మిగతా అధికారులు ఇచ్చిన ప్రోత్సాహమేనని సంతోషం వ్యక్తం చేశారు. అందరం సమిష్టిగా కష్టపడినందుకు ప్రతిఫలం దక్కిందని ఆయన అన్నారు. ఈ జాతీయ అవార్డు న్యాయంపూడి గ్రామానికి రావడం నక్కపల్లి మండలానికి గర్వకారణంగా భావిస్తున్నామని చెప్పారు. ఇదిలా ఉండగా సచివాలయ సిబ్బంది, అప్పటి పంచాయతీ కార్యదర్శి నరసింహ రాజు ఆధ్వర్యంలో సర్పంచ్ రెడ్డి వరహాలు, ఎంపీటీసీ ఆకేటి గోవిందరావులను అభినందించారు. తన జీవితంలో మరిచిపోలేని రోజు అని గ్రామానికి ఏదో చేయాలనుకున్నా ఆ విధంగా 35 ఏళ్లగా గ్రామ ప్రజాప్రతినిధిగా కొనసాగుతూ ఈనాటికి ఇటువంటి జాతీయ అవార్డు గ్రామానికి దక్కించుకోవడం అందుకు జిల్లా, మండల స్థాయి అధికారులు ఇటీవల పర్యటించిన జాతీయ బృందం సభ్యులను వారిచ్చిన ప్రోత్సాహన్ని మర్చిపోలేమని, ఇంతకంటే జీవితానికి ఏమీ అవసరం లేదని, జన్మనిచ్చిన గ్రామానికి ఈ గొప్ప అవకాశం దక్కడం సంతోషంగా ఉందని ఎంపీటీసీ సభ్యులు ఆకేటి గోవిందరావు అన్నారు.

## ప్లాస్టిక్ రహిత రక్షిత అడవులుగా మార్చేదిశగా శ్రమదానం..!

### అడవుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయవద్దు : సబ్‌డిఎఫ్ఓ రాఘవరావు, రేంజ్ అధికారి కరుణాకర్

**కూనవరం, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**



ప్లాస్టిక్ రహిత రక్షిత అడవులుగా మార్చే దిశగా ఫారెస్ట్ శాఖ కృషి చేస్తుందని, ఇందుకు ప్రజల సంపూర్ణ సహకారం అందించాలని అల్లూరి జిల్లా కూనవరం రేంజ్ సబ్‌డిఎఫ్ఓ రాఘవరావు, రేంజ్ అధికారి కరుణాకర్‌లు అన్నారు. శుక్రవారం ఫ్రిడే-డ్రైడేలో భాగంగా సుమారు 35 మంది అటవీశాఖ సిబ్బంది ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కూనవరం-చింతూరు రహదారిలో నున్న భగవాన్‌పురం, కూటూరు, రేపాక, ముల్లూరు, గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్లా ్లస్టిక్ వ్యర్థాలను సంచులలో నింపి ఆర్మూరు పంచాయతీ అధికారులకు తదుపరి చర్యల నిమిత్తం అప్పగించడం జరిగింది. సుమారు 5 కిలోమీటర్ల వరకు ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం జరిగింది. జిల్లా కలెక్టర్, చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాలతో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఎఫ్ఎస్ఒలు అనీల్, సాయివెంకట రమణ, శంకరరెడ్డి, దేశయ్య, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం, 7 డిసెంబరు, 2024


# నాలెడ్జ్ హబ్‌గా ఏపీ..


6లో

**నాలెడ్జ్ హబ్‌కు ఫ్యూచర్ సిటీ విశాఖ -రెండు లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ -మనిషి జీవితంలో టెక్నాలజీ భాగమైంది -లాజిస్టిక్స్‌కాస్ట్ తగ్గించేందుకు ప్రణాళికలు -డీన్ టెక్ ఇన్నోవేషన్ సదస్సులో ముఖ్యమంత్రి వెల్లడి**

## ఘనంగా సీఎం చంద్రబాబుకు వీడ్కోలు


6లో

డా.బిఆర్ అంబేద్కర్‌కు

## నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు


6లో

## ప్రతిభావంతుడు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్..

ప్రశంసలతో ముంచెత్తిన ఎంపీ విజయసాయిరెడ్డి


6లో

రాష్ట్ర ముఖ్యమంత్రిని

## మర్యాదపూర్వకంగా కలిసిన మళ్ళ


6లో

## వైజాగ్ పోర్టు డ్రగ్స్ కేసులో వీడిన ఉత్కంఠ..

**25 వేల టన్నుల డ్రగ్స్ కేసులో ఎట్టకేలకు ముగిసిన సీబీఐ విచారణ అనంతరం డ్రై ఈస్ట్ మాత్రమే తేల్చిన సీబీఐ -దర్యాప్తు నివేదికను కోర్టుకు సమర్పించిన సీబీఐ**



6లో

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆధ్వర్యంలో

## మెగా రక్తదాన శిబిరం

సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్


6లో

విశాఖ రేంజ్ కార్యాలయంను

## సందర్శించిన డీజీపీ



**విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

విశాఖ రేంజ్ కార్యాలయంలో విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి డీజీపీ ద్వార కాతిరుమల రావుకు మర్యాద పూర్వకంగా కలిపి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు అనం తరం డీజీపీ ఏర్పాటు చేసిన సమావేశంలో విశాఖపట్నం రేంజ్ డిఐజి శ్రీకాకులం ఎస్పీ కెవి మహేశ్వ రరెడ్డి ఐపీఎస్ పార్వతిపురం మన్యం ఎస్పీ ఎస్‌వి మాదవ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో డీజీపీ ఏపీ రాష్ట్రాన్ని గం జాయి ఇతర మత్తు పదార్ధాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ముఖ్యంగా ఏఓబి మన్యం ఇతర ప్రాం తాల నుంచి గంజాయి మిగతా 6లో

## గీతంలో దక్షిణ భారత చదరంగ పోటీలు ప్రారంభం



**విశాఖపట్నం, డిసెంబర్ 6,ప్రభాతవార్త**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాల సంఘం దక్షిణ మండల సౌత్‌జోన్ పరిదిలోని 5రాష్ట్రాలకు చెందిన ంతర్ విశ్వవిద్యాలయాల మధ్య మహిళల చదరంగం పోటీలను శుక్రవారం గీతం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు గీతం కార్యదర్శి ఎం.భరద్వాజ మిగతా 6లో

## ఆ గ్రామానికి జాతీయ అవార్డు

ఆనందంలో గ్రామస్తులు..
ఇది జీవితంలో మరువలేనిది.. రెడ్డి ఆకేటి


6లో

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్‌కి

# గిరిజనుల ఘన స్వాగతం

**మినుములూరులో మహిళలతో మంత్రి ముఖాముఖి -డిఆర్‌డిపోలు తనిఖీలు**

**పాడేరు,డిసెంబర్6, ప్రభాతవార్త:**

సమస్యలపై,గిరిజన మహిళల ఆర్థిక వృద్ధి రేటు,వారిలో స్వాలంబన శక్తి పెంపొందింపు, పౌర సరఫరాల సరుకు నిల్వలు వంటి అంశాలపై పూర్తి స్థాయి దృష్టి పెట్టిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ ఈ సందర్భంగా శుక్రవారం పాడేరు మండలంలో పర్యటించారు. పాడేరు లో పర్యటించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ కి జనసేన పార్టీ ఇన్చార్జి డా.వంపూరు గంగులయ్య కూటమి నాయకులు మంత్రికి పూలదండలు వేసి బొకెలను అందజేసి ఘనంగా కూటమి నాయకులు స్వాగతం పలికారు.అమ్మవారి పాదాలు దర్శనం మిగతా 6లో



## కుల వివక్ష నిర్మూలనలో అంబేద్కర్ కృషి ఎనలేనిది



ఆనందపురం డిసెంబర్ 6, ప్రభాతవార్త

కుల వివక్ష నిర్మూలనలో డా.బి.ఆర్ అంబేద్కర్ కృషి ఎనలేనిదని బీజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉప్పాడ అప్పారావు చెప్పారు. ఆనందపురం మండలంలోని పెద్దిపాలెంలో శుక్రవారం అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప్పాడ అప్పారావు మాట్లాడుతూ అంబేద్కర్ అణగారిన పీడిత కులంలో పుట్టి అనేక అవమానాలు భరించి విదేశాల్లో ఉన్నత చదువులు చదివి దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడని కొనియాడారు. సర్పంచ్ బావిశెట్టి బారతమ్మ మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించిన మహానేత అని చెప్పారు. ప్రభుత్వ న్యాయవాది మరుపిళ్ళ చిన్నయ్య పాత్రుడు మాట్లాడుతూ దేశానికి దిశ దశ చూపిన మహా మేధావి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు మీసాల రామునాయుడు, నాయకులు కూరాకుల వెంకటేష్, గుండు ఎల్లారావు,మల్లారపు కృష్ణ, పాల్గొన్నారు.

## జివిఎంసిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి

విశాఖపట్నం డిసెంబర్, 6 ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల అభ్యుదాయానికి ఎంతో కృషి చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిరస్మరణీయుడని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్. వర్మ లతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి వారి ఉన్నతకి ఎంతో కృషి చేసిన మహాత్ముడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని, ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఎందరికో స్ఫూర్తినిచ్చి భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని అభిప్రాయపడ్డారు. జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, అర్థశాస్త్రవేత్త, రాజకీయనేత, సంఘసంస్కర్త అని తెలిపారు. ఆయన అంటరానితనము కుల నిర్మూలన కొరకు ఎంతో కృషి చేశారని, ఆయన బాల్యంలో ఎన్నో అవ మానాలు పడ్డారని, భారతదేశంలో ప్రతి ఒక్కరూ ఉన్నత స్థితిలో ఉండాలనే ఉద్దేశంతో భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించారన్నారు. రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలని ఉద్దేశంతో అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రచించారని కమిషనర్ తెలిపారు. అనంతరం డిప్యూటీ మేయర్, అదనపు కమిషనర్లు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవలను కొనియాడారు. యు.సి.డి-పిడి పి.ఎమ్.సత్యవేణి, డిపిఓ ఫణిరామ్, ఎగ్జామీనర్ ఆఫ్ అకౌంట్సు సి.వాసుదేవ రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జామీనర్ ఆదినారాయణ, జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దాతల సాయంతో బోరు ఏర్పాటు

అనందపురం డిసెంబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని గుడిలోవ రంగనాథ స్వామి దేవాలయంలో శుక్రవారం దాతల సాయంతో త్రాగునీటి బోరు ఏర్పాటు చేసారు. విజయనగరం జిల్లా పూసపాటిరేగ గ్రామానికి చెందిన మహంతి రమాదేవి అనే భక్తురాలు ఇటీవల దేవాలయాన్ని సందర్శించారు. అక్కడ తాగు నీటి కోసం భక్తులు ఇబ్బందులు పడడాన్ని గమనించారు. ఈ మేరకు ఆమె రూ.లక్ష సొంత నిధులతో మంచినీటి బోరుని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో చందక శివ, కొణితల సంతోష్, శేఖర్, సోమనాయుడు, వెంకట్రావు రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 65వ వర్ధంతి

గాజువాక, డిసెంబర్ 6, ప్రభాతవార్త



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 65 వ వర్ధంతి సం దర్భంగా శుక్రవారం గాజువాక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా వున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులు అర్పించిన బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు తదితరులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అపర మేధావి అని కొనియాడారు. వారు దేశ ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం మహిళలకు ఓటు హక్కు కల్పించారని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోదీ పాలన కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు, ములకలపల్లి ప్రకాష్,ఈగలపాటి యువశ్రీ, బొత్స జగదీష్, ఒమ్మి రంగనాయకులు, రాజశేఖర్, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బిఆర్ అంబేద్కర్



గాజువాక,డిసెంబర్ 6,ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల, దళితుల ఆశాజ్యోతి,భారతమాత ముద్దుబిడ్డ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య,గాజువాక వైకాపా ఎన్నికల పరిశీలకులు తిప్పల దేవన్ రెడ్డి అన్నారు. పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ జంక్షన్ వద్ద డాక్టర్ బాబు జగజీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ "68 వర్ధంతి" కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య, గాజువాక వైఎస్ఆర్సిపి ఎన్నికల పరిశీలకులు తిప్పల దేవన్ రెడ్డి, 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న దళితులకు, బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ అందే విధంగా రాజ్యాంగాన్ని పొందుపర్చిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. కేంద్రంలో గాని రాష్ట్రంలో గాని ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రిజర్వేషన్లు కొనసాగే విధంగా కృషి చేయాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ గురుమూర్తి, మారేడుపూడి పరదేశి, మంత్రి రాజశేఖర్ పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన రెయ్యి వెంకటరమణ

మాధవధార, డిసెంబర్ 6, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం 51 వ వార్డు వైసిఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. 51 వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ చేతులు మీదుగా పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ మరణించి 68 యేలు పూర్తి అయినా సరే ఆయన భావజాలం ఆయన రాసిన భారత రాజ్యాంగంలో ఉన్న చట్టాలు కూడా ఎంతో మందికి ఆసరా గా నిలబడ్డాయన్నారు. భారత దేశంలో అందరు విద్యావంతులుగా ఉండాలి, స్త్రీలు కూడా పురుషులతో సమానం గా సమానత్వం పొందాలని మహిళలకు విద్య అందాలని, పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కల్పించాలని ఆయన ముందు తరంగా ఆలోచించి భారత రాజ్యాంగంలో పొందుపరిచారు. అణగారిన వర్గాల కు రాజకీయ చైతన్యం కల్పించిన ఏకైక వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ భారత దేశ ప్రజలు పౌరులు ఈ రాజ్యాంగాన్ని అనుసరించటం వలనే ఈ సామాజిక చైతన్యం, సామాజిక సౌభ్రాతృత్వం రావటానికి ముఖ్య కారణం మన దాదా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. పైడి శ్రీను, బి.తిరుమలరావు, సారిక నూక రాజు, పొన్నాడ అప్పారావు, కరిమి రెడ్డి శ్యామ్,రెయ్యి అప్పారావు, పైడి రాజు, అప్పారావు, చంటి, అప్పారావు, లక్ష్మీనారాయణ, ఏర్పి బాబు, సింహాచలం, వెంకటరమణ, రంజిత్, గౌరి, లక్ష్మి, అనురాధ పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి తిరువీధి ఉత్సవం

ఆరిలోవ, డిసెంబర్ 6, ప్రభాతవార్త



నగరంలోని హనుమంతవాక భక్తకుకారం ఆలయంలో అయ్యప్ప తిరువీధి ఉత్సవం అత్యంత వైభవంగా శుక్రవారం నిర్వహించారు. శ్రీమ అయ్యప్ప అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ ఆలయ ప్రాంగణంలో ఉదయం స్వామికి విశేష అభిషేకాలు అనంతరం లక్ష్మి గణపతి హోమం నిర్వహించారు. అనంతరం కేరళ మంగళ వాయిద్యాల నడుమ స్వామిని పల్లకిలో ఊరేగించారు. హనుమంతవాక కైలాసగిరి సర్కిల్ రెవిన్యూ కాలనీ మీదుగా ఈ తిరువీధి ఉత్సవం సాగింది. అనంతరం 108 కలశాలలో ఉన్న జలంతో స్వామికి అభిషేకం నిర్వహించారు. అనంతరం హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి అన్నాభిషేకం అత్యంత వైభవంగా కొనసాగింది. కాగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది మండల దీక్ష కాలం నిత్య అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ సోమేశ్ గురుస్వామి తెలిపారు. దాతల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి



ఆరిలోవ, డిసెంబర్ 6 ప్రభాతవార్త

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ బీసీ సెల్ అధికార ప్రతినిధి బలగ సుధాకర్ ఆధ్వర్యంలో స్థానిక 10వ వార్డ్ బిఎన్ అర్ నగర్, చినగదిలిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అంబేద్కర్ ప్రవేశపెట్టిన రాజ్యాంగం నేటికి కూడా అమలులో ఉందని, ఆ రాజ్యం ద్వారా ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండమ్మ, రామచంద్రరావు, బుజ్జమ్మ, లత తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సియా ఫైన్ సిల్వర్ ఆవిష్కరణ



విశాఖపట్నం, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మహిళలకు మరింత హుందాతనాన్ని తీసుకువచ్చే నగలు సియా ఫైన్ సిల్వర్ జ్యువెలరీ అందుబాటులో ఉన్నాయని శ్రీకన్య గ్రూప్ మేనేజింగ్ డైరక్టర్ కేతవరపు గురుమూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రారంభోత్సవం చేసారు. నగర ప్రజలకు అద్భుతమైన ఆకర్షణీయమైన హసకళా నైపుణ్యత ప్రతిబింబించు ఆభరణాలు అందించాలనే లక్ష్యంతో ప్రారంభించినట్లు నిర్వాహకులు ఈ సందర్భంగా వివరించారు.ఈ నూతనంగా ప్రారంభించిన నందు సాంప్రదాయత, కళాత్మకత సమ్మిళితమైన చూడముచ్చట గొలిపే అద్భుతమైన వెండి ఆభరణాలు లభిస్తాయి. చూడగానే ఆకర్షించే బంగారు నగలకు దీటుగా రూపొందిన ఎన్నో రకాల వెండి ఆభరణాలు మిమ్మల్ని మైమరపిస్తాయి షాపింగ్ లో మధురానుభూతిని కలిగిస్తాయి.

## రెవెన్యూ సమస్యలకు పరిష్కార వేదికలుగా గ్రామ సదస్సులు..



ఆనందపురం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సదస్సులు రెవిన్యూ సమస్యలకు పరిష్కార వేదికలుగా మారనున్నాయని భీమిలి ఆర్డీవో సంగీత్ మాధూర్ చెప్పారు. మండలంలోని గొట్టిపల్లి లో శుక్రవారం జరిగిన రెవెన్యూ గ్రామ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో సంగీత్ మాధూర్ మాట్లాడుతూ గ్రామాలలో చాలా ఏళ్లుగా నెలకొని ఉన్న సమస్యలకు గ్రామ సదస్సులో పరిష్కారం లభించనుందన్నారు. సదస్సులో వచ్చే ఫిర్యాదులు, వినతలకు 40 రోజులలో పరిష్కారం చూపిస్తామని చెప్పారు. భూములకు సంబంధించిన అన్ని రకాల సమస్యల పైన అర్జీలను దాఖలు చేసుకోవచ్చని చెప్పారు. వివిధ రెవెన్యూ సమస్యలపై ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగే శ్రమ లేకుండా ప్రభుత్వం ఈ ఏర్పాట్లు చేసిందన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన అన్ని రకాల రికార్డులను ప్రజల పరిశీలన నిమిత్తం సదస్సులలో ఉంచుతున్నామని వివరించారు. భూముల అన్యాక్రాంతమైనా, వివరాలు తప్పుడుగా నమోదైన అన్ని రకాల సమస్యల పైన దరఖాస్తులను చేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులో పాస్ పుస్తకాలు కోసం, విస్తీర్ణాల్లో తేడాగా నమోదు వంటి సమస్యలపై 15 దరఖాస్తులను అధికారులకు అందజేశారు. ఆనందపురం తహసీల్దార్ శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో జిల్లా సర్వే శాఖ డిప్యూటీ ఇన్ స్పెక్టర్ కొండల రావు, ఆర్ఐ చేతన్ కుమార్, వీఆర్వో సుమలత, మాజీ సర్పంచ్ కోరాడ నాయుడు బాబు, బన్నీ, తమ్మునాయుడు, శివ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి తిరువీధి మహోత్సవం

జగదాంబ, డిసెంబర్ 6, ప్రభాతవార్త



అస్సాంగార్డెన్స్ లో గల దేవాదాయ ధర్మాదాయ వాఖ శ్రీశివరామకృష్ణదేవాలయంలో గల ఉపాలయంలో వేంచేసిఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి సుబ్రహ్మణ్యషష్టిని పురస్కరించుకుని స్వామివారి కళ్యాణోత్సవంలో భాగంగా ఆలయ ఇఒ జివిరమాభాయి సారథ్యంలో మంగళధ్వని, కోలాటం, వేదమంత్రాలతో తిరువీధి మహోత్సవాన్ని ఘనంగా సాంప్రదాయరీతిలో నిర్వహించారు. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించిన పల్లకిలో అస్సాంగార్డెన్స ఆలయం నుండి బయల్దేరి నీలమ్మవేపచెట్టు పరిసర ప్రాంతాల్లో భక్తులందరితో ఊరేగింపు నిర్వహించారు. వేడుకగా నిర్వహించిన ఈకార్యక్రమంలో అర్చకులు బులుసు సాయికృష్ణశర్మ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేకర్ సేవకులు ఎల్‌సుకుమార్, ఎ.లక్ష్మణరావు ఆలయ సిబ్బందిగోపి తదితరులు పాల్గొన్నారు. శ్రీలక్ష్మీ నరసింహ కోలాటం మహిళా బృందం ప్రదర్శించిన కోలాటం నృత్యం అందరిని ఆకట్టుకుంది.

## అలరించిన మహానటి సావిత్రి నటించిన చిత్రగీతమాలిక

జగదాంబ, డిసెంబర్ 6, ప్రభాతవార్త




మహానటి సావిత్రి 88వ జయంతిని పురస్కరించుకుని స్థానిక ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో రాగమాలిక సంగీత సంస్థ నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అందరిని అలరించింది.ఈ సంగీతవిభావరి కార్యక్రమాన్ని సోషల్ మీడియా రాష్ట్ర చైర్మన్ సన్‌మూర్తి, నగరానికి చెందిన గాయనీ, గాయకులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.సంస్థ కార్యదర్శి కె.వి.సత్యనారాయణ నిర్వహణలో శివసాయి గోపాలరావు, వెంకటేష్‌మాస్టర్, బొమ్మిడి సత్యనారాయణ, పార్థసారథి,మీనాకుమారి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యవర్గ సభ్యులు జి.సత్యనారాయణ,మహమ్మద్‌కాన్, భరద్వాజ్, శ్రీదేవి, ఈశ్వరికుమారి,అంజలి, మాదురి, రాము, సుబ్బారావు, పెమ్మరాజురామ్, గంటిఉష, రామనర్సింహం తదితరులు పలు చిత్రాల్లోని గీతాలను మధురంగా ఆలపించి ప్రేక్షకుల మన్ననలు పొందారు.



## 13న హనుమత్ వ్రతం ప్రత్యేక పూజ

విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

విశాఖపట్నం, నగరం మెయిన్‌రోడ్డు నందు గల శ్రీఆంజనేయస్వామి వారి దేవాలయంలో ఈనెల 13న హనుమత్ వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజ జరుపుబడును ఈ ప్రత్యేక పూజలో పాల్గొన దలచిన భక్తులు రూ. 300/- లు చెల్లించిన వారికి దేవాస్థానం లడ్డు, పులిహోర, సింధూరం ఇవ్వబడునని తెలిపారు ఈకార్యక్రమంలో పాల్గొని శ్రీస్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదములను స్వీకరించాలని దేవాలయం ఈవో అల్లు జగన్నాధరావు తెలిపారు.

## పెద్ద ఎత్తున కొనుగోలు నమోదు చేసిన అమేజాన్ పే గిఫ్ట్ కార్డ్స్

విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

అమేజాన్ విధానంలో బహుమతులను అందజేసే సౌకర్యం విలక్షణలతో కస్టమర్లను ఆనందపరిచే దశాబ్దాపు సంబరాలలో భాగంగా భారతదేశపు కస్టమర్లకు బిలియన్ కు పైగా గిఫ్ట్ కార్డ్స్ ను విజయవంతంగా అందజేసామని అమేజాన్ పే ప్రకటించింది. ఇది విస్తృతమైన భారతదేశపు గిఫ్ట్ కార్డు మార్కెట్‌లో ఈ కార్డ్స్ కు పెరుగుతున్న ఆదరణను చూపించింది. క్విక్ సిల్వర్ బ్రాండ్ పేరు కింద ఫైన్ ల్యాబ్స్ ద్వారా అమేజాన్ పే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తో బ్రాండ్ తో జారీ చేయబడిన ఇవి 2014 ఆర్థిక సంవత్సరంలో విడుదలైన నాటి నుంచి అమేజాన్ పే గిఫ్ట్ కార్డ్స్ కస్టమర్లకు స్థిరంగా విలువను అందజేసాయి. ఇయర్ ఆన్ ఇయర్ లో రెండంకెల వృద్ధిని చూపించాయి. అమేజాన్ పే ఇప్పుడు అమేజాన్ షాపింగ్ వోచర్స్ అమేజాన్ ఫ్రెష్ వోచర్స్ అమేజాన్ ప్రైమ్ వోచర్స్ కొత్త అమేజాన్ గోల్డ్ వోచర్స్ సహా విస్తృత శ్రేణి గిఫ్ట్ కార్డ్ ఆప్షన్స్ ను అందిస్తోంది తమ బహుమతుల ఎంపికలలో మరింత సరళతో తమ కస్టమర్లకు కేటాయించడానికి ఇవి రూపొందించబడ్డాయి. ఈ ఆఫరింగ్స్ విస్తృత శ్రేణి ప్రాధాన్యతలను అందిస్తాయి. ప్రతి ఒక్కరి కోసం ఏదైనా అందజేయడాన్ని నిర్ధారిస్తాయి

## ఇసుజు ఐ-కార్ వింటర్ క్యాంప్ విడుదల

విశాఖపట్నం , డిసెంబర్ 6, ప్రభాతవార్త

ఆసాధారణమైన అసమానమైన యాజమాన్య అనభవాన్ని అందించడంలో తన నిబద్ధతను కొనసాగిస్తూ ఇసుజ మోటర్స్ ఇండియా దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇసుజు ఐ కేర్ వింటర్ క్యాంప్ ను ప్రకటించింది. ఇసుజ డి మాక్స్ పికప్‌లు , ఎస్ వి యూ ల శ్రేణి కోసం రూపొందించడిన ఈ సేవా శిబిరం దేశావ్యాప్తంగా ఉన్న ఇసుజు వాహన యాజమానులందరికీ అనేక రకాల ఉత్తేజకరమైన ప్రయోజనాలు నివారణ నిర్వహణ తనిఖీలను అందిస్తుందిఇసుజు కేర్ యొక్క చొరవ మాన్‌సూన్ క్యాంప్ అన్ని ఇసుజు అధీకృత డీలర్ సర్వీస్ అవుట్‌లేట్‌లలో డిసెంబర్ 9-14 వ తేదీ మధ్య నిర్వహించబడుతుంది

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 86వ వర్ధంతి కార్యక్రమాలు



అగనంపూడి, డిసెంబర్ 6,ప్రభాతవార్త

డాక్టర బి ఆర్ అంబేద్కర్ 86వ వర్ధంతి కార్యక్రమాన్ని 85వ వార్డు మినీ జాగదాంబ జంక్షన్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా 85వ వార్డు కార్పొరేటర్ ఎల్లపు వరలక్ష్మి ప్రసాద్ తెలుగుదేశం పార్టీ 85వ వార్డు అధ్యక్షులు కర్రీ దశంద్ర విచ్చేసి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. కత్తి తిలక్ ప్రదీప్ చంద్రగాజువాక నియోజకవర్తగం ఎస్సీ సెల్ అధ్యక్షుడు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం 85వ వార్డు ఇంచార్జి గంతకోర అప్పారావు జిల్లా టిఎన్‌టియుసి అధికారి ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ 85వవార్డు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి విందుల రాజు టిడిపి జిల్లా ఎస్ఎస్ఎల్ నాయకులు డొక్కా రమేష్ 85వ వార్డు తెలుగుయువత అధ్యక్షుడు బండారు చందు రమేష్ పప్పల నరసింహమూర్తి బేతా అనిత, జనసేన పార్టీ నాయకులు పాముల వసంతరరావు ఆదిలక్ష్మీ పాల్గొన్నారు.

## ఏపీ ఆరోగ్యశాఖ మంత్రికి ఘన స్వాగతం పలికిన శంకర్‌ఫౌండేషన్

మధురవాడ, డిసెంబర్ 6, ప్రభాతవార్త



ఏపీ ఆరోగ్య శాఖమంత్రికి శంకర్ ఫౌండేషన్ ఘన స్వాగతం పలికారు. వైద్య ఆరోగ్య సంక్షేమ వైద్య విద్యమంత్రి సత్యకుమార్ యాదవ్కు శంకర్‌ఫౌండేషన్ తరపున డిప్యూటీ జనరల్ మేనేజర్ కె బంగార్‌రాజు గురువారం రాత్రి వైజాగ్ విమానశ్రయం లో ఘన స్వాగతం పలికారు. శంకర్‌ఫౌండేషన్ సేవల గురించి ముఖ్యంగా ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఆంధ్రప్రదేశల లో అత్యధికంగా కంటి రోగులకు వైద్య సేవలను శంకర్‌ఫౌండేషన్ అందజేస్తున్న సౌకర్యాల గురించి మంత్రికి వివరించారు. శంకర్‌ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సేవలను తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేసారు. ఆయన ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు ఆసుపత్రి ని సందర్శించాల్సిందిగా ఆయనను ఆహ్వానించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవుని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

## కొమ్మాది గ్రామంలో టీడీపీ నూతన సభ్యత్వం, రెన్యువల్స్ నిర్వహణ

మధురవాడ, డిసెంబర్ 6, ప్రభాతవార్త



కొమ్మాది గ్రామంలో స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ గొలగాని సన్యాసిరావు తో కలిసి స్టేట్ బీసీ సెల్ ప్రెసిడెంట్ ఆనందబాబు గొల్లంగి, లు టీడీపీ నూతన సభ్యత్వం, రెన్యువల్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో టిడిపి టెన్‌టెక్ విశాఖ అధికార ప్రతినిధి బొట్టా దాస్, బూత్ ఇంచార్జి బైపిల్లి పైడిరాజు, ఎక్స్ సర్పంచ్ గుంటుబోయిన వెంకటరమణ, లోడగల రాంబాబు గవర పైడిరాజు కొంగర భరత్ సుధీకొండ, అప్పారావు ఎస్కే మొమ్మాజీలు తదితరులు పాల్గొన్నారు.

## 11న శ్రీగీతా జయంతి ఉత్సవం

### చిన్నజీయర్‌స్వామి అనుగ్రహ భాషణం



విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

ఈనెల 11న శ్రీ గీతా జయంతి ఉత్సవం సందర్భంగా చిన్నజీయర్ స్వామి అనుగ్రహ భాషణం స్థానిక సిరిపురం జంక్షన్ గురజాడ కళాక్షేత్రంలో ఇస్కాన్ విశాఖపట్నం, వారి ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన శ్రీగీతా జయంతి సందర్భంగా మధ్యాహ్నం 3గంటలకు తొలుత నృత్యప్రదర్శన విశాఖ నగరానికి చెందిన ఆద్యాత్మిక సంస్థలచే శ్రీవిష్ణుసహస్రనామ పారాయణం శ్రీగీతా ప్రచార సమితి వారిచే సంపూర్ణ భగవద్గీత శ్లోకాల పారాయణంతో శ్రీగీతా జ్ఞాన యజ్ఞం త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి అనుగ్రహ భాషణం ప్రపంచ స్థాయి ఇస్కాన్ పీఠాధిపతుల సందేశం ఉంటుందని తెలిపారు. తదుపరి యువతకు భగవద్గీత శ్లోకాలతో కూడిన పుస్తకాల అందజేత పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ ఉంటుందని అన్నారు. ఇస్కాన్ మాతాజీ నితాయ్ సేవిని విశాఖ వాసులు భక్తులు యావన్మంది పాల్గొని ఆధ్యాత్మిక ఉత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రముఖ అధ్యత్మికవేత్త ఎం వి రాజశేఖర్, వంశీకృష్ణ ప్రభు తదితరులు పాల్గొన్నారు.


# CLASSIFIEDS

వార్త VAARTHA CLASSIFIEDS

## CHANGE OF NAME

★ I, **MOLLI VOOHA** W/O MOLLI RAMAKRISHNA, previously called MOLLI LAKSHMI R/O 1-136 PAPAYYAPALEM, SANTHAPALEM, ANAKAPALLI, now changed my name from MOLLI LAKSHMI to MOLLI VOOHA Henceforth I will be called as **MOLLI VOOHA** for all purposes. (Ro.No.33716)

★ I, **B.VANNURUSWAMY,** Residing at D.NO.8/5, KALLUHOLA, BOLLANAGUDDAM POST, BOMMANAHAL, ANANTAPUR, declares that my daughter MANVITHA SRI SESHAPPAGARI name was wrongly entered in my service records by mistake as MANVITHA SRI BOYA instead of MANVITHA SRI SESHAPPAGARI. Hence I declare that hereafter she will be treated as **MANVITHA SRI SESHAPPAGARI.** Both names are one and the same person only. (Ro.No.33780)

★ I, **NANIPILLI SRINU** S/O NANIPILLI SATTIBABU, previously called INANIPALLI SRINU R/O 1-135, CHITIYYAPALEM, BUCHIYYAPETA, ANAKAPALLI now changed my name from INANIPALLI SRINU to NANIPILLI SRINU Henceforth I will be called as **NANIPILLI SRINU** for all purposes. (Ro.No.33746)

★ I, **B.VANNURUSWAMY,** Residing at D.NO.8/5, KALLUHOLA, BOLLANAGUDDAM POST, BOMMANAHAL, ANANTAPUR, declares that my son RUTHWIK SAI SESHAPPAGARI name was wrongly entered in my service records by mistake as RUTHWIK SAI BOYA instead of RUTHWIK SAI SESHAPPAGARI. Hence I declare that hereafter he will be treated as **RUTHWIK SAI SESHAPPAGARI.** Both names are one and the same person only. (Ro.No.33793)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## పదవీ విరమణ పొందిన వీర సైనికునకు ఘన స్వాగతం



మాకవరపాలెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

సువిశాల భారతావని శత్రు బాధ తెలియకుండా సురక్షితంగా ఉంటుందంటే సరిహద్దుల్లో మనకోసం నిద్రలేని రాత్రులు గడుపుతున్న సైనికుల త్యాగమే నిదర్శమని ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయంసేవక్) అనకాపల్లి జిల్లా గో సేవక్ ప్రముఖ బోడసకుర్తి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు మాకవరపాలెం మండలం బుచ్చన్న పాలెం గ్రామానికి చెందిన రుత్తల రాజుబాబు భారత సైన్యంలో 17 సంవత్సరాలు సుదీర్ఘంగా పనిచేసే నిర్వహణలో క్రమశిక్షణతో ఉన్నతాధికారుల మన్ననలను పొందుతూ పదవీ విరమణ పొందారు. సరిహద్దుల్లో శత్రువులతో పోరాడి తన వంతు ప్రయత్నంగా భారతదేశానికి సేవలు అందించిన రాజబాబు స్వగ్రామం తిరిగి వచ్చారు. విధి నిర్వహణలో చిన్నపాటి రిమార్కు లేకుండా ఉద్యోగ బాధ్యతను విజయవంతంగా నిర్వహించి, స్వగ్రామం వస్తున్న సందర్భంగా గ్రామస్తులు యువకులు సంఘసంస్కర్తలు రాజబాబుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ సీనియర్ సేవక్ శ్రీనివాసరావు రాజబాబును ఉద్దేశించి మాట్లాడుతూ చదువుకున్న ప్రతి వ్యక్తి ఉద్యోగం చేస్తూ తన కుటుంబాన్ని రక్షించుకుంటూ ఆదుకోవడం సర్వసాధారణం అన్నారు. కుటుంబాలకు దూరంగా దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో నిద్రలేని రాత్రులు గడిపిన జవానులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుంది అన్నారు. విధి నిర్వహణలో సరిహద్దులలో పోరాడుతూ, మంచు కొండల్లో చలిని సైతం లెక్కచేయకుండా ప్రాణ త్యాగానికైనా సిద్ధపడిన సైనికులకు మనమంతా ఎంతో రుణపడి ఉంటామన్నారు. అదే క్రమంలో మారుమూల గ్రామం బుచ్చన్నపాలెం చెందిన రుత్తల రాజుబాబు భారత సైన్యంలో చేరి 17 సంవత్సరాల పాటు సుదీర్ఘ ప్రయాణంగా విధి నిర్వహణ ముగించుకొని సురక్షితంగా స్వగ్రామం చేరుకుంటున్న సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తల్లి ప్రేమకంటే మాతృభూమిప్రేమ గొప్పదని అటువంటి రుణం తీర్చుకునే భాగ్యం కలిగిన రాజబాబు ధన్యుడని శ్రీనివాసరావు కొనియాడారు రాజబాబుకు బూరుగుపాలెం గ్రామం నుంచి సుమారు రెండు కిలోమీటర్లు దారి పొడవునా ద్విచక్ర వాహనాలతో గ్రామస్తులు యువకులు విద్యార్థులు బుచ్చన్న పాలెం వరకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యకారిణి వబ్బారెడ్డి రాజబాబు అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

### బలిగట్టం సత్యనారాయణ స్వామి దేవాలయం

## ఆలయ అభివృద్ధి బాధ్యతలు అన్నవరం దేవస్థానానికి అప్పగింత

నర్సీపట్నం,డిసెంబర్ 6,ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం సత్యనారాయణ స్వామి ఆలయ నిర్వహణ బాధ్యతలను అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం స్వీకరించింది. డిసెంబర్ 6, 2024 న అన్నవరంలో శాస్త్రోక్తంగా జరిగిన దత్తత కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రోహిత్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు నుంచి బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి, కుమారులు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, రాజేష్, కోడలు దివ్య రాజేష్ పాల్గొన్నారు.స్పీకర్ అయ్యన్న దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంబంతో స్వాగతం పలికారు అనంతరం స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదలు అందజేశారు. అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయ ఈఓ త్రినాథ్, బలిగట్టం సత్యనారాయణ ఆలయ ఈఓ దివ్యతేజల సమక్షంలో ధత్తతపత్రాలు అప్పాజెప్పారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు గారు మాట్లాడుతూ 1990లో వరదల కారణంగా ఉత్తరవాహనిలో ఉన్న పురాతన బలిఘట్టం సత్యనారాయణ స్వామి ఆలయం పూర్తిగా ధ్వంసమైంది. నర్సీపట్నం పెద్దల సూచనలతో ఉత్తరవాహిని సమీపంలో కొత్త ఆలయం నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు. అప్పట్లో అయ్యన్నపాత్రుడు గారి అభ్యర్ధనతో అన్నవరం దేవస్థానం నిధులతో వారు ఆలయ నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు.ఆలయ నిర్వహణలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయ చైర్మన్ రోహిత్ గారిని కలసి సమస్యను వివరించారు. చర్చల తర్వాత వారంరోజుల వ్యవధిలోనే దత్తత తీసుకోవడానికి రోహిత్ గారు అంగీకరించారు. దత్తత తర్వాత ఆలయంలో మిగిలిన పనులు పూర్తి చేయడంతో పాటు నిర్వహణ భాధ్యతలన్నీ అన్నవరం దేవస్థానం పర్యవేక్షణలోనే కొనసాగనున్నాయి. ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజల ఆదరణ అవసరమని, దత్తత ప్రక్రియ విజయవంతంగా పూర్తయినందుకు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆలయానికి మరింత ప్రజాదరణ చేకూర్చేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆలయంలో అర్చకులు, సిబ్బంది, ఇతర నిర్వహణ అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో కొనసాగనుంది. భక్తుల సహకారంతో ఆలయానికి మంచి రోజులు వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.ఆలయం పక్కనే ఏసి కల్యాణ మండపం తెలుగుదేశం ప్రభుత్వం లో నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఆ కళ్యాణ మండపం పూర్తి కావాలంటే సుమారు 90 లక్షల రూపాయలు అవసరం ఆ కల్యాణ మండపం బాధ్యతలు కూడ సత్యన్నారాయణ స్వామి ఆలయ చైర్మన్‌కే అప్పగిస్తున్నట్లు తెలిపారు. అదే ప్రాంతంలో కంచి పీఠం ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నర్సీపట్నం మున్సిపాలిటీ 28 వార్డుల నుండి మున్సిపల్ కౌన్సిలర్లు మరియు ఇన్చార్జిలు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు


మాకవరపాలెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త



రైతులకు చెందిన భూ సమస్యలు పరిష్కార వేదికగా రెవిన్యూ సదస్సులు జరుగుతున్నాయని మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్ రావు అన్నారు. ఈ మేరకు మాకవరపాలెం మండలంలో పైడిపాల, లచ్చన్న పాలెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. డిప్యూటీ తాసిల్దార్ సోమశేఖర్ అధ్యక్షతన జరిగిన గ్రామసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల ప్రత్యేక అధికారి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకు చెందిన ఎటువంటి భూసమస్యలైనా గ్రామ సభలో అర్జీలు ఇవ్వడం ద్వారా పరిష్కారం అయ్యే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో డిటి సోమశేఖర్ మాట్లాడుతూ రైతులకు కొంతగానో ఉన్న భూ సమస్యలకు సంబంధించిన విన్నపాలను తేదీలు, వారసత్వంగా దశాబ్దాలుగా రైతులకు కొనుగోలు చేసిన దాఖలు తదితర ఎటువంటి భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరించి కంప్యూటర్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ భూసమస్యలను తమ వద్ద ఉన్న ఆధారాలతో అర్జీలు ఇచ్చినట్లయితే వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించడం జరుగుతుందన్నారు. వివాదాల్లేని భూసమస్యలకు సంబంధించిన రెవిన్యూ రికార్డుల్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సులను రైతులందరూ సద్వినియోగపరచుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సిద్ది బత్తుల వెంకటరమణ(శ్రీను) లచ్చన్నపాలెం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతల రాంబాబు రెవిన్యూ ఇన్స్పెక్టర్ జెట్టి పైడిపాల వీఆర్వో సూర్యకుమారి, చిరంజీవి సూర్యనారాయణ,రమణ పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 25సం., కారాగార శిక్ష

అనకాపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త



మైనర్ బాలికపై పలుమార్లు అత్యాచారం చేసిన నిందితుడికి 25 ఏళ్ల కారాగార శిక్ష, రూ.1,25,000 జరిమానాను విశాఖపట్నం పోక్సో కోర్టు విధించినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. తేదీ.07.07.2022న అనకాపల్లి జిల్లా, సబ్బవరం మండలంకి చెందిన మైనర్ బాలికను నిందితుడు తాంబరి త్రినాథ్ పలు మార్లు అత్యాచారం చేసినట్లు అభియోగం. (మైనర్ బాలిక తండ్రి చనిపోవడంతో బాలిక తల్లి, తాంబరి త్రినాథ్ ను రెండో వివాహం చేసుకొన్నారు). ఈ అత్యాచారం చేసినట్లు విషయం వాళ్ళ అమ్మకి చెప్తే వాళ్ళ అమ్మని చంపేస్తా అని నిందితుడు భయపెట్టడంతో చెప్పలేదన్నారు. సెలవులకి వాళ్ళ పెద్దమ్మ ఇంటికి వెళ్ళినపుడు వాళ్ళ అమ్మ ఇంటికి రమ్మని చెప్పడానికి ఫోన్ చేయడంతో అప్పుడు ఆ అమ్మాయి ఒక లెటర్ రాసి పెద్దమ్మ ఇంట్లో పెట్టింది. ఆ లెటర్ వాళ్ళ పెద్దమ్మ వాళ్ళు చూసి అడగగా అప్పుడు జరిగిన విషయాన్ని వాళ్ళకు చెప్పింది. అప్పుడు బాధితురాలు వాళ్ళతో పాటు పోలీసుల్ని ఆశ్రయించగా, జులై 7న పోక్సో కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు తగిన ఆధారాల్ని కోర్టు ముందుంచారు. దీంతో నేరం రుజువు కావడంతో నిందితుడు తాంబరి త్రినాథ్ కు 25సం.లు కారాగార శిక్షతో పాటు రూ.1,25,000 జరిమానా విధిస్తూ, ప్రభుత్వం తరఫున బాధితురాలికి నాలుగు లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని పోక్సో కోర్టు న్యాయమూర్తి జి.ఆనంది బుధవారం తీర్పు ఇచ్చారని, బాధిత కుటుంబానికి ఆ సొమ్ము చెల్లించాలని ఆదేశించారని అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు మహిళలు, బాలికలపై జరిగిన నేరాలను ప్రయారిటీ కేసులో భాగంగా ఈ కేసును త్వరితగతిన దర్యాప్తు పూర్తిచేసి, కోర్టులో నేరాభియోగపత్రం సమర్పించి, కోర్టులో విచారణ త్వరగా వచ్చే విధంగా జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ

అనకాపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త



రాజ్యాంగ పితామహుడు డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పూల మాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. ఎన్నో కులాలు, జాతులు, సంస్థానాలతో ఉన్న మన భారతదేశాన్ని కుల, మత, వర్గ, వర్ణ విచక్షణ లేకుండా ప్రతి మనిషికి ఒకే విలువనిస్తూ విశాల భారతదేశాన్ని సమూలంగా ఏకతాటిపై నిలిపే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించి మనకు అందించారన్నారు. నేటి యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని తమ జీవిత లక్ష్యాలను సాధించాలన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లవలసిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయ పౌరుడిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, ఎస్పీ డిఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్లు టి.లక్ష్మి, టి.కళ్యాణి, ఎస్సైలు బి.సురేష్ బాబు, డి. వెంకన్న , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కసింకోటలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



కసింకోట, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), సి.ఐ.టి.యు. సంయుక్తంగా స్థానిక దళిత వాడ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి డి.డి. వరలక్ష్మి మరియు సి.ఐ.టి.యు. జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు, కొండబాబు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో చిరస్మరణీయమైన నాయకుడిని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూర్తి పేరు భీమారావు రాంజీ అంబేద్కర్. ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త అని కొనియాడారు. అంబేద్కర్ తన జీవితమంతా అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారన్నారు. అంబేద్కర్ స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా తమ సేవలను అందించారన్నారు. అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891 వ సంవత్సరంలో జన్మించారు. 6 డిసెంబర్ 1956వ సంవత్సరంలో అమరులైనారని తెలిపారు. అంబేద్కర్ షెడ్యూల్ కులాల సంఘం, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ, రిపబ్లిక్ పార్టీ అనే రాజకీయ పార్టీలను స్థాపించారని చెప్పారు. అంబేద్కర్ జీవిత భాగస్వామి రమాబాయి, సవిత అంబేద్కర్. అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి, మేధావి మరియు విద్యావేత్త. భారత దేశ స్వతంత్రం కోసం పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కుల కోసం, భారత దేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడు. అంబేద్కర్ కు తను చేసిన సేవలకు భారత ప్రభుత్వం అతని మరణానంతరం 1990 సంవత్సరంలో అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను ప్రకటించిందని అన్నారు. కుమార్, అమ్మాజీ, ఎస్. ఈశ్వరమ్మ ,లక్ష్మి ,సత్యవతి, రాణి, లక్ష్మణ్, అబ్బులు, రమేష్, గురయ్యా, సత్తిబాబు, అప్పల నరసమ్మ, సన్యాసమ్మ, నాగేశ్వరరావు, పోలయ్య, అర్జున, పాల్గొన్నారు.

## జానకిరాంపురంలో 60 ఏళ్ల సమస్యకు పరిష్కారం

గొలుగొండ, డిసెంబర్ 6, ప్రభాతవార్త



పప్పుశెట్టి పాలెం పంచాయితీ శివారు గ్రామం జానకిరాంపురంలో స్మశాన వాటికకు మార్గం ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు. గతవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందించిన ఫిర్యాదుతో తహసిల్దార్ శ్రీనివాసరావు నేరుగా వచ్చి పరిశీలించి అనువైన మార్గం ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ సిబ్బందికి ఆదేశించారు. దీంతో గ్రామస్తులంతా సంయుక్తంగా ముందుకు వచ్చి ఈ మార్గం కావాలని కోరడంతో రైతులను ఒప్పించి తహసిల్దార్ మార్గం ఏర్పాటుకు సుగమం చేశారు. దీంతో గత 60 ఏళ్లుగా ఉన్న సమస్యకు పరిష్కారం దొరికింది. గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఈ మార్గం కు ఆటంకం ఏర్పడుతుండడంతో రెవిన్యూ అధికారులు. ఒప్పించారు. దీంతో రామము నుండి స్మశాన వాటిక వాటిక వరకు మార్గం రెండు రోజుల్లో ఏర్పాటు చేశారు. గ్రామస్తులంతా సంయుక్తంగా పనిచేసే డబ్బులు వేసుకొని మిషన్ ఏర్పాటు చేసి రోడ్డు సిద్ధం చేసుకున్నారు. రెవెన్యూ అధికారులు అందించిన సహకారం పై గ్రామస్తులంతా కృతజ్ఞతలు తెలిపారు,. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రాయపరెడ్డి భగవానులు, రైతులు మాకిరెడ్డి పట్టాలు, నిద్ర అప్పలనాయుడు, కొరుప్రోలు గంగు నాయుడు, గుడివాడ రాము, రాయిపురెడ్డి భగీరథుడు, సన్యాసిలమ్మ తమ భూముల నుండి మార్గం ఏర్పాటుకు భూమి కేటాయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి



గొలుగొండ డిసెంబర్ 6, ప్రభాతవార్త

గొలుగొండ తాసిల్దార్ పి. శ్రీనివాసు రావు, విలేకరులతో మాట్లాడుతూ గొలుగొండ మండలంలో రెవెన్యూ సదస్సులు శుక్రవారం అనగా 6. 12 .2024 నుండి 8 .1 .2025 వరకు రెవిన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా రెవిన్యూ గ్రామాల్లో ఉన్న రైతులు భూ సమస్యలపై ఎటువంటి అభ్యంతరం అయినప్పటికీ ఆయా రెవెన్యూ గ్రామాల్లో దరఖాస్తులు ఇచ్చుకోవలసిన అవసరం ఉంది. అంతేకాకుండా గ్రామాల్లో ఆయా స్థానిక సర్పంచులు ,ఎంపీటీసీలు, మరియు నాయకులు రైతులు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని రైతులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## శ్రీనివాస్‌ను అభినందించిన చంద్రబాబు

అనకాపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త



తెలుగు దేశం పార్టీ మునగపాక మండల అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రబాబును ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్‌తో కలిసి దొడ్డి శ్రీనివాసరావు చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సభ్యత్వ నమోదు ను శ్రీనివాస్ వివరించడంతో చంద్రబాబు అభినందించారు.

## మెగా తల్లిదండ్రుల సమావేశ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా అధికారి శశిదేవి



నక్కపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శనివారం అన్ని పాఠశాలల్లో నిర్వహించే మెగా తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటులను శుక్రవారం ప్రాజెక్టు డైరెక్టర్ శశి దేవి పరిశీలించారు. మండలం లో అన్ని పాఠశాల లో పర్యటించిన ఆమె ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ఎంఈఓ నరేష్ ,వేమగిరి నూకరాజులు ఆధ్వర్యంలో అడిగి తెలుసుకున్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాల లో ఏర్పాట్లు ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు అన్ని ఏర్పాట్లు ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం గురించి పలు సూచనలు చేసారు. షెడ్యూల్ ప్రకారం పాఠశాల లో కార్యక్రమ జరగాలని తెలిపారు. కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలకు మండల స్థాయి అధికారి వారిని కార్యక్రమం ను పరిశీలకులుగా నియమించామని చెప్పారు. పాఠశాల లో అన్ని ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం వ్యక్తం చేస్తూ ముందుగా ఎండిఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో శశిదేవి మాట్లాడారు. ఎక్కడ ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా సక్రమంగా జరిగేటట్లు చూడాలని సూచించారు. సీనియర్ అసిస్టెంట్ జ్యోతి ఉన్నారు.

## రహదారి ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకొని పొలాలకు దారి ఇప్పించండి

మాకవరపాలెం డిసెంబర్ 6 ప్రభాతవార్త



పంట పొలాలకు రైతులు వెళ్లేందుకు వీలుగా గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వేసిన రోడ్డును ధ్వంసం పంట పొలాలకు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయిందని రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేశారు. ఈ మేరకుశుక్రవారం మండలంలోని పైడిపాల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఇదే గ్రామానికి చెందిన రెడ్డి లక్ష్మి ఫిర్యాదు చేశారు. పైడిపాల రెవిన్యూ పరిధి సర్వే నెంబరు 659లో తనకు సుమారు రెండు ఎకరాలు భూమి కలదు అన్నారు. అక్కమ్మ చెలకగా పిలిచే భూములకు 2014లో ఉపాధి హామీ పథకంలో రోడ్డు వేయడం జరిగిందన్నారు. అదే మార్గంలో అటువైపుగా ఉండే పంట భూములకు రైతులు రాకపోకలు జరిగేవన్నారు. ఇటీవల కొంతమంది పంట పొలాలకు రైతులు వెళ్లకుండా రోడ్డుకు అడ్డంగా సుమారు 8అడుగులు పొడవునా పెద్ద గోతులు తవ్వారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, రోడ్డును శిధిలం చేసిన వారిపై చర్యలు తీసుకొని పంట పొలాలకు వెళ్లే విధంగా న్యాయం చేయాలని లక్ష్మి ఫిర్యాదులో పేర్కొన్నారు. దరఖాస్తు స్వీకరించిన డిప్యూటీ తాసిల్దార్ సోమశేఖర్ మాట్లాడుతూ దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపి రైతుల రాకపోవడానికి ఇబ్బందులు లేకుండా దారి మార్గం సరిచేస్తామని తెలియజేశారు.

## నేడు మెగా తల్లిదండ్రుల సమావేశం.. ముస్తాబైన పాఠశాలలు

నక్కపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ఒక్కరోజే అన్ని పాఠశాలలో జరిగే మెగా తల్లిదండ్రుల సమావేశానికి సంబంధించి మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలతో పాటు రెసిడెన్షియల్ పాఠశాలలో జూనియర్ కళాశాలలో ఆయా ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు మామిడి తోరణాలు కట్టి పాఠశాలలను ముస్తాబు చేశారు. పాఠశాల ఆవరణలో ప్రత్యేక వేదికలను సిద్ధం చేశారు. ఈ మేరకు మెగా తల్లిదండ్రుల సమావేశము నకు అన్ని ఏర్పాట్లు జరిగాయని ఇన్చార్జి మండల అభివృద్ధి అధికారి వర్మ మండల విద్యాశాఖ అధికారి కే.నరేష్, వి. నూకరాజు పిలుపునిచ్చారు. అన్ని పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు శనివారం తల్లితండ్రుల సమావేశము అన్ని పాఠశాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. అందరూ తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరు అయ్యి పాఠశాలలో విద్యార్థుల ప్రగతిని సమీక్షిస్తారని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో మండల స్థాయి అధికారులు పరిశీలకులుగా నియమించారని చెప్పారు.




## అంబేద్కర్‌కు నివాళులర్పించిన మున్సిపల్ కమిషనర్...

ఎలమంచిలి డిసెంబర్ 6, ప్రభాతవార్త



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రసాద్ రాజు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రసాద్ రాజు మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలి అన్నారు. ఏది యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని తమ జీవిత లక్ష్యాలను సాధించాలన్నారు. మున్సిపల్ వాటర్ వర్క్స్ ఏఈ గణపతి సుబ్బారావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌తో డైరెక్టర్ బోడపాటి

నక్కపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త



విశాఖపట్నంలో పర్యటించిన రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను ఆ కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు గురువారం మర్యాదపూర్వకంగా ఆయనను కలసి ఆయన పాల్గొన్న పౌరసరఫరాల శాఖ సమావేశంలో పాల్గొన్నారు. ఆ శాఖకు సంబంధించిన పలు విషయాలు మంత్రి మనోహర్ దృష్టికి తీసుకెళ్లారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు



నక్కపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన రెవెన్యూ సదస్సులో భాగంగా మండలంలోని తాసిల్దార్ ఆర్.నరసింహమూర్తి ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమైంది ఈ మేరకు తాసిల్దార్ ఆర్. నరసింహ మూర్తి రెవెన్యూ సదస్సు వివరాలను రైతులకు వివరించారు. అనంతరం భూముల ఆన్లైన్‌కి సంబంధించి రేషన్ కార్డులు భూములు సర్వే తదితర వాటికి సంబంధించిన వివిధ పత్రాలను ఆయన స్వీకరించారు తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి మాట్లాడుతూ వివిధ సమస్యల పైన 45 వినతి పత్రాలు అందజేయని పూర్తిస్థాయిలో వాటిని పరిశీలిస్తున్నామని చెప్పారు. చెరువు పూడిక తీత పనులు చేపట్టాలని రైతులు కోరారు.ఉప తాసిల్దార్ అన్నాజీ రావు, వీఆర్వో, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు నాగేంద్ర స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవం...

ఎలమంచిలి డిసెంబర్ 6 ప్రభాతవార్త



పట్టణంలోని నాగేంద్ర స్వామి దేవాలయంలో శని వారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవ కార్యక్రమంకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ వారు తెలియజేశారు. ఉదయం 5 గంటల నుండి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు అర్చనలు స్వామి వారికి పాలాభిషేకం జరుపబడుతున్న దని ఆలయ కమిటీ వారు తెలియజేశారు భక్తులు స్వామిని దర్శించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ వారు తెలియజేశారు. స్వామి వారి సన్నిధిలో ఉదయం 11 గంటల నుండి భారీ అన్న సమురాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు కమిటీ వారు ఏర్పాటు చేశారు.



## అంబేద్కర్‌కు ఘన నివాళులు..

నక్కపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు స్థానిక జూనియర్ కళాశాలలో ఘన నివాళులర్పించారు ప్రిన్సిపాల్ శ్రీదేవి పూలమాలేసి నివాళులర్పించారు. ఆయన భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అప్పారావు, కొప్పిశెట్టి హేమలత ఉన్నారు.

## రైతులు ఆధారాలతో కూడిన అర్జీలు అందజేయాలి

మాకవరపాలెం డిసెంబర్ 6 ప్రభాతవార్త



రైతులకు చెందిన భూముల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరుగుతుందని నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ తెలిపారు. ఈ మేరకుశుక్రవారం మండలంలోని లచ్చన్నపాలెం లో జరిగిన రెవెన్యూ సదస్సుకు ఆర్డీవో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తాసిల్దార్ నూకారపు రామారావు అధ్యక్షతన జరిగిన గ్రామసభకు ఆర్డీవో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సభలో లచ్చన్న పాలెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోతల రాంబాబు మాట్లాడుతూ లచ్చన్నపాలెంలో రైతులకు చెందిన భూసమస్యలు చాలా రోజులుగా పరిష్కారం చెయ్యక రైతులు ఇబ్బంది పడవలసి వస్తుందన్నారు. భూసమస్యలు పరిష్కరించవలసినదిగా గౌరవ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు విన్నవించు కోవడం జరిగింది అన్నారు. అధికారులు దీనిపై స్పందించి భూసమస్యల పరిష్కరించాలని ఆయన కోరారు. దీనిపై స్పందించిన ఆర్డిఓ రమణ మాట్లాడుతూ లచ్చన్నపాలెం భూములు సమస్యలపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాలతో పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ రామారావు మాట్లాడుతూ రైతులు తమ భూములకు చెందిన తమ దగ్గర ఉన్న ఆధారాలతో అర్జీలు చేసుకోవాలని, రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను కంప్యూటర్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. రెవెన్యూ సదస్సులో లచ్చన్నపాలెం గ్రామం నుంచి రైతులు అధిక మొత్తంలో సమస్యలపై అర్జీలు అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సోమశేఖర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు అధిక సంఖ్యలో రైతులుపాల్గొన్నారు.

## నేడు హెూం మంత్రి అనితమ్మ పేటలో పర్యటన

నక్కపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త



రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనితమ్మ పాయకరావుపేట నియోజకవర్గంలో శనివారం పర్యటించనున్నారని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ శుక్రవారం తెలిపారు. శనివారం యస్. రాయవరం గ్రామంలో ఉన్న వెంకటేశ్వరస్వామి దర్శించుకుంటా రని చెప్పారు. అనంతరం యస్ రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే మెగా తల్లిదండ్రుల సమావేశంలో మంత్రి పాల్గొంటారని తెలిపారు. అక్కడ కార్యక్రమం ముగించుకొని మధ్యాహ్నం 12 గంటలకు నక్కపల్లి మండలం గొడ్డిచర్ల గ్రామంలో సుబ్రమణ్య స్వామి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి వేలాదిమందికి ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొంటారని, ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

## భూ సమస్యల పరిష్కరానికే రెవెన్యూ సదస్సులు..



ఎలమంచిలి డిసెంబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రెవెన్యూ సదస్సులో భాగంగా మండలంలోని బయ్యవరం గ్రామంలో తాసిల్దార్ వరహాలు ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వరహాలు మాట్లాడుతూ భూములు ఆన్లైన్కు సంబంధించి రేషన్ కార్డులు భూ సర్వే తదితర వాటికి సంబంధించిన పత్రాలను రైతుల నుండి సేకరించారు. ఈ సదస్సులో మొత్తం 45 వినతి పత్రాలు వచ్చాయని, వాటిని పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ ఐ,రీ సర్వేడిటీ, విఆర్వో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జరుగు ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలి

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 6(ప్రభాతవార్త

నేడు జరుగు తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలని కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ భవాని అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ఆత్మీయ సమావేశానికి ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులు ఈ నెల 7 శనివారం హాజరు కావాలని ఆమె కోరారు. ప్రతి తల్లిదండ్రులు హాజరై సమావేశం విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## సర్వేను వేగవంతం చేయాలి..



డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 6, ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ శాఖ( టీ డబ్ల్యూ డి) రైజ్ (ట్రైబ్) యాప్ ద్వారా గిరిజన కుటుంబాల సమగ్ర సమాచారం సేకరించాలని తద్వారా వారికి అవసరమైన సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందని పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో గిరిజనుల సంక్షేమ పథకాలు పొందేందుకు అన్ని సర్వేలను అందించేందుకు ఉపయోగపడుతుందని ఇంతవరకు అర్హత ఉండి సంక్షేమ పథకాలు పొందని వారిని దీని ద్వారా గుర్తించి అవసరమైతే తోడ్పాటును అందించే పథకాలను అందించే దిశేలా సర్వేలు ఎంత ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ యాప్ ను రాష్ట్రమంతటా అమలు చేయటంలో భాగంగా ముందుగా పాడేరు, కించమండ, పెద్దబయలు పైలెట్ గ్రామాలుగా ఎంపిక చేసి రెండు రోజులు గ్రామ సచివాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది సహకారంతో సర్వే చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుక

అరకులోయ, డిసెంబర్ 6, ప్రభాతవార్త



అరకులోయ మండల కేంద్రంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుక ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆదేశాల మేరకు స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలం జెడ్పీటీసీ శెట్టి రోషిణి, వైసిపి సీనియర్ నాయకులు కమిడి అశోక్ వైఎస్ఆర్సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పాంగి చిన్నారావు, పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ మహనీయుడు అన్ని వర్గాలకు న్యాయం జరగాలని రాజ్యాంగాన్ని నిర్మిస్తే, ఈరోజు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో దానికి భిన్నంగా రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుని ఎత్తి చూపిస్తే అది నేరమన్నట్లు అక్రమ కేసులు పెడుతూ గొంతు నొక్కే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేయటం దుర్మార్గమని అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశ ప్రతీ పౌరుడికి ప్రశ్నించే హక్కు, అడిగే హక్కు ఉందని, ఇది రాజ్యాంగం కల్పించిన గొప్ప అవకాశమని చెప్పారు. కానీ అడిగే హక్కు తప్పుటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలపై, సామాన్య ప్రజలపై అక్రమ కేసులు పెట్టి రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవించాలని, అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు లోకొలు లక్ష్మణ్ కుమార్, మండల ఉప ఎంపీపీ, కిల్లో రామన్న, సర్పంచ్ లు పెట్టెలి సుస్మిత, మాధల ఘటికి, కొర్ర రాధిక, జిల్లా వైఎస్ఆర్సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు గెడ్డం నరసింగరావు, పాంగి విజయ్ కుమార్, చంద్ర శేఖర్, దేవిడ్, కిల్లో రాజమేష్, ముఖి సాంబయ్య, కొర్ర గాసి, బాలరాజు, గరం పూర్ణ, పరశురామ్, నగేష్, విజయ్ కుమార్, కొండలరావు, శివ, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల విద్యపై అవగాహన సదస్సు

అరకులోయ, డిసెంబర్ 6, ప్రభాతవార్త



అరకులోయ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు నేషనల్ జెండర్ క్యాంపెయిన్ నయి చెత్నా కార్యక్రమంలో భాగంగా బాలికల విద్య పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 లో విద్యాహక్కు చట్టం (ఆర్టిఈ ) ప్రకారం విద్యను పొందడం ప్రతి బిడ్డ హక్కుని, బాలిక విద్యపై పెట్టుబడి పెట్టడం వలన సంఘాలు, దేశాలు మరియు ప్రపంచం రూపాంతరం చెందుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ పి ఓ లు డా విజయలక్ష్మి ,ఎం అనిత కుమారి మాట్లాడుతూ బాలికల విద్య ఆర్థిక వృద్ధిని బలోపేతం చేస్తుందని, అసమానతలను తగ్గిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు, అధ్యాపకులు పి సుందరి రాణి, బి లచ్చన్న ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మీకోసంకు 94 అర్జీలు


పాడేరు,డిసెంబర్6, ప్రభాతవార్త



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 94 అర్జీలు అందాయి. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, ఐటిడి ఏపిఓ వి.అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి.ఆర్.ఓ పద్మలత వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అర్జీ పత్రాలను సంబం ధిత శాఖాధి పతులకు అందించి సమస్యలు పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తాగు నీటి సమస్యలు, రహదారులు, అటవీ హక్కు పత్రాలు మంజూరు ఉపాధి అవకాశాలు, గృహ నిర్మాణాలు మంజూరు, నిర్మాణాలు పూర్తి చేసిన ఇళ్లకు బిల్లులు తదితర సమస్యలపై అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. హుకుంపేట మండలం తడిగిరి సర్పంచ్ పి.రంజిత్ కుమార్ ఉక్కుర్భ గ్రామం నుండి పెదిపల్లి గ్రామం వరకు బి.టి. రోడ్డు నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. హుకుంపేట మండలం పట్టం పంచాయతీ శిరస వలస జంక్షన్ నుండి అమరన గిరి గ్రామం వరకు రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కిల్లో బేసు దరఖాస్తును సమర్పించారు. పెదబయలు మండలం కిముడు పల్లి పంచాయతీ మామిడి రోడ్డు పనులు నిలిచిపోయాయని రోడ్డు పనులు ప్రారంభించి నిర్మాణం పూర్తి చేయాలని కె. కామేశ్వరరావు ఫిర్యాదు చేసారు. పాడేరు మండలం బరిసింగి గ్రామం నుండి గొట్టిపల్లి మీదగా దొంబురుకు నిర్మించాలని బరిసింగి గ్రామస్తుడు కె.అప్పారావు రోడ్డు అర్జీపత్రాన్ని అందజేశారు. జి.కె. వీధి మండలం దారకొండ పంచాయతీ ముసలబ వీధి గ్రామస్తులు మాజీ సర్పంచ్ ఎస్. రాంబాబు, బి. సతీష్ దొర, దుంబ్రిగుడ మండలం సొవ్వ గ్రామానికి చెందిన బాబూరిందు ఆర్ ఓ ఎఫ్ పట్టాలు మంజూరు చేయాలని కోరారు. పాడేరు మండలం దొడ్డపుట్టు పంచాయతీ మన్ని పుట్టు గ్రామానికి తాగునీటి పథకం మంజూరు చేయాలని ఎం.కామేశ్వరరావు, ఎస్.కొండబాబు వినతిపత్రం సమర్పించారు. హుకుం పేట మండలం మట్టుజోరు పంచాయతీ కుంతర్లు గ్రామానికి చెందిన పాంగి లక్ష్మి ఇల్లు మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఇ ఇ టి. కొండయ్య పడాల్, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ డి. డేవిడ్ రాజు, కె. వేణు గోపాల్, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, డిపి ఓ బి. లవరాజు, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమ లత, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్.కుమార్, సిపిఓ, ఎస్. ఎస్. ఆర్.కె. పట్నాయక్, పశు సంవర్ధక శాఖ డి. డి. నరసింహులు, ఎస్. ఎం. ఐ డి. ఇ. నాగేశ్వరరావు, ఎల్.డి. ఎం. మాతు నాయుడు, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా సిపిఎం ప్రథమ మహాసభలు విజయవంతం...

పాడేరు,డిసెంబర్6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రథమ మహాసభ డిశంబర్ 4న బహిరంగ సభ, 5న ప్రతినిధుల సభ దిగ్విజయమైన సందర్భంగా పాడేరు సిపిఎం కార్యాల యంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎల్.సుందరరావు, పి.లక్కు, వంతాల దాస్‌తో కలిసి నూతనంగా ఎన్నికైన పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స నిర్వ హించిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధికిప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా పరిపాలన, అభివృద్ధి, సంక్షే మం, గిరిజన హక్కులు, చట్టాలు అమలుపై జిల్లాపరిషత్ సమావేశం పాడేరు కేంద్రంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్యదర్శి ప్రవేశ పట్టిన నివేదికపై 23 మంది మండల, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు చర్చలో పాల్గొన్నారు. మహాసభల్లో 20 అం శాలపై తీర్మానం ప్రవేశ పెట్టగా ప్రతినిధుల సభ ఆమోదించింది. వచ్చే 3 సంవత్సరాల కాలం వరకు ఈ నూతన జిల్లా కమిటీ పని చేస్తుందని, ఎన్నికైన నూతన జిల్లా కమిటీసభ్యుల వివరాలు క్రింద ప్రకటించారు. నూతన జిల్లా కార్యదర్శిగా పి.అప్పలనర్స, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా 7 మంది, 12 మంది జిల్లా కమిటీ సభ్యులు గా ఎన్నుకోబడ్డారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా కిల్లో సురేంద్ర, వి.ఉమామహేశ్వరరావు, డి.గంగ రాజు, బి.సిహెచ్ పడాల్, ఎస్బి పోతురాజు, కె.త్రినాద్.జిల్లా కమిటీ సభ్యులుగా బి.సన్నిబాబు, వి.వి. జయ, ఎస్.హైమావతి, ఎల్.సుందరరావు, కె.రామారావు, కె.బుజ్జిబాబు, ఎస్.సూరిబాబు,వి. మహేష్, కిల్లో మోస్య, పాలికి లక్కు వంతాలదాస్, పి.కుమారి ఎన్నుకున్నారు.

## సారాతో మహిళ అరెస్టు.. రిమాండ్

రాజవొమ్మంగి, డిసెంబరు 6, ప్రభాతవార్త

శుక్రవారం లోదొడ్డి గ్రామంలో సారాను విక్రయిస్తుండగా ఓ మహిళను పట్టుకొని 5 లీటర్ల సారాను స్వాదీనం చేసుకున్నట్లు జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు తెలిపారు. ఆమెను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ. చిన్నబాబు, హెడ్ కానిస్టేబుల్ గోవిందరాజులు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## నేడు పేరెంట్స్, టీచర్స్ మీటింగ్



కొయ్యూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా అన్ని యాజమాన్య పాఠశాలల్లో ఈ నెల 7న నిర్వహిస్తున్న పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌కు మండలంలోని అన్ని పాఠశాలల యాజ మాన్యాలు సర్వం సిద్ధం చేశాయి. ఇప్పటికే పలు పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాఠశాలలను ముస్తాబు చేయడంతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రత్యేక ఆహ్వానాలను అందించారు. తల్లిదండ్రులు విధిగా హాజరై, సామరస్య పూర్వక వాతావరణంలో తమ సమస్యలను విన్నవించాలని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల డౌనూరు హెచ్ఎం ఎస్ ప్రభుదాస్, రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం గోపాల్, అలాగే మండలంలోని అన్ని పాఠశాలల హెచ్ఎంలు కోరుతున్నారు. పాఠశాల ఉపాధ్యాయులను వివిధ కమిటీల్లో భాగస్వాములు చేసి ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేస్తున్నామని మండలంలోని పాఠశాలల హెచ్ఎంలు వేరువేరు ప్రకటనల ద్వారా తెలియజేశారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డా.అంబేద్కర్‌కు ఘన నివాళి

పాడేరు,డిసెంబర్6, ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా శుక్రవారం నిర్వహిం చారు. దీనిలో భాగంగా ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి ఆధ్వర్యంలో కళాశాల సిబ్బంది అంబేద్కర్‌కి పూలమాలతో నివాళులర్పించారు. ప్రిన్సిపల్ చిట్టి అబ్బాయి మాట్లాడుతూ యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు కు అనుగుణంగా నడుచుకోవాలని అయినా రాసిన గ్రంథాలను ప్రతి ఒక్కరూ చదివి అర్థం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆక్యుఏసీ కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి.రమేష్ బాబు, జి.గౌరీ శంకర్రావు వి.శంకర్రావు అచ్యుత్,జయలక్ష్మి, మణికుమార్,సుమిత్ర, కే. నిర్మల, మత్స్యరాజు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతానికి స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వండి..

పాడేరు,డిసెంబర్6, ప్రభాతవార్త



మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్న ఏజెన్సీ పోస్టులకు స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ రామారావు దొర రాష్ట్ర పౌరసరఫ రాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను విజ్ఞప్తి చేశారు. పాడేరు పర్యటనకు విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్‌ను జనసేన నాయకులు వంపురి గంగులయ్య సారథ్యంలో పిఎంఆర్సి క్యాంపు కార్యాలయంలో కలిసిన జేఏసీ బృందం జనరల్ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తే స్థానిక ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, కూటమి ప్రభుత్వ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం డీఎస్సీ నోటిఫికేషన్ కి ముందు ఏజెన్సీ ప్రాంత పోస్టుల భర్తీ విషయంలో ఈ నిర్ణయం తీసుకోవాలని కోరినట్టు తెలిపారు. అలాగే రాష్ట్ర పరిపాలనకు మంత్రివర్గం ఏర్పాటు చేసినట్టే, షెడ్యూల్ ప్రాంతాల పరిపాలనకు టిఎసి ఏర్పాటు చేయవలసి ఉందని, టిఎసి తీర్మానం ద్వారా షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేసి ఆదివాసులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరినట్టు రామారావు దొర తెలిపారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, శాంత కుమారి, జేఏసీ నాయకులు కుర్తాడి తెల్లబాబు లు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.ప్రత్యేక నిధులు కేటాయించాలి..

పాడేరు,డిసెంబర్6,ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా నూతనంగా ఏర్పడి సుమారు 3సంవత్సరాలైన నేటికి ప్రభుత్వ కార్యాలయాలు ఎక్కడున్నాయో ప్రజలుకు తెలియని దుస్థితి ఏర్పడిందని సిపిఎం జిల్లాకార్యదర్శి పీ.అప్పాలనర్స పేర్కొన్నారు. జిల్లా పరిపాలన వ్యవస్థ బలోపేతానికి ప్రత్యేకమైన చర్యలు ప్రభుత్వం చేపట్టాలి. జిల్లసమగ్రాభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రూ.10 వేల కోట్ల రూపాయలు ప్రత్యేక నిధులు కేటాయించాలని సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా ప్రథమ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.మారుమూల ఆదివాసీ గ్రామాల్లో నేటికి దర్శనలిస్తున్న డోలీమోతలు నివారణకు రహదారి, రవాణా, కమ్యూనికేషన్ వ్యవస్థలుమెరుగుపచ్చాలన్నారు. స్థానిక ఆదివాసీ యువతకు చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుచేసి ఉద్యోగ, ఉపాధి కల్పించాలి. జి.ఓ నెం.3 రద్దుకావడంతో నిరుద్యోగుల తీవ్రంగా పెరిగింది. షెడ్యూల్డ్ ఏరియా స్థానిక ఆదివాసీ ఉద్యోగ రిజర్వేషన్ కల్పించాలని, ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్జారీచేయాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అదివాసీ మాతృభాష వాలంటీర్లకు ఉద్యోగభద్రత కల్పించాలన్నారు.కాఫీ రైతుల బకాయి సొమ్ము రూ.62 కోట్లు, పార్చ్మెంట్ కాఫీ కేజీ రూ.500లు, చెర్రీ కేజీ రూ.300లు, కాఫీ పళ్లు కేజీ 100లుకేటాయించాలని, పివిటిజీ గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, అర్హులైన ఆదివాసీలకురూ.5లక్షల రూపాయలతో ఇళ్లు నిర్మించాలని, పీసా కమిటీ, అటవీ హక్కుల కమిటీలకు ఎన్నికలు నిర్వహించి ఆదివాసీ గ్రామసభలకుఅధికారం కల్పించాలని, అనంతగిరి నాన్ షెడ్యూల్డ్ ఏరియాను 5వ షెడ్యూల్డ్ ఏరియాలో చేర్చాలని, ఆదివాసీ చట్టాలకు వ్యతిరేకంగాఅనుమతించిన హైడ్రో పవర్ ప్రాజెక్టు రద్దు చేయాలని, అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించి సంతల్లో మోసాలు అరికట్టాలని, 1/70చట్టాన్ని పకడ్బందిగా అమలుచేసి ఎస్టీఆర్ కేసులు నమోదు చేయాలని, 200 రోజులు ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. కార్మికులకుకనీస వేతనం కల్పించి రెగ్యులర్ చేయాలని, పోలవరం నిర్వాసితులకు పునరావాసం, పరిహారం ఇవ్వాలని, మహిళలపై జరుగుతున్న హింస అరికట్టాలి. మద్యం, మత్తు నివారించాలి. మహిళలకు రక్షణ కల్పించాలి. జీడి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ఉపాధి హామీ పథకాన్నిఅనుసంధానం చేయాలని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం జాతీయ రహదారి బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని, అటవీహక్కులచట్టాన్ని పటిష్టంగా అమలు చేసి పోడు పట్టాలివ్వాలని, అరకు, చింతపల్లి, ముంచంగిపుట్టు ఆసుపత్రులను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులుగా అభివృద్ధి చేయాలని, రాష్ట్ర ట్రైబల్ యూనివర్శిటీ, హార్టికల్చర్ యూనివర్శిటీ, ఇంజనీరింగ్, బిఇడి కళాశాలు ఏర్పాటు చేయాలని, పాడేరుజనరల్ ఆసుపత్రిని కనీస సౌకర్యాలు కల్పించాలని, మండల కేంద్రాల్లో ఐటిడిఏ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి తక్కువ ధరకే ఆదివాసీ యువతకుఇవ్వాలని, గంజాయి నివారణకు ప్రత్యామ్నాయ ఉపాధి, ఉద్యోగం, అభివృద్ధి ప్రణాళిక అమలు చేయాలని మహాసభల్లో ప్రవేశ పెట్టినతీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఎల్.సుందరరావు, పి. లక్కు, వంతాలదాస్ తదితరులు పాల్గొన్నారు.

## బావి సత్యనారాయణకు తెలుగుదేశం నాయకుల పరామర్శ

వి.ఆర్.పురం, డిశంబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని రాజుపేటకాలని గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, బావి.సత్యనారాయణ ను శుక్రవారం మండల తెలుగుదేశం నాయకులు పరామర్శిం చారు. సత్యనారాయణ కు ఇటీవల గుండెకు శాస్త్ర చికిత్స జరిగింది. శాస్త్ర చికిత్స అనంతరం సత్యనారాయణ స్వగ్రామంలోని తన ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న నాయకులు బాధితుడి ఇంటికి వెళ్ళి పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు వారు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ముత్యాల రామారావు, బీరక సూర్యప్రకాశరావు, బొర్రా దుర్గారావు, ఐటిడిపి కన్వీనర్ ముత్యాల సిద్దు, ముత్యాల శేఖర్, శంకర్, బిజెపి నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రాంతంలో తిరుపతి దేవస్థానం ఏర్పాటు చేయాలి..

పాడేరు,డిసెంబర్6, ప్రభాతవార్త



గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం వెళ్లి శ్రీ వెంకటేశ్వరుని దర్శించుకుని స్వామి వారి ఆశీర్వాదం తీసుకొన్నారు. అంతక ముందు దేవస్థాన అదనపు ఈ.ఓ వెంకయ్య చౌదరితో కలిసి తిరుపతిలో అరకు కాఫి ప్రమోట్ చేసే విదంగా సహకరించాలని జీసీసీ కాఫీతో పాటు జీసీసీ స్టాల్స్ ఏర్పాటు చేయాలనీ జీసీసీ అభివృద్ధి కీ సహకరించాలని గిరిజనులకు ఎంప్లాయిమెంట్ తిరుమలలో ఇచ్చే విధంగా చూడాలని పాడేరు ప్రాంతంలో తిరుమల దేవస్థానం నిర్మాణం జరిగేలా అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో కళ్యాణ మండపాలు ఎర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారని అనుమతి వచ్చే విధంగా చూడాలని అదనపు ఈ.ఓ.ను రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరారు దీనికి అదనపు ఈ ఓ స్పందిస్తూ తప్పకుండా మీరు ఇచ్చే వినతులను పరిశీలించి చూస్తామని సానుకూలంగా అదనపు ఈ ఓ వెంకయ్య చౌదరి స్పందిస్తూ హామీ ఇచ్చారు. జీసీసీ చైర్మన్ శ్రావణ్ కుమార్ వెంట టీడీపీ రాష్ట్ర ఎస్ టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు బాకూరు సర్పంచ్ వెంకటరమణారాజు, దారేలా సర్పంచ్ పాంగిపాండు రంగస్వామి, అనిల్, ఎస్వి శ్రీనివాస్ చౌదరి, నాగ భూషణ్, ఐసిసి క్రికెట్ కోచ్ మోహన్ సుందర్ తదితరులు ఉన్నారు.

## మండలపరిషత్ విస్తరణాధికారిగా పద్మజ



రంపచోడవరం డిసెంబర్ 6 ప్రభాతవార్త

రంపచోడవరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం విస్తరణ అధికారినిగా కె.యు.ఆర్.ఎల్.పద్మజ బాధ్యతలు స్వీకరించారు. ఈమె అనపర్తి మండలం నుండి రంపచోడవరం బదిలీపై వచ్చారు.




## కస్తుర్బాలో రక్త పరీక్షలు

డుంబ్రిగుడ,రూరల్, డిశంబర్ 6ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కస్తుర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో వైద్య సిబ్బంది విద్యార్థినిలకు రక్త పరీక్షలను నిర్వహించారు. వైద్యాధికారి రాంబాబు నేతృత్వాన విద్యార్థినిలకు ప్రత్యేక వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. రక్తహీనత పరీక్షలను నిర్వహించిన ఆయన పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని ఆయన సూచించారు. పరిసరాలతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యకరంగా ఉండవచ్చని ఆయన తెలిపారు. ఎంఎలెచ్పి శీరిష, ఆరోగ్య సహాయకుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.



## పాడిలో సభ్యత్వ నమోదు

డుంబ్రిగుడ డిశంబర్ 6ప్రభాతవార్త

మండలంలోని కితలంగి పంచాయతీ పాడి గ్రామంలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఆ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గొల్లోరి ప్రసాద్ ఇంటింటికెళ్లి గిరిజన కుటుంబాలకు చెంతకెళ్లి సభ్యత్వ నమోదును చేయించారు. పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పార్టీ కట్టుబడి పని చేస్తోందన్నారు. పార్టీకి వెన్నంటి ఉండే కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారంతో సభ్యత్వం పొందిన కార్యకర్తలకు బీమా సౌకర్యాన్ని కల్పించి అభయమిచ్చారని ఆయన పేర్కొన్నారు గ్రామ కమిటీ అధ్యక్షుడు పోతురాజు, మాజీ ఉప సర్పంచి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్ ఘన సత్కారం

పాడేరు,డిసెంబర్6, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాడేరులో పర్యటించిన సందర్భంగా మంత్రి నాదెండ్ల మర్యాద పూర్వకంగా కలిసి జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా ఉపాధ్యక్షురాలు కిట్లంగి పద్మా, పాడేరు జనసేన అధికార ప్రతినిధి బొంకుల దివ్యలత తదితరులు కలిసి పూల బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## 10న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కొయ్యూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త



ఈనెల 10న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఎస్.కె.వి.ప్రసాద్ ఒక ప్రకటనల ద్వారా తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు బడుగు రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సర్వసభ్య సమావేశానికి మండలం లోని అందరూ ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు విధిగా పాల్గొనాలని ఎంపీడీవో కోరారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

చింతపల్లి డిసెంబర్ 6, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని స్థానిక మండల కార్యాలయంలో జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, మండలా అభివృద్ధి అధికారి యుఎస్ వి శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, అంబేద్కర్ త్యాగాల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న స్థితి అని కొనియాడారు ఆ మహనీయుని ఆశయాలు త్యాగాలు మరవరానివి అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలకు కట్టుబడాలని ఆయన ఆశించిన స్థాయిలో అందరూ ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా వారు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీవో, కో ఆప్షన్ సభ్యులు నాజరవల్లి సచివాలయ సిబ్బంది మండల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల శాఖ మంత్రి దృష్టికి సంకాడ పంచాయితీ సమస్యలు

గూడెంకొత్తవీధి డిసెంబర్ 6 ప్రభాతవార్త



మండలంలో పెదవలస పంచాయితీ పరిధిలో సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని పెదవలసి సర్పంచ్ కృష్ణవంశీ కోరారు.శుక్రవారం పాడేరు విచ్చేసిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి పంచాయితీ సమస్య లపై వివరించారు. పంచాయితీ పరిధిలో పలు గ్రామాలలో త్రాగునీటి సమస్యలు,సీసీ రోడ్డు నిర్మాణాలు, చిన జడుమూరు గ్రామంలో మినీ అంగన్వాడి, పాఠశాల, కమ్యూనిటీ భవన నిర్మాణాలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వ హాయంలోనైనా గ్రామాల అభివృద్ధి సాధ్యపడేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఊలం ఈశ్వర్,దేశగిరి గోవింద్ ,బాబురావు,సంజీవ్ పాల్గొన్నారు.

## చింతపల్లి మండలానికి 15 బోర్లు మంజూరు..

చింతపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



మండలంలోని కొమ్మంగి పంచాయతీ రౌ రింతాడ రోడ్డు వీధిలో జిల్లా పరిషత్ నిధులతో మంచినీటి బోరును జడ్పిటిసి పోతురాజు బాలయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మంచినీటి ఎద్దడి ఎక్కువగా ఉందని జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి జల్లేపల్లి సుభద్రమ్మ దృష్టికి సర్పంచులు ఎంపిటీసీలు తీసుకెళ్లగా జడ్పీ చైర్పర్సన్ స్పందించి చింతపల్లి మండలానికి గాను 15 బోర్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ బోర్లన్ని 10 ,15 రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పారు. బోర్లు వేయడం పూర్తి అయిన తర్వాత మండలంలో కొంతైనా మంచినీటి ఎద్దడి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అడిగిన వెంటనే బోర్లను మంజూరు చేసిన జడ్పి చైర్ పర్సన్ సుభద్రమ్మకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాంగి లక్ష్మి, వైస్ సర్పంచ్ లక్కీ సత్యనారాయణ, మాజీ వైస్ చైర్మన్ వార్డు సభ్యులు మరియమ్మ గ్రామ పెద్దలు పాంగి గణబాబు చిలకమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు సర్వలోక రక్షకుడు..

రాజవొమ్మంగి, డిసెంబరు 6, ప్రభాతవార్త



యేసుక్రీస్తు సర్వలోక రక్షకుడని రాజవొమ్మంగి ఓదార్పు మందిర నిర్వాహకులు కె. యెహెూ షువా, సృజన కుమారిలు అన్నారు. రాజవొమ్మంగి ఓదార్పు మందిర 12వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా యెహెూ షువా దంపతులు, డా.బొల్లం వెంకటరమణలు సంయుక్తంగా కేక్‌ను కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈసందర్భంగా పోస్టర్స్ దానియేలు, డేవిడ్ రాజు, జాషువా, సాల్మన్ రాజు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. 50 మందికి నూతన వస్త్రాలను యెహెూషువా, సృజన కుమారి దంపతులు పంపిణీ చేసారు. అనంతరం ఆత్మీయ విందు జరిగింది. సంఘస్తులు, అభిమానులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## జిల్లాలో రెండు గ్రామ పంచాయతీలకు జాతీయ పంచాయతీ అవార్డులు

అనకాపల్లి, డిశంబరు 6, ప్రభాతవార్త

జిల్లా నుండి రెండు గ్రామ పంచాయతీలు జాతీయ పంచాయతీ అవార్డులు (దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ శతత్ వికాస్ పురస్కారం- 2024) సాధించినట్లు జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. డిశంబరు 11వ తేదీన న్యూడిల్లీలో జరిగే జాతీయ గ్రామపంచాయతీ అవార్డులు ప్రధానం కార్యక్రమంలో అవార్డులు అందజేస్తారన్నారు. జిల్లా నుండి నాలుగు గ్రామ పంచాయతీలు నక్కపల్లి మండలం దోనివాని లక్ష్మీపురం, న్యాయంపూడి గ్రామ పంచాయతీ, అనకాపల్లి మండలం నుండి తగరంపూడి, తుమ్మపాల గ్రామ పంచాయతీ రాష్ట్ర స్థాయికి ఎంపికకాగా, అందులో రెండు గ్రామ పంచాయతీలు జాతీయ పురస్కారానికి ఎంపిక అయినట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వం తొమ్మిది అంశాలను ప్రామాణికంగా తీసుకొని అవార్డులు ప్రకటించగా నక్కపల్లి మండలం న్యాయంపూడి గ్రామ పంచాయతీ నీటి సరఫరా విభాగం లోను, అనకాపల్లి మండలం తగరంపూడి గ్రామ పంచాయతీ పచ్చదనం, పరిశుభ్రత విభాగంలోను అవార్డులు సాధించినట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. అవార్డు గెలుచుకున్న పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయలు నగదు పురస్కారం అందిస్తుందని, ఆ నిధులతో గ్రామంలో మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నాలుగు గ్రామ పంచాయతీలు జాతీయ అవార్డులు సాధించగా అందులో రెండు అనకాపల్లి జిల్లా నుండే సాధించడం గర్వించ దగ్గవిషయమని తెలిపారు. ఒకే జిల్లాలో రెండు జాతీయ గ్రామపంచాయతీ అవార్డులు సాధించడం చాలా గొప్ప విషయని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి, అవార్డుల సాధనకు విశేష కృషి చేసిన సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో పనిచేసి మరిన్ని అవార్డులను సాధించాలని, పథకాల అమలులో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టరు తెలిపారు.

## ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి

ఎలమంచిలి, డిసెంబర్ 6, ప్రభాతవార్త



పట్టణములోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బోదుపు గోవింద ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అని, అంబేద్కర్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకువెళ్లాలని, ఎన్నో కులాలు మతాలు ఉన్న మన భారతదేశాన్ని కుల, మత, వర్ణ, వర్గ విచక్షణ లేకుండా ప్రతి మనిషికి ఒకే విలువలనుస్తూ విశాల భారతదేశాన్ని సమూలంగా ఏకతాటిపై నిలిపే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించిన మనకు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ కొండలరావు,మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, ఎంపీటీసీలు వార్డు కౌన్సిలర్లు సుంకర నాగేశ్వరరావు, రాపేటి సంతోష్, వైసీపీ నాయకులు కొల్లి త్రినాధ్, మర్రి రాజు, కొంప అప్పారావు, చంటి, నర్సింగరావు, బొద్దేటి లక్ష్మణ్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పాఠశాల తల్లిదండ్రుల సమావేశం..ఏర్పాట్లు పూర్తి

చోడవరం, డిసెంబరు 6, ప్రభాతవార్త:



రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం తల్లిదండ్రులు విద్యార్థులు పూర్వ విద్యార్థులతో సమావేశం నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా చోడవరంలో గల 61 పాఠశాలల్లో నిర్వహించుటకు ఏర్పాట్లు చేసినట్టు ఎంఈఓ సింహాచలం ఏర్పాట్లు పరిశీలించేందుకు మండల స్థాయి అధికారుల బృందంను ఏర్పాటు చేశారన్నారు. ఈ బృందంలో తహశీల్దార్ యల్.రామారావు,మండల అభివృద్ధి అధికారి పి.వి.జె.ఆంజనేయులు,మండల విస్తరణాధికారి ఒ.మహేష్,మండల విద్యాశాఖాధికారి కె.సింహచలం,డి.నాగ కార్తీక్,బి.జోగారావు సబ్ ఇన్స్పెక్టర్లు మండలంలో గల అన్ని పాఠశాలలను పరిశీలించి నిర్వహణకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలకు 300మంది ఉపాధ్యాయులు,5320 మంది ప్రజాప్రతినిధులు,పూర్వ విద్యార్థులు, డోనర్స్ హాజరగుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం నిర్వహించు ఈ సమావశాలకు ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలకు 18మంది మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా హాజరవుతున్నారన్నారు ప్రాధమిక పాఠశాలలకు పంచాయతీ సెక్రటరీ లు ప్రత్యేక అధికారులుగా హాజరవుతున్నారని చెప్పారు. తల్లిదండ్రులు అందరూ హాజరై విజయవంతం చేయాలని మండల స్థాయి అధికారులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కోరుచున్నారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్‌కు 270.61 కోట్లు బడ్జెట్ కేటాయింపు శుభసూచకం

చోడవరం,డిసెంబర్ 6, ప్రభాతవార్త:



రాష్ట్ర బడ్జెట్లో ఏ.పీ బ్రాహ్మణ కార్పొరేషన్ కు 270.61 కోట్లు కేటాయించడం శుభ సూచకమని,ఎంతో హర్షనీయమని ఉమ్మడి ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ సమన్వయకర్త కొమ్మనమంచి నరసింహమూర్తి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ టిడిపి విడుదల చేసిన బడ్జెట్ పట్ల బ్రాహ్మణులు దరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. టిడిపి హయాంలో సీ.ఎం చంద్ర బాబు బ్రాహ్మణుల అభ్యున్నతికి, ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా 2014లో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. 2014 నుంచి 2019 వరకు ఏ.పీ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా వివిధ పథకాల రూపంలో బ్రాహ్మణులకు చేయూతనందించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందని అన్నారు. కానీ ఐదు సంవత్సరాల కాలంలో వైకాపా అధికా రంలోకి వచ్చి బ్రాహ్మణ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిందని, వైకాపా ప్రభుత్వంలో ఒక్క పథకం కూడా కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణులకు అందలేదని దుయ్యబట్టారు.కానీ కొందరు బ్రాహ్మణ వైకాపా నేతలు వైకాపా నుంచి నిధులు ఇచ్చామని డ్రామాలు ఆడి మాజీ సీఎం జగన్ ఫోటోలు కు పాలాభిషేకం చేసి బ్రాహ్మణులను మోసం చేశారన్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణ కార్పొరేషన్ను పునరుద్ధరించి,బడ్జెట్లో 270.61 కోట్లు కేటాయించడం తెలుగుదేశం పార్టీకి, సీఎం చంద్ర బాబుకు బ్రాహ్మణుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గత బడ్జెట్లో వైకాపా పాలనలో బ్రాహ్మణు లకు మేలు జరగకపోగా బ్రాహ్మణ అర్చక పురోహితులపై దౌర్జన్యాలు, అవమానాలు పెరిగాయన్నారు. బడ్జెట్లో అత్యధిక శాతం బ్రాహ్మణ కార్పొరేషన్కు సంక్షేమానికి కేటాయించడం పట్ల సీఎం చంద్రబాబు నాయుడు బ్రాహ్మణుల పట్ల చూపిన ఆదరణకు రాష్ట్రంలో ఉన్న బ్రాహ్మణులు అందరము రుణపడి ఉంటామని చెబుతూ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## వైద్యాధికారులు సకాలంలో విధులకు హాజరు కావాలి

రంపచోడవరం. డిసెంబర్ 6, ప్రభాతవార్త

ఏజెన్సీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులు సకాలంలో విధులకు హాజరుకావాలని లేనియెడల శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. శుక్రవారం వెలగపల్లి గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పర్యటించి పరిశీలించడం జరిగింది. ముందుగా ఈఆసుపత్రిలో ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వైద్యాధికారి విధులకు సకాలంలో హాజరు కాలేనందున ముందుగా నోటీసు జారీ చేయాలని రంపచోడవరం ఏడిఎం, హెచ్ఓ ను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఏజెన్సీలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యాధికారులు సిబ్బంది ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా ఎప్పటికప్పుడు సకాలంలో విధులకు హాజరుకావాలని లేనియెడల శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి పేర్కొన్నారు. ఏజెన్సీలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వివిధ రకాలైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో పెట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.


## బ్యాంకు ఖాతాదారులు జరభద్రం..

చింతూరు/ మోతుగూడెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

చింతూరు మండలం మోతుగూడెం గ్రామంలో సైబర్ మోసం చోటు చేసుకుంది. యూనియన్ బ్యాంకు ఖాతాదారు అకౌంట్ నుంచి 1,48,000 మటాష్ అయ్యాయి. దాంతో బాధితుడు లబోదిబోమంటూ బ్యాంకు మేనేజర్కు ఫిర్యాదు చేశారు. సైబర్ మోసం జరిగినట్టు బ్యాంకు అధికారులు గుర్తించి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన చింతూరు మండలం మోతుగూడెంలో గురువారం చోటుచేసుకుంది. బ్యాంకు ఖాతాదారులు జరభద్రంగా ఉండాలని బ్యాంక్ అధికారులు తెలియజేస్తున్నారు. వాట్సాప్ లో వచ్చే మెసేజ్ లపై అప్రమత్తంగా ఉండాలని ఏ మెసేజ్ పడితే ఆ మెసేజ్ ఓపెన్ చేస్తే, సైబర్ నేరగాళ్లు ఖాతాలోని డబ్బులు కాజేసే ప్రమాదం ఉందని ఖాతాదారులు జర భద్రంగా ఉండాలని సూచిస్తున్నారు. చింతూరు మండలం మోతుగూడెం గ్రామంలో పప్పు చిరంజీవి అనే వ్యక్తికి ఫోన్లో నాలుగు వాట్సప్ గ్రూపులో యూనియన్ బ్యాంక్ ఏపికే లింక్ మెసేజ్ పదేపదే వస్తుండడంతో.. యూనియన్ బ్యాంక్ నుండి మెసేజ్ ఏదో వచ్చిందని లింక్ పై క్లిక్ చేయగానే నిమిషాల వ్యవధిలో 1,48,000 అతని వ్యక్తిగత ఖాతా నుండి మాయమయ్యాయి. దీంతో సదరు బాధితుడు బ్యాంకు మేనేజర్ ని సంప్రదించగా సైబర్ మోసం జరిగిందని గుర్తించారు. ఖాతాదారులు సైబర్ మోసగాళ్ల వలలో పడకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

## వృత్తి విద్యా కోర్సులను బాలికలు సద్వినియోగం చేసుకోవాలి..

చింతపల్లి డిసెంబర్ 6, ప్రభాతవార్త



వృత్తి విద్యా కోర్సులు చేయడం వల్ల ఉపాధి అవకాశాలు అధి పుష్కలంగా ఉంటాయని బాలిక విద్యాభివృద్ధి అధికారి సూర్యకుమారి అన్నారు. మండలంలోని లాజంగి కెజిబివి బాలికల ఆశ్రమ విద్యాలయ ఎస్ ఓ సుమ మాధురి ఆధ్వర్యంలో లాజంగి కస్తూర్బా విద్యాలయంలో బాలికలకు వృత్తివిద్యా కోర్సులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సూర్య కుమారి మాట్లాడుతూ ఒకేషనల్ బిటీ -ఐటీఈఎస్ ఎం.సిలమను ఈ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడానికి ఉపాధ్యాయురాలిగా నియమించినట్లు తెలిపారు. ఈ కోర్సులు నేర్చుకోవడం ద్వారా జీవితంలో త్వరగా స్థిరపడవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో సహచర ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఎప్పటికీ ఆదర్శప్రాయుడు..



రాజవొమ్మంగి, డిసెంబరు 6, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ఎప్పటికీ ఆదర్శప్రాయుడని యం.ఆర్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు మోర్త బుజ్జి అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68 వ వర్ధంతి కార్యక్రమం రాజవొమ్మంగి మండల కేంద్రంలో యం.ఆర్.పి.ఎస్ మండల కన్వీనర్ పెద్దాడ నూకరాజు అధ్యక్షతన నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా యం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు మోర్త బుజ్జి, లబ్బర్తి ఎంపీటీసీగొల్లపూడి పెద్దిరాజు, నూకరాజులు పూలమాలలను వేశారు.యంపీటీసీ పెద్దిరాజు మాట్లాడుతూ మహనీయుడు అంబేద్కర్ అన్ని వర్గాల అభ్యున్నతిని కోరుతూ రూపొందించిన రాజ్యాంగం నేటికీ అమలు అవుతుందని అన్నారు. అనంతరం నివాళులను అర్పించారు. జిల్లా అధ్యక్షు లు మోర్త బుజ్జి,లబ్బర్తి యంపీటీసీ గొల్లపూడి పెద్దిరాజు, మండల కన్వీనర్ పెద్దాడ నూకరాజు, జిల్లా అధ్యక్షులు మోర్త బుజ్జి, యం.ఆర్.పి.ఎస్ సభ్యులు గుండేపల్లి జీవరత్నం, పెదపూడి ఆనందరావు, పెదపూడి సత్తిబాబు, కామరాజు, పిల్లి కిరణ్, సాగర్, భారీఎత్తున యం.ఆర్.పి.ఎస్ అభిమానులు, యువకులు పాల్గొన్నారు.

## సచివాలయం సందర్శించిన ఎం.పీ.డీ.వో.శ్రీనివాస్.

చింతపల్లి డిసెంబర్ 6, ప్రభాతవార్త



ప్రభుత్వం తలపెట్టిన హౌస్ హోల్డ్ సర్వేతో పాటు ఎన్సీపీ సీ.ఐ వేగవంతం చేయాలని చింతపల్లి ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని చౌడేపల్లి 1, చౌడుపల్లి 2 గ్రామ సచివాలయాలను సందర్శించడం జరిగిందన్నారు. ఎన్సీపీఐ హౌస్ హోల్డ్ జియో టాకింగ్ తో పాటు స్వర్ణ పంచాయితీ అసెస్మెంట్ ఎంట్రీ సర్వీసులను వేగవంతంగా పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింతూరులో ఘనంగా బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి



చింతూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని చింతూరులో ఘనంగా నిర్వహించారు. చింతూరు ఐటిడిఏ కార్యాలయంలో, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నిలవాలి అర్పించారు. చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి ఆయన సేవలను కొనియాడారు, చింతూరు ప్రధాన సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ స్వాధీనం కోసం కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. చింతూరు ఐ టి డి ఏ లో ఏవో రాజ్ కుమార్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రధాన చార్యులు రత్న మాణిక్యంతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కృపా కుమార్,లాడే శ్రీనివాసరావు,సోడే మధుసుధన్, డాక్టర్ సాగర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జేకేసిటి క్రీడ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

చింతూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త



జే.కే. సి.టి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డిసెంబర్ 12వ తేదీ నుండి మూడు రాష్ట్రాల క్రీడా సంబరాలను నిర్వహిస్తున్నట్లు జమాల్ ఖాన్ ప్రకటించారు. ట్రస్ట్ చైర్మన్ శుక్రవారం క్రీడా సంబరాలు పోస్టర్ను ఆవిష్కరించారు. క్రికెట్. ఫుట్బాల్. వాలీబాల్, విలువిద్య, సంస్కృతిక కార్యక్రమాలు,డాన్స్ బేబీ డాన్స్, సూపర్ సింగర్స్ వంటివి నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ ఈ సందర్భంగా తెలియజేశారు. నేటి సమాజంలో యువత గంజాయి, గుట్కా వంటి చెడు అలవాట్ల నుండి కాపాడేందుకే ఇటువంటి క్రీడలు నిర్వహించడం జరుగుతుందని యువతలో ఆరోగ్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు క్రీడలు దోహదపడతాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఉత్సాహవంతులైన క్రీడాకారులు ఈ సంబరాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## నేడు మెగాపేరెంట్స్ సమావేశానికి ఎన్నికల కోడ్ పాటించాలి..

రాజవొమ్మంగి, డిసెంబరు 6, ప్రభాతవార్త



శనివారం నిర్వహించేమెగా పేరెంట్స్ సమావేశాన్ని ఒక పండుగలా నిర్వహిస్తూ ఎన్నికల కోడ్ ను తప్పకుండా పాటించాలని రాజవొమ్మంగి ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ బాలికొన్నత, బాలురు ఆశ్రమోన్నత పాఠశాల, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ రేపు మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా ప్రజాప్రతినిధులు, రాజకీయపార్టీల నేతలను హాజరు కాకుండా నిబంధనలను పాటించాలన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం వరకూ నిర్వహించాల్సిన కార్యక్రమ షెడ్యూల్‌ను కొనసాగించాలన్నారు. ఈకార్యక్రమంలో హెచ్.యం.లు దినకర్, నాగసుశీల, గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకుందాం

అరకులోయ, డిసెంబర్ 6, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకుని, ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని అరకులోయ మాలమహానాడు సంఘం నాయకులు రత్నరాజు, పైడిరాజు, లెనిన్ రాజు, చంద్ర శేఖర్ ప్రసాద్ లు అన్నారు. శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను వారు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అడుగుజాడల్లో విద్యార్థులు నడుచుకోవాలని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘం ప్రతినిధులు లక్ష్మణ్, రమేష్, కిరణ్, ఎం శ్రీను, బాబి, మోజెస్ పాల్గొన్నారు.

## జి.ఓ.3 స్థానంలో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేసి స్పెషల్ డి.ఎస్సీ ఇవ్వాలి

పాడేరు,డిసెంబర్6, ప్రభాతవార్త



పాడేరు పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఆహారం, పౌరసరఫరా ల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ని కలిసి మెగాడీఎస్సి ప్రకటించ డానికి ముందు జి.ఓ.3 స్థానంలో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆ చట్టం చేసిన తరువాత ఏజెన్సీ ప్రాంతానికి స్పెషల్ డిఎస్సీ ప్రకటించాలని, గురుకుల పాఠశాలల్లో ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న ఆదివాసీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్టు ఉద్యో గులుగా మార్పు చేయాలని, ట్రైబల్ ఎడ్వైజరీ కౌన్సిల్ (టిఎసి) సమావేశంను తక్షణమే జరిగేలా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను తమ ద్వారా కోరుతున్నామని వినతిపత్రం అందజేసినట్లు గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి పేర్కొన్నారు. షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయకుండా డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చినట్టయితే ఆదివాసీ లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇలా అన్యాయం జరగకుండా చూడాలని మంత్రి నాదెండ్లను కోరామన్నారు. ప్రభుత్వం జీవో.3 స్థానంలో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేసి ఆదివా సులకు న్యాయం చేసి సీఎం చంద్రబాబునాయుడు ఆదివాసీలకు ఇచ్చిన ఎన్నికల హామీని నిలబెట్టుకోవాల న్నారు. మంత్రిని కల్సిన వారిలో గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బీముని రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సాగెని కేశవరావు, బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సలీం, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు మాసాడఈశ్వరరావు, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు బుడిదె మాధవ్ పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఘన స్వాగతం



పాడేరు,డిసెంబర్6, ప్రభాతవార్త

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రిగా మొదట సారిగా పాడేరులో పర్యటించిన మంత్రి నాదెండ్ల మనోహర్‌కు పాడేరు - అరకు జన సేన పార్టీ ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య అధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ముందుగా పాడేరు ఘాట్‌లో ఉన్న శ్రీ మొద కొండమ్మ అమ్మవారి పాదాల వద్ద గంగులయ్య జనసేనా పార్టీ శ్రేణులు, కూటమికి చెందిన టిడిపి,బిజెపి నేతలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. పూల బొకెలను అందజేసి పూల దండలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మినుములూరులో పర్యటించగా మహిళలు పూలదండలు వేసి హారతులు పట్టి ఘనంగా గిరిజన సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు.అక్కడ నుంచి పాడేరు జిల్లా కేంద్రంలో పార్టీ ఇంచార్జి డా.గంగులయ్య విజ్ఞప్తితో పార్టీ కార్యాలయానికి వచ్చిన మంత్రికి జనసేన పార్టీ వీర మహిళలు పూల మాలలు వేసి తిలకం దిద్ది, గిరిజన సంప్రదాయ పద్ధతిలో మంత్రి కాలు కడిగి హారతులు పట్టి పులను జల్లుతూ పార్టీ కార్యాలయంలో తీసుకు వెళ్ళారు.మంత్రి నాదెండ్ల కు పాడేరు ఘన స్వాగతం పార్టీ ఇంచార్జి డా.గంగులయ్య ఆద్వర్యంలో జరిగింది.

## 'అక్రమ'మార్గంకన్నా... అడుక్కుతినడం మిన్న..!



కొయ్యూరు డిసెంబర్ 6, ప్రభాతవార్త

అక్రమమార్గంలో వెళ్లే కన్నా, అడుక్కుతినడం ఎంతో మిన్న 'అని, విశ్వాసానికే కాదు, నీతికి కూడా తాము కట్టుబడి ఉంటామని ఆ శునకాలు చెప్పకనే చెప్పిన అరుదైన దృశ్యం మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో చోటు చేసుకుంది. లోకజ్ఞానం గల మనుషులే, స్వార్థంతో అక్రమ మార్గాలు ఎంచుకొని, దౌర్జన్యాలకు తెగబడు తూ, అవినీతిమయమవుతుంటే, ఆ శునకాలు మాత్రం అక్రమ మార్గంలో వెళ్లడం తప్పు, కష్టపడే వీలులేకపోతే కనీసం అడుక్కు తినడం ఎంతో మంచిది అని భావించాయో? ఏమో? తెలియదు గానీ, మండలంలోని రాజేంద్రపాలెంలోని ఓ చికెన్ దుకాణంలో తమ నోటికి అందేలా సిద్ధం చేసిన కోళ్లు ఉన్నప్పటికీ, వాటి జోలికి వెళ్లకుండా, ఆ చికెన్ దుకాణ యజమాని విసిరేసిన వృధా మాంసం ముక్కల కోసమే ఎదురుచూస్తూ నిల్చోవడం, యజమాని విసిరేసిన వృధా ముక్కలను మాత్రమే తింటుండడం' ఈ దృశ్యం చూపరులలో ఆలోచనను రేకెత్తించింది. యాదృచ్ఛికంగా జరిగిన ఈ సన్నివేశం తొలుత హాస్య సన్నివేశంగా అ(క)నిపించినప్పటికీ, మనిషి ఆకలి తీర్చుకోవడం కోసం అక్రమ మార్గాలు ఎన్నుకోకుండా, సక్రమ మార్గాలే ఎన్నుకోవాలని, అంతకి వీలులేకపోతే అడుక్కుతినాలన్న నగ్న సత్యం' ఈ సన్నివేశంలో దాగి ఉందని చూపరులు అభిప్రాయపడుతున్నారు.

## విధ్వంసం, విద్రోహం.. సమాజానికి పెనుప్రమాదం..!

కొయ్యూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త



విధ్వంసం,విద్రోహం వల్ల సమాజానికి పెను ప్రమాదం ముంచుకొస్తుందని, యువత బంగారు భవిష్యత్తు నాశనమవుతుందని, ఇది గుర్తించి ప్రతి ఒక్కరూ సంఘవిద్రోహశక్తులకు దూరంగా ఉండాలని కొయ్యూరు సీఐ వెంకటరమణ, మంప ఎస్ఐ శంకర్రావు కోరారు. మావోయిస్టు వారోత్సవాల దృష్ట్యా గురువారం మండల కేంద్రంలో సీఐ వెంకటరమణ నేతృత్వంలో, మంప ఎస్సై శంకర్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి, అనంతరం మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ- సంఘ విద్రోహ శక్తులు అభివృద్ధి నిరోధకులని, వారి వలన ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధికి నోచుకోకపోవడమే కాక, వారి మాయలో పడిన యువత బంగారు భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. మారుమూల గిరిజనులతో సహా అంతా చైతన్యమై, ఆటవికంగా నడుచుకునే మావోయిస్టులను దరి చేరకుండాచేసి, గ్రామాలను ఆధునిక యుగం వైపు నడిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

చింతపల్లి డిసెంబర్ 6,ప్రభాతవార్త



చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం మరియు పాలిటెక్నిక్ ఆర్గానిక్ ఫార్మింగ్ లో భారత రాజ్యాంగ నిర్మాణ కర్త వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ రచనకు అంబేద్కర్ చేసిన కృషిని గూర్చి, దేశానికి ఆయన చేసిన సేవలను త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డా. బయ్యపురెడ్డి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి.బాల హుస్సేన్ రెడ్డి శాస్త్రవేత్తలు బిఎన్ సందీప్ నాయక్ జోగారావు నాన్ టీచింగ్ సిబ్బంది, పాలిటెక్నిక్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరువుల వేనం వ్యూ పాయింట్ మూసివేత..



చింతపల్లి డిసెంబర్ 6, ప్రభాతవార్త

ఆంధ్ర కాశ్మీర్ లంబసింగికి సమీపంలో ఉన్న చెరువులవేణం వ్యూ పాయింట్‌కి వెళ్లే కాలిబాటను సైతం శనివారం నుంచి మూసివేస్తున్నట్లు స్థానిక తాసిల్దార్ రవికుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందువల్ల చెరువుల వేణం వ్యూ పాయింట్ కి ప్రధాన రహదారిపై కొండ చర్యలు విరిగి పడుతున్నాయని రెండు రోజుల క్రితం ఈ మార్గాన్ని మూసి వేయడం జరిగిందన్నారు. అయితే పర్యాటక సీజన్ ప్రారంభం కావడం వల్ల అత్యధిక పర్యాటకులు లంబసింగి గ్రామం నుంచి కాలిబాట మార్గంలో వ్యూ పాయింట్ కి వెళుతున్నారు. కాలిబాటలో సైతం ప్రమాదాల సంభవించే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ మేరకు కాలిబాట మార్గాన్ని కూడా పూర్తిగా మూసివేస్తున్నామని చెప్పారు. పర్యాటకులు ఎవరు వ్యూ పాయింట్ కి వెళ్ళకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని పర్యాటకులు ఈ విషయాన్ని గమనించాలి ఆయన కోరారు.

## బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలి..

డుంబ్రిగుడ, రూరల్,డిసెంబర్6 ప్రభాతవార్త



బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అరకు గ్రామపంచాయతీ నేరేడువలస అంగన్వాడి కార్యకర్త పవిత్ర కిశోర బాలికల తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు. మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు.సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల దశ నుండి మహిళ దశ వరకు పరిణితి చెందే దశను కిశోర బాలికలుగా పరిగణించడం జరుగుతుందన్నారు. ఈ వయస్సు బాలికలలో శారీరకంగా, మానసికంగా, సామాజికంగా అనేక మార్పులను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. బాల్యం వయసులోనే వివాహాలు చేసుకుంటే చట్టరీత్య నేరమని చెప్పారు. బాల్య వివాహల అనర్ధాల పట్ల వివరిస్తూ గుడ్ టచ్, బెడ్ టచ్, గురించి వివరించారు. అనంతరం పిల్లల పట్ల తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా మెలగాలని, వారికి ఎటువంటి మానసిక వత్తిడికి గురి చేయకూడదని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కె. గంగాధర్ కిశోర బాలికలు వారి తల్లిదండ్రులు తత్తరులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,
**ఋణగ్రహీత చిరునామా: శ్రీమతి ఆర్. ఉషా కుమారి,** భర్త : రంగభట్ల వెంకట సాయి రఘు తుంబనాథం, డి.నెం. 1వ బొగ్గుల వీధి, సిటీ హాస్పిటల్ దగ్గర, బరంపూర్, గంజాం, ఒడిశా - 760001. **శ్రీ. ఆర్‌వి గురునాధ్,** తండ్రి : రంగభట్ల వెంకట సాయి రఘు తుంబనాథం, డి.నెం. 1వ బొగ్గుల వీధి, సిటీ హాస్పిటల్ దగ్గర, బరంపూర్, గంజాం, ఒడిశా - 760001.
సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.05-01-2022**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.05-01-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.37,71,757/-** (అక్షరాల ముప్పై ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల ఏడు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) + **తేది.06.01.2022** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.08.04.2022**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 14-04-2022**న (**ఈనాడు : విశాఖపట్నం సిటీ ఎడిషన్ (తెలుగు)** మరియు **ది హిందూ : విశాఖపట్నం సిటీ ఎడిషన్ (ఇంగ్లీష్)**) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.05-01-2022**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, మధురవాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యొక్క రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, ప్రస్తుతం గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, పోతినమల్లయ్యపాలెం గ్రామం, ఎస్.నెం.56/2 లోని 3555 చ॥గ॥లు లేదా 2972.44 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో, 2600 చ॥గ॥లు లేదా 2173.6 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో, 1060 చ॥గ॥లు లేదా 886.29 చ॥మీ॥ల మొత్తంలో 50 చ॥గ॥లు లేదా 41.80 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "బాటీ ఎస్‌కెవిమ్ అపార్ట్‌మెంట్స్" మొదటి అంతస్తు నందు 1410 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (25% కామన్ ఏరియాలతో కలిపి)తో మరియు సెల్లార్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.ఎఫ్-2 యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1909/2015, తేది.26.03.2015 ప్రకారం ఆర్.వి.ఎస్.ఆర్. తుంబనాథం గారి పేరున కలదు. **స్థలం హద్దులు : తూర్పు :** పుష్పాల తులసీరామ్ మరియు ఇతరులకు చెందిన స్థలం, **దక్షిణం :** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** నెదురి శ్యామలరావు, గోపాలరావు, అనసూయమ్మ గార్లకు చెందిన స్థలం, **ఉత్తరం :** 80 అ॥ల వెడల్పు రోడ్డు. **మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.ఎఫ్-2 హద్దులు : తూర్పు :** ఓపెన్ స్పేస్, **దక్షిణం:** ఓపెన్ డక్ట్ మరియు ఫ్లాట్ నెం.ఎఫ్-3, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** ఓపెన్ స్పేస్.

తేది: 06-12-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## భూ సమస్యలు పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు



**శృంగవరపుకోట, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

భూ సమస్యల పరిషారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. శుక్రవారం మండలంలోని మూలబొడ్డవర పంచాయతీ మరుపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే కోళ్ల ముఖ్య అతిథిగా పాల్గొని సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన భూముల అక్రమాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అందువల్ల భూ అక్రమాలను అరికట్టేందుకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రెవెన్యూ పరిధిలో ఉన్న అన్ని భూసమస్యలు పరిష్కరిస్తామన్నారు. సమస్యల పరష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న 45రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు మేరకు డిసెంబర్ 6వ తేదీ నుంచి జనవరి 8వ తేదీవరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ఎం.అరుణ కుమారి, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, సర్పంచ్ దేవాపురపు మీనా, క్లస్టర్ ఇన్‌చార్జి ఇందుకూరి శ్రీనురాజు, వైస్ సర్పంచ్ ఆడారి అప్పారావు, పద్దెలు సూరప్పారావు, దేవాపురపు దేముడు, గ్రామ కార్యదర్శి, విఆర్ఓ సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందరికీ ఆదర్శ ప్రాయుడు



**విజయనగరం, డిసెంబర్ 6 ప్రభాతవార్త ప్రతినిధి**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జిల్లా పరిషత్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. ఆయన రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని మజ్జి శ్రీనివాసరావు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, అధికారులు కూడా పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కలిసి కృషి చేయాలి



**కొత్తవలస, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

అంబేద్కర్ ఆశయ సాధనకు కలిసి కృషి చేయాలని ఎస్.కోట నియోజకవర్గ అధ్యక్షుడు బోని రాంబాబు అన్నారు. శుక్రవారం కొత్తవలసలోని బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మాల మహానాడు ఉత్తరాంధ్ర అధ్యక్షుడు గొల్ల ఈశ్వరరావు, ముఖ్య అతిథులుగా హాజరై బహుజన సమాజ్‌పార్టీ, ఎస్.కోట నియోజకవర్గ అధ్యక్షుడు బోని రాంబాబు, ఉత్తరాంధ్ర మాల మహానాడు సెక్రటరీ బోని శంకరరావు ముందుగా బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంబేద్కర్ ఆలోచన విధానం కోసం అంబేద్కర్ అభిమానులకు, విద్యార్థులకు యువతకు ప్రజలకు, ఈ సందర్భంగా వివరించారు. అనంతరం పేదలకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి దాసు, బోని అప్పలరాజు, నాగల అప్పారావు, దళిత నాయకుడు క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సోంపురం పంచాయతీ ఎంపిడిఓ సందర్శన



**రామభద్రపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

మండలంలోని గ్రామ పంచాయతీ సోంపురం గ్రామాన్ని ఎంపిడిఓ రత్నం సందర్శించారు. పంచాయతీలో శానిటేషన్, స్వర్ణ పంచాయతీ సర్వేను, పంచాయతీ రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. అలాగే అంగన్వాడీ, ఎంపిపి స్కూల్ విజిట్ చేయడం జరిగింది. అంగన్వాడీ సెంటర్ కాంపౌండ్‌లో కూరగాయలను సొంతంగా పండిస్తున్నారు. దానిపైనా ఎంపిడిఓ అభినందించారు. ఎటువంటి ఫెర్టిలైజర్స్ వాడకుండా సేంద్రీ విదానం ద్వారా మంచి కూరగాయల పండిస్తున్నాందుకు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపిపి స్కూల్‌ను పరిశీలించి అక్కడ రికార్డులను పరిశీలించారు. అలాగే ఎన్ఆర్ఇజిఎ పనులను తదితర వాటి పురోగతి అడిగి తెలుసుకున్నారు.

## అండర్ బ్రిడ్జి నిర్మించండి.. కిమిడి నాగార్జునకు వ్యాపారుల వినతి



**చీపురుపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :**

గరివిడిలో పాత రైల్వేగేటు ప్రాంతంలో అండర్ బ్రిడ్జి నిర్మించాలని గరివిడి పాత రైల్వేగేటు ప్రాంత వ్యాపారస్తులు, రామేశ్వరి కాలనీ, బద్రి ప్రసాద్ కాలనీ ప్రజలు విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జునను కోరారు. నాగార్జునను చీపురుపల్లిలోని ఆయన నివాంలో శుక్రవారం ఆయా ప్రాంతాల ప్రజలు కలిసి సమస్యను విన్నవించారు. గరివిడి పాత రైల్వేగేటు ప్రాంతంలో వందలాది మంది వ్యాపారస్తులు సమీప ఇరవై గ్రామాల ప్రజలకు రైల్వే వంతెన వద్ద పూర్తిగా దారి మూసి వేయడంతో ఆ యా గ్రామాల ప్రజలు, స్థానిక వ్యాపార దుకాణాలకు రాకపోకలు చేసే ప్రజలకు అవస్థలు తప్పడం లేదంటూ వాపోయారు. అటు వైపు వారు ఇటు వైపు వెళ్లడానికి రోడ్డు వంతెన మీదుగా రాకపోకలు సాగించడానికి అవస్థలు పడాల్సి వస్తోందన్నారు. కొద్ది నెలల క్రితం వరకు రైలు పట్టాలు దాటి వెళ్ళే మార్గం ఉండేదని, అయితే పట్టాలు దాటుతున్నప్పుడు ప్రమాదాలు జరుగుతాయని ఆ మార్గాన్ని కూడా గోడ నిర్మించి మూసి వేయడంతో ఇప్పుడు గరివిడి పాత రైల్వేగేటు ప్రాంతం రెండుగా చీలిపోయినట్లయిందని వ్యాపారులు వాపోయారు. ఈ సమస్యను అండర్ బ్రిడ్జి నిర్మాణంతో పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికంగా వ్యాపారస్తులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## విడివికెలను బలోపేతం చేయాలి



**పాచిపెంట, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

మండలంలో గల గ్రామైక్య సంఘాలు ద్వారా వన్ దన్ వికాస కేంద్రాలు, బలోపేతం చేయాలని డిఆర్‌డిఎ ఇన్‌చార్జి పిడి వై.సత్యంనాయుడు అన్నారు. వెలుగు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏడు వన్ దన్ వికాస కేంద్రాలు ద్వారా గిరిజన మహిళకు జీవనోపాధి కోసం శిక్షణలు ఇప్పించాలని కోరారు. అలాగే మహిళ సంఘాలు తీసుకున్న రుణాలు విధిగా జీవనోపాధి కోసం వినియోగించాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి ఏపిఎం శివన్నాయుడు, సిసిలు పాల్గొన్నారు.


## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



**గరివిడి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం స్థానిక దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో గరివిడిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పశువైద్య కళాశాల ప్రొఫెసర్ వై.ఆర.అంబేద్కర్ అధ్యక్షతన జరిగిన బారతరత్న బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను మననం చేసుకున్నారు. కార్యక్రమంలో పశువైద్య కళాశాల అసోసియేషట్ డీన్ మక్కెన శ్రీను, ప్రొఫెసర్లు కొండయ్య, సతీష్, దీక్షిత, గరివిడి ఎస్.ఐ లోకేష్, గరివిడి మండల దళిత నాయకుడు పి.చంద్రరావు, టొంపల సంజీవరావు, బూర సూర్యనారాయణ, బోడసింగి పోలీసు తదితరులు పాల్గొన్నారు.

## దళితులను తొక్కి పెడుతున్న ప్రభుత్వం



**సాలూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త :**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం ఉదయం బంగారమ్మ పేట దగ్గర ఉన్న బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి రాజన్న చేతుల మీదుగా పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహనీయుడు అంబేద్కర్ రాజ్యాంగాన్ని విస్మరించి రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తుందని విమర్శించారు. అంతేకాకుండా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి పాలన సాగిస్తుందని మాజీ డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పలనాయుడు, గిరి రఘు, పిరిడి రామకృష్ణ, గొర్లె జగన్, శ్రీను, రాజు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**దత్తిరాజేరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఐసిడిఎస్ పిడి శాంతి కుమారి అన్నారు. మంలంలోని దత్తిరాజేరు, గుచ్చిమి గ్రామాల్లో ఇన్‌చార్జి తహాశీల్దార్ వరప్రసాద్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉన్న భూ సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులు అధికారులు దృష్టికి తీసుకొచ్చి శాశ్వత భూమి హక్కును పొందాలని ఆమె పేర్కొన్నారు. 2019 భూ రికార్డులు ఎలా ఉన్నాయో ఇప్పుడు ఎలా ఉన్నాయో పరిశీలిస్తామన్నారు. భూ కొలతలో తేడాలు సర్వే నెంబర్లు మార్పులు వారసత్వ పేర్లు నమోదు సరిహద్దుల సమస్య భూ విస్తీర్ణంలో ఉన్న సమస్యలను పరిష్కరం చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, జెసిఎస్.కన్వీనర్ ఫణీంద్ర, టీడీపీ నాయకులు కృష్ణ, ఆర్.ఐ సర్వేర్ విఆర్ఓలు రైతులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం : ఎమ్మెల్సీ



**వేపాడ, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

రైతులంతా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు కోరారు. కూటమి ప్రభుత్వం జనవరి 8వ తేదీ వరకు నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులను శుక్రవారం మండల పరిధిలోని పాటూరు గ్రామంలో ప్రారంభించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ భూ సమస్యలు సకాలంలో పరిష్కారం కాక రైతులు అనేక ఇబ్బందులు పడేవారని, ఈ తరుణంలో నిర్వహిస్తున్న సదస్సులను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే రైతుల నుంచి వచ్చిన సమస్యలను సకాలంలో పరిష్కరించి వారి మన్ననలను పొందే విధంగా రెవెన్యూ అధికారులు కృషి చేయాలని సూచించారు. పాటూరు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పది దరఖాస్తులు వచ్చినట్లు తహాశీల్దార్ జె.రామ్ములమ్మ విలేకర్లకు తెలిపారు. మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, ఎంపిపిడి డి.సత్యవంతుడు, జడ్పీటీసీ ఎస్.అప్పారావు, తహాశీల్దార్ జె.రాములమ్మ డిప్యూటీ తహాశీల్దార్ కె.సన్యాసినాయుడు,పాల్గొన్నారు.

## రైతులు రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి



**గుర్ల, డిసెంబర్ 6 ప్రభాతవార్త :**

పంచాయతీ పరిధిలో రైతులు తమ పొలాలకు సంబందించిన పెండింగ్‌లో ఉన్న సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని తహాశీల్దార్ ఆదిలక్ష్మి గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం భూపాలపురం పంచాయతీ పరిధిలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొని ప్రజల నుంచి భూ సమస్యలకు సంబందించి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి త్వరగా పరిష్కార మార్గం చూపుతామని తెలియజేశారు. ఈ సదస్సులు ప్రతి గ్రామంలో జరుగుతాయని ఆయా గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, ఎంపిడివో శేషుబాబు, ఎస్.ఐ నారాయణరావు, మండల సర్వేయర్ శివతో పాటు రెవెన్యూ సిబ్బంది ఇతర అధికారులు కూటమి నేతలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శస్త్ర చికిత్సలు అనంతరం నేత్ర పరీక్షలు



**కురుపాం, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ చైర్మన్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ఆదేశాల మేరకు పార్వతీపురం మన్యం ఇల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నేత్ర శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో వారంతర చికిత్సలు 30 మందికి నేత్ర పరీక్షలు నేత్ర వైద్య అదికారి నగేష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం దృష్టి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్లజోళ్ళ పంపిణీ చేశారు. పరీక్షలు అనంతరం ఎంత జాగ్రత్తగా ఉండాలి, ఏం ఆహారం తీసుకోవాలని తదితర జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ ద్వారా మాలాంటి పేదలకు కంటి చూపును తప్పించే బాద్యతగా తీసుకుని మాకు దగ్గర ఉండే అన్ని సదుపాయాలు కల్పిస్తునన జిల్లా అంధత్వ నివారణ సంస్థకి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర రజని, సురేష్, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొలతలు వేసినా ప్రారంభం కాని నడిమి వీధి పనులు



**మక్కువ, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

మండలంలోని శంబర గ్రామంలో నడిమి వీధి రహదారి పరిస్థితి ఇప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న రీతిగానే దర్శనమిస్తుంది. పోలమాంబ జాతర అభివృద్ధి పనుల్లో భాగంగా రహదారి నిర్మాణానికి సుమారు 50 లక్షలు మంజూరైనప్పటికీ పలు ఆటంకాలు ఉన్నప్పటికీ పంచాయతీ తీర్మానం చేసి అధికారులకు తీర్మానం అందజేశారు. ఫిర్యాదు చేసిన అనంతరం మంగళవారం బహిరంగ సమావేశం నిర్వహించి అనంతరం రహదారికి కొలతలు వేసినప్పటికీ ఇంకా పనులకు మాత్రం అధికారులు ఎందుకు ప్రారంభించడం లేదన్న సందేహాలు సర్వ త్రా నెలకొన్నాయి. మరోవైపు ఇక్కడ కాంట్రాక్టర్ ఈ రహదారి పనిపై నిర్లక్ష్య దోరణి కూడా ఓవైపు దర ఒశనం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారున. ఈ నెల మూడో తేదీన స్థానిక తహాశీల్దార్ షేక్ ఇబ్రహీం పంచాయతీరాజ్ డిఈ చిన్నంనాయుడు ఆధ్వర్యంలో రహదారికి ఇరువైపుల ఉన్న గృహస్తులను ఎపిలిచి గ్రామ ప్రజల పెద్దలు సమక్షంలో బహిరంగ సమావేశం నిర్వహించారు. అందరి అంగీకారంతో 8.60 మీటర్ల వెడల్పుకు కొలతలు కూడా వేసి మార్కింగ్ చేశారు. అయితే నాలుగు రోజులు గడుస్తున్న పనులకు మాత్రం అధికారులు ఎంతవరకు ఉపక్రమించలేదు. పనులు చేపట్టకపోవడంతో పనులు కొంతమంది అధికారులు పై కోర్టులకు వెళతామంటూ అనడంతో ఒకంత కారణంగా తెలుస్తోంది ఎవరైతే పనులకు ఆటంకం కలగిస్తున్నారో గ్రామంలోనూ అందరికీ తెలిసినప్పటికీ ఇలాంటి వ్యక్తులతో అటు కాంట్రాక్టర్ ఇటు ఉద్యోగులు సాన్నిహిత్యంగా మెలగడం వెనుక అంతర్యమేమిటో అంతుబట్టం లేదని స్థానిక ప్రజలు ఆగ్రమం వ్యక్తం చేస్తున్నారు. వీరి మధ్య ఏమైన రహస్య ఒప్పందం కుదిరిందేమోనని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తీసిన కాలువలలో చిన్న పిల్లలు వృద్ధులు తరుచూ పడిపోవడం జరుగుతోందని ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి పనులు పూర్తి చేయాలని వారంతా కోరుతున్నారు. కాగా నడిమి వీధి రహదారి పనులు రెండు రోజుల్లో ప్రారంభిస్తామని పంచాయతీరాజ్ డిఈ చిన్నంనాయుడు తెలిపారు. కాంట్రాక్టర్ వనంగుడి, చదురుగుడిల వద్ద ప్రస్తుతం పనులు చేపట్టడం వల్ల నడిమివీధి పనులు నెమ్మదిగా జరుగుతుందన్నారు. అంతేగాని వేరే అనుమానాలకు అవకాశం లేదని చెప్పారు. అదేవిధంగా మాజీ ట్రస్టు బోర్డు చైర్మన్ మాట్లాడుతూ రహదారి అభివృద్ధి పనులు విషయమై పంచాయతీ తీర్మాం ఇవ్వడం జరిగింది. తహాశీల్దార్ ఎంపిడివో పోలీస్‌శాఖలకు కూడా కాపీలు అందజేశాం పనులు ప్రారంభించాల్సిన బాద్యత అధికారులపైనే ఉందన్నారు. శంబర ఉపసర్పంచ్ అల్లు వెంకటరమణ మాట్లాడుతూ పనులు ప్రారంభించకపోతే మళ్ళీ కలెక్టర్‌ని ఆశ్రయిస్తామ్తమన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి ఘనంగా మాజీ ఎమ్మెల్యే



**బొబ్బిలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

అంబేద్కర్ 68వ వర్ధంతి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు ఆద్వర్యంలో ఘణంగా నిర్వహించారు.స్థానిక సే ట్ బ్యాంకు వద్దఉన్న అంబేద్వర్ విగ్రాహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం అయన కృషి చేసినమహోన్నత వ్యక్తి అయనవ్వంలో ఉన్నతంత వరకు ఇయన ఆశయసాధనకు మనకు మనభారత దేశ పౌరులకు ఉపయోగ పడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో శంబంగి వేణుగోపాలనాయుడు, కౌన్సిలర్ రమేష్‌నాయుడు, పెద్దింటి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ యశస్వినికి శుభాకాంక్షలు తెలిపిన పడాల అరుణ



**గజపతినగరం, డిసెంబరు 6 ప్రభాతవార్త :**

రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ ప్రమాణం చేసిన జనసేన నాయకురాలు పాలవలస యశస్వినికి ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటి సభ్యురాలు ,మాజీ మంత్రి పడాల అరుణ పుష్పగుచ్ఛంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తూర్పు కాపు కార్పొరేషన్‌డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన టిడిపి నాయకుడు గుండ్రోతు గోవింద్‌ను కూడా అరుణ దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ నాయకులు తాళ్లపూడి సౌమిత్రి త్రివేది, మామిడి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## ప్రభుత్వ డైట్‌లో పండుగలా కళా ఉత్సవ్ పోటీలు..అలరించిన ప్రదర్శనలు



**నెల్లిమర్ల, డిసెంబరు 6 ప్రభాతవార్త**

ఇక్కడి వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాలలో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ 2024-25 పోటీలు శుక్రవారం పండుగ వాతావరణంలో జరిగాయి. ఈ పోటీలకు జిల్లాల్లోని సుమారు 50 పాఠశాలలకు చెందిన 168 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ జి.పగడాలమ్మ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థుల్లో నిగూఢంగా ఉన్న కళా నైపుణ్యాన్ని వెలికి తీయడంతో పాటు వారిని ఆయా రంగాల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ పోటీలు నిర్వహిస్తున్నదని వెల్లడించారు. విద్యార్థుల కళా నైపుణ్యాన్ని అంచనా వేసేందుకు ఈ పోటీలు దోహదపడతాయని అన్నారు. ఈ పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పోటీల విజేతలకు ముగింపు కార్యక్రమంలో బహుమతులు, ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. గాత్ర సంగీతంలో ఎస్.యోజిత (మొయిద), కె.సరస్వతి, జె.లక్ష్మి బృందం (గజపతినగరం), ఆర్,సంజన (చీపురుపల్లి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులసాధించారు. వాయిద్య సంగీతంలో బి.శివాత్మిక (బాస్కర్ ఐటిఐ, విజయనగరం), ప్రథమ బహుమతి సాధించింది. నృత్యంలో బి.గాయత్రి బృందం( అంబేద్కర్ గురుకులం, వియ్యంపేట), ఎస్.మెహెర్‌శ్రీ బృందం (మొయిద), ఎస్.అనూరాద బృందం(గొట్లాం) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. నాటకం విభాగంలో పి.సురేంద్ర బృందం (మొయిద), ఎన్.హారిక బృందం (చీపురుపల్లి) ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు.దృశ్య కళల్లో పి.సౌజన్యమణి (ఎంజెపి గురుకులం, నెల్లిమర్ల), వాసుపల్లి ఇందు (ఎంజెపి గురుకులం నెల్లిమర్ల) ఎ.హిమబిందు (కెజిబివి చీపురుపల్లి) బహుమతులు సాదించారు. సంప్రదాయ కదలుచెప్పడంలో ఎస్.యోగశ్విని, బి.నవ్యలు (ఎంజెపి గురుకులం, నెల్లిమర్ల) ప్రథమ బహుమతి సాధించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఎం.ఆదిత్య, వి.నారాయణమూర్తి,ఎవిఆర్‌డి ప్రసాద్ వ్యవహరించారు. పోటీల నిర్వాహకులుగా పి.రవికుమార్, కె.సూర్యారావు, ఎల్.రామకృష్ణారావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డైట్ స్టాఫ్ సెక్రటరీ డి.ఈశ్వరరావు, లెక్చిరర్లు వివిజెఎస్ సుబ్రహ్మణ్యం, ఎ.శ్రీనివాస్, మాత రామకృష్ణ , వి.భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**శృంగవరపుకోట, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఎస్.కోటలో వైసిపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు స్థానిక దేవిబొమ్మ జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, వైస్ ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, మాజీ ఫోక్ అండ్ కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, పుణ్యగిరి ట్రస్టు బోర్డు చైర్మన్ పి.రామకృష్ణ, ఎంపిటిసి కె.అప్పయ్య, నాయకులు జగదీష్, జయశంకర శ్రీను, వెంకటేష్ పలువురు సర్పంచ్, ఎంపిటిసిలు పాల్గొన్నారు.


## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి




**రామభద్రపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

నిత్యావసర వస్తువులు ధరలు బారీ స్థాయిలో పెరుగుతున్న కేంద్ర ప్రభుత్వం పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు మెనూ చార్జీ 31 పైసా పెంచడం దారుణమని సిఐటియు జిల్లా నాయకులు బలస శ్రీనివాసరావు అన్నారు. ఎంఈఓ కార్యాలయం వద్ద దర్నా చేసి ఎంఈఓకి వినతి పత్రం అందజేశారు. నాయకు రాలు వి.చిన్నమ్మలు, తెంటు సరోజని, వి.లక్ష్మి, పి.ఈశ్వరరావు, కె.తవుడమ్మ, కె.నాగమణి పాల్గొన్నారు.

## గ్రామ ఐక్య సంఘాలు బలోపేతానికి కృషి చేస్తా



**పాచిపెంట, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

మండలంలో గల గ్రామైక్య పొదుపు సంఘాలు బలోపేతానికి తమవంతు కృషి చేస్తానని వెలుగు ఇన్‌చార్జి ఏపిఎం శివున్నాయుడు తెలిపారు. పార్వతీపురం ఐటిడిఎ పివో ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన బాద్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం డిఆర్‌డిఎ బ్యాంకు లింకేజి విబాగంలో ఏపిఎంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ అదనంగా సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాలు వెలుగు ఏరియా కోఆర్డినేటర్గగా అదనపు బాద్యతలు తీసుకున్నట్లు అదేవిధంగా పాచిపెంట వెంటు ఏపీఎంగా ఇన్‌చార్జిగా ఐటిడిఎ పిఓ ఆదేశాలు జారీ చేశారని ఆ మేరకు బాద్యతలు చేపట్టినట్లు తెలిపారు.

## 45 రోజుల్లో భూ సమస్యలకు పరిష్కారం : మంత్రి కొండపల్లి




**బొండపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

రెవెన్యూ సదస్సుల ద్వారా 45 రోజుల్లో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. బొండపల్లి మండలం గొట్లాం గ్రామంలో రెవెన్యూ సదస్సులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. గ్రామసభ వద్ద ఏర్పాటు చేసిన అర్జీ నమోదు కౌంటర్, రెవెన్యూ రికార్డుల కౌంటర్, రెవెన్యూ శాశ్వత రికార్డుల కౌంటర్లను అంతకు ముందు ఆయనపరిశీలించారు. సదస్సులో ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని తహాశీల్దార్ చదివి వినిపించారు. అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో సరైన విధానం, మార్గదర్శకాలు లేకుండా, తగిన సమయం ఇవ్వకుండా హడావుడిగా సర్వే చేయించారన్నారు. ప్రతీ ఒక్కరూ తమ భూముల రికార్డులను ఒకసారి పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రభుత్వ సేవలన్నీ పూర్తిగా ఉచితంగా పొందవచ్చునని, ప్రజలు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 70 శాతానికి పైగా అర్జీలు రెవెన్యూ సమస్యలపైనే వస్తున్నాయన్నారు. వచ్చిన అర్జీలను నిర్ణీత వ్యవధిలోనే పరిష్కరిస్తామని చెప్పారు. జాయింట్ కలెక్టర్ ఎస్ సేతు మాధవన్ మాట్లాడుతూ రోజుకో గ్రామం చొప్పున మొత్తం 33 రోజులపాటు సదస్సులను నిర్వహించేందుకు షెడ్యూల్‌ను రూపొందించామని తెలిపారు. సదస్సులు ముగిసిన 45 రోజుల్లోగా వచ్చిన వినతులను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ప్రమీలాగాంధీ, ఇన్‌చార్జి ఆర్డీఓ సుధారాణి, సర్వే శాఖ ఎడి రమణమూర్తి, తహాశీల్దార్ డి.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కరణలకు అధ్యక్షుడు అంబేద్కర్

**విజయనగరం, డిసెంబర్ 6 ప్రభాతవార్త ప్రతినిధి**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని జనసేన నేత గురాన అయ్యలు కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం తన కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వారి ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళిగా పేర్కొన్నారు. అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాలు దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు పి.రవీంద్ర, రాజేష్, మేడేపల్లి పవన్‌కుమార్, అడబాల వెంకటేష్ నాయుడు, పృద్వీ, బార్గవ్, నాని, గొల్లపల్లి మహేష్, పాల్గొన్నారు.

## వాడవాడల భారతరత్న బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

రాజాం, డిసెంబర్ 6 ప్రభాతవార్త



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని రాజాంలో వాడవాడల ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా పాలకొండ కూడలి సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జై భీమ్ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ఆదివారం తలపెట్టిన ఛలో విశాఖ మాలల గర్జన కార్యక్రమానికి సంబంధించి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ మేరకు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని నిర్మాణం చేపట్టిన మహోన్నత వ్యక్తిని, అలాగే తాను మరణించిన ఆయన దేశానికి చేసిన సేవలు యావత్తు భారతదేశం ప్రజల్లో గుండెల్లో నిలిచిపోతాయని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బాటలు వేసిన మహోన్నత వ్యక్తిగా గుర్తింపు సంపాదించిన ఘనత ఆయనకు దక్కిందని భారతదేశ ముద్దుబిడ్డగా దేశానికి వన్నె తెచ్చిన మహానుభావుడని కొనియాడారు. దళిత సంఘ నాయకులు తలే భద్రయ్య, జరజాన నీలయ్య, జానకిరావు, బొత్స బుద్ధుడు, డి.రామప్పడు,వడ్డీ పాపారావు, జి.సూర్యనారాయణ, టి.మోహనరావు, పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



కోటబొమ్మాళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్థానికమాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ అన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన దళిత నాయకుడు బోకర జడ్డెన్న ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు, దళితుల అభివృద్ధికి డాక్టర్ అంబేద్కర్ కృషి గొప్పదని ఆయన ఉన్నత చదువులు అభ్యసించి భారత రాజ్యాంగ రచించారని, ఆయన రాజ్యాంగం రచించిన కృషితోనే భారతదేశ పరిపాలన విధానం కొనసాగుతుందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, దేశం నాయకులు కల్లి నాగయ్యరెడ్డి, వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, దేవాది సింహాద్రమ్మ, అలాగే అంబద్కేర్ విగ్రహానికి సర్పంచ్ కాళ్ల సంజీవరావు, చల్ల చిరంజీవి, సామ సంజీవరావు, దువ్వారపు సింహాచలం, చింతల సింహాచలం, కరజాన భాస్కరరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## పశుగణనను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



పశువైద్య అధికారులు, సిబ్బంది గ్రామాల్లో చేపడుతున్న అఖిల భారత పశుగణనను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుగణన పర్యవేక్షణ అధికారి జి.నారాయణరావు అన్నారు. మండలం కిష్టుపురం, కొత్తపేట, కోటబొమ్మాళి గ్రామాల్లో జరుగుతున్న పశుగణన కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్కలి డివిజన్‌లో 109 ఎన్యుమరేటర్లు 925 గ్రామాల్లో 298907 కుటుంబాలకు పశుగణన చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 379 గ్రామాల్లో 122188 కుటుంబాల్లో పశుగణన చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పాడి రైతులు పశుగణన చేసి అధికారులకు, సిబ్బందికి సహకరించి మీ పశువుల పూర్తి సమాచారం అందజేస్తే ప్రభుత్వం నుంచి వచ్చిన సంక్షేమ పథకాలు, పశువులకు ఉచిత టీకాలు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.లోకనాథం, కురుడు పశువైద్యాధికారి డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్, సహాయకులు కె.ముకుందరావు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువులను పట్టివేత



కోటబొమ్మాళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండలం జాతీయ రహదారి చలమయ్యపేట గ్రామ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న పశువులను స్థానిక పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. బులెరో పికప్ మినీ వ్యాన్‌లో నాలుగు ఆవులు, ఐదు దూడలు అక్రమంగా తరలిస్తున్నారని తెలుసుకుని అదుపులోకి తీసుకున్నారు. వ్యాన్ డ్రైవర్ బడ్డి సింహాచలం, పశువుల వ్యాపారి రావాడ శంకరరావును అదుపులోకి తీసుకుని పశువులను విశాఖపట్నం జిల్లా కొత్తవలసకు చెందిన గోశాలకు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి.సత్యనారాయణ తెలిపారు.

## తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షునిగా నిమ్మక

వీరఘట్టం, డిసెంబర్ 6 ప్రభాతవార్త



తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షునిగా సీతంపేట మండలం బర్న ప్రాథమిక ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో పని చేస్తున్న నిమ్మక రామారావు (ఎం.రాజపురం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం నాయకులు తాండ్రోతు జగన్నాథరావు ఆధ్వర్యంలో శుక్రవారం పాలకొండలో జరిగిన ఒక సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నిమ్మక సుందరరావు, ఆర్థిక కార్యదర్శిగా పి.గోపన్నదొరలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి ఉపాధ్యాయులు శుభాభివందనాలు తెలియజేస్తూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించి అండగా నిలవాలని వారంతా కోరారు.

## మంత్రి సంధ్యారాణికి వీరఘట్టంలో ఘన స్వాగతం



వీరఘట్టం, డిసెంబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం వీరఘట్టంలో ఘన స్వాగతం లభించింది. రెవెన్యూ సదస్సులు, ఇతర సమావేశాలకు పాలకొండ, సీతంపేట మండలాల పర్యటనకు వెళ్తున్న సందర్భంలో మండల కేంద్రం వీరఘట్టంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు ఆమెకు ఎదురెళ్లి దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించి ఆమెపై ఉన్న అభిమానాన్ని ఈ విధంగా చాటుకున్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఆనందంగా ఉండాలని వారికి కావల్సిన సంక్షేమ పథకాలు అందే విధంగా తమ వంతు కృషి చేయాలని అంతే కాకుండా పాలకొండ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పథంలో నడిపించాలని నాయకులంతా ఆమెకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి ఛైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, వీరఘట్టం మండల టీడీపీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, సీనియర్ టీడీపీ నాయకలు కర్నేన అప్పలనాయుడు, రాష్ట్ర తూర్పు కాపు కార్పోరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు కె.లలితకుమారి, వీరఘట్టం టీడీపీ పట్టణశాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, మాజీ నీటి సంఘం అధ్యక్షులు బల్ల హరిబాబు,మాజీ సర్పంచ్ పొన్నాడ నాగేశ్వరరావుతోపాటు టీడీపీ నాయకులు తూముల రమేష్, మత్స వెంకటరమణ, లెంక మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

## యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

సీతంపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త




యువత అవకాశాలను అంది పుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు. అగ్ని వీర్ ఉద్యోగ అవకాశాలపై ఎయిర్‌ఫోర్స సౌజన్యంతో సీతంపేట గురుకులంలో యువతకు అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. యువతను ఉద్దేశించి మాట్లాడుతూ స్థానిక ఉద్యోగాలతో పాటు ఎయిర్‌ఫోర్స్, నేవీ, ఆర్మీ వంటి రక్షణ రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, యువత వాటి పట్ల అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎయిర్‌ఫోర్స్ ప్రతినిధులు లెఫ్టినెంట్ సందీప్, ఝూట్, గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ జి.కృష్ణమోహన్, ప్రత్యేక అధికారి ఎం.డి.గాయజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## 8వ శ్రీశయన సంఘం ఆధ్వర్యంలో వన భోజన మహోత్సవం

శ్రీకాకుళం, డిసెంబర్ 6 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా శ్రీశయన సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 8వ తేదీ ఆదివారం శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయం పక్కన గల గెంజివారి తోటలో వన భోజన మహోత్సవం నిర్వహించబడును. జిల్లాలోని శ్రీశయన కుటుంబ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవల్సిందిగా శ్రీకాకుళం జిల్లా శ్రీశయన సంక్షేమ సంఘ అధ్యక్షులు ఎల్.బి.శాస్త్రి, ప్రధాన కార్యదర్శి గూరు జగదీష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## నవభారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ : ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, డిసెంబర్ 6 ప్రభాతవార్త

నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆముదాలవలస పట్టణంలో గల ఆర్టీసీ కాంప్లెక్స్ శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, ఉద్యోగం, సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో దళిత, పీడిత ప్రజలకు సమాన హక్కులు కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపిన అంబేద్కర్ సామాజిక విప్లవకారుడని అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావాన్ని పెంపొందించి భారత రాజ్యాంగాన్ని అందించిన బాబా సాహెబ్ బాటలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని పిలుపునిచ్చారు. సమానత్వంతో చూసే నవ సమాజ నిర్మాణానికి అంకితం కావాలన్నారు. అంటరానితనం, వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప యోధుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకుని మార్పు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేనర నియోజకవర్గం ఇన్‌చార్జ్ రామ్మోహనరావు, బిజెపి ఇన్‌చార్జ్ పేడాడ సూరపనాయుడు, తమ్మినేని విద్యాసాగర్, తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని నాని, నూకరాజు, సనపల ఢిల్లేశ్వరరావు, కూన ఆంజనేయులు, బోనెల అప్పారావు, రాడ విజయకుమార్, బొత్స వెంకటరమణ, లోపింటి నారాయణరావు, అంబేద్కర్ అభిమానులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు సక్రమంగా సేవలు అందించాలి : జిల్లా కలెక్టర్

వీరఘట్టం, డిసెంబర్ 6 ప్రభాతవార్త



వీరఘట్టం మండల రైతు ఉత్పత్తిదారుల సంస్థ నుంచి రైతులకు సక్రమంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు ఎఫ్‌పిఓ ద్వారా అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. కోల్డ్ స్టోరేజ్ పని చేసే విధానం, కెపాసిటీ ఎలా పని చేస్తుంది తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి సమస్యలు వున్నా తక్షణమే తమకు తెలియజేయాలని ఆయన ఆదేశించారు. ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహించవద్దని ఎల్లవేళలా రైతులకు అండగా నిలవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం తహశీల్దార్ చందక సత్యనారాయణ, ఏపీఎం కె.రాము, ఎఫ్‌పిఓ సిసి ఆనంద్, సీసీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో అతిపెద్ద ఇన్వర్టర్ బ్యాటరీ శ్రేణిని ప్రారంభించిన ఈస్ట్‌మన్

టెక్కలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

ఈస్టరెన్ ఆటో, పవర్ అనేది ఒక అగ్ర సరఫరా దరి అది శక్తితో కూడిన పరిష్కారాలను అందిస్తుంది. అది ఈ రోజు ఇన్వెర్టర్ బ్యాటరీ పోర్ట్‌ఫోలియో పెద్ద విస్తరణని ప్రకటించింది. సుమారు వంద కొత్త మోడల్స్‌ని ఈస్ట్ మ్యాన్ బ్రాండ్‌లను, ఏడిడిఓ బ్రాండ్‌లో మొత్తం 170 పైగా ఎస్‌కెయులను పరిచయం చేసింది. ఇది ఇన్వెటర్ బ్యాటరీ మార్కెట్ నాయకుడిగా నిలిచింది. అది అత్యధిక ఫోర్ట్‌పోలియోని అందిస్తుంది. ఇది ప్రతి శక్తి అవసరాలకు ఒక పరిష్కారాన్ని అందిస్తుంది. ఈ విస్తరించిన ఒక పరిష్కారాన్ని అందిస్తుంది. ఈ విస్తరించిన ఫోర్ట్‌పోలియో విస్తృత స్పెక్ట్రమ్ సామర్థ్యాలను 100 ఎహెచ్ నుంచి 400 ఎహెచ్ గ్రౌండ్ బ్రేకింగ్ వరకు కవర్ చేస్తోంది. ఇలాంటిది ఇండియాలో ఇదే మొదటి సారి వింటున్నాం. ఇది ప్రతి అప్లికేషన్‌కి అనగా ఇల్లు, కమర్షియల్ ప్రదేశాలు లేదా పరిశ్రమలకు శక్తి పరిష్కారాలను అందిస్తుంది.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళులు

శ్రీకాకుళం, డిసెంబర్ 6 ప్రభాతవార్త



డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి శ్రీకాకుళం బార్ అసోసియేషన్ హాల్‌లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిలారి ఈశ్వరరావు, టి.రాధాకృష్ణ, పి.వి.రమణ, పి.సీతమ్మనాయుడు, మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యారావు, బి.మురళీకృష్ణ, సీనియర్ న్యాయవాది మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు వై.చలపతిరావు, దండాసి రాంబాబు, డాక్టర్ సూరప్పలనాయుడు, గాంధీ, జీవరత్, సుదర్శనరావు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆదర్శనీయులు

హిరమండలం, డిసెంబర్ 6 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆదర్శనీయులని ఆయన అడుగు జాడల్లో మనమంతా నడుచుకుందామని సామాజిక వేత్త పొట్నూరు సింహాచలం అన్నారు. శుక్రవారం మండలంలోని అంబావిల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహం వద్ద గ్రామపెద్దలు, ముఖ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. మానవులు ఈ భూమి మీద ఉన్నంత వరకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను మరువలేరని ఆయన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకుంటారని కొనియాడారు. పేద, ధనిక, మధ్య తరగతి, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ ప్రతి ఒక్కరు కోసం రాజ్యాంగంను రూపకల్పన చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అంబావిల్లి గ్రామంలో డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పొట్నూరు సింహాచలం, సంఘం సభ్యులు పెద్దలు ఘన నివాళులు అర్పించారు.

## ఘనంగా బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి

కవిటి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కవిటి పట్టణంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంబేద్కర్ వాది మొగలిపురి నాగేశ్వరరావు, మండల దళిత నాయకులు, సమతా సైనిక్ దళ్ జిల్లా ఉపాధ్యక్షులు పందిరి లోకేష్, పందిరి హిమావతి, వంకిలి కేశవరావు, పందిరి కేశవరావు, పాటి కుమార్, బడియా ధనుంజయరావు, పాటి కేశవరావు, మర్రిపాటి జగ్గారావు తదితరులు పాల్గొని ఆ మహనీయుని స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరిగింది.

## బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్‌కు రూ.270 కోట్లు మంజూరు పట్ల హర్షం


మెళియాపుట్టి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం 270 కోట్లు కేటాయించడంపై రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెజెఎస్ ప్రతాప్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. బ్రాహ్మణుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా కొనియాడారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్‌కు పూర్వ వైభవం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కేటాయించిన ఈ నిధులను బ్రాహ్మణ సంక్షేమానికి బ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా బ్రాహ్మణులకు అందజేయాలని ముఖ్యంగా ఔత్సాహిక బ్రాహ్మణ వ్యాపారులకు ప్రోత్సహించాలని, గరుడ స్కీమ్ పునరుద్ధరణ చేయాలని, అదే విధంగా విదేశాల్లో విద్యను అభ్యసించే బ్రాహ్మణ విద్యార్థులకు నిధులు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బ్రాహ్మణ కార్పోరేషన్‌కు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదల ఆశాజ్యోతి అంబేద్కర్

ఆముదాలవలస, డిసెంబర్ 6 ప్రభాతవార్త



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాటలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆముదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. ఆముదాలవలస పట్టణంలో గల జగనన్న ప్రజాసేవ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కుల నిర్మూల కోసం కృషి చేసిన అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా భారత రాజ్యాంగం రూపశిల్పి దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ భారతవానికి చేసిన సేవలను గుర్తు చేశారు. సామాజిక రాజకీయ హక్కుల కోసం జీవితాంతం పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి రమేష్‌కుమార్, సురవరపు నాగేశ్వరరావు, ఖండాపు గోవిందరావు, మామిడి ప్రభాకరరావు, రమేష్, బొడ్డేపల్లి రాజు, పొడుగు శ్రీను, కూన రామకృష్ణ, పొన్నాడ చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి

రేగిడి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



మండలం బూరాడ గ్రామంలో రేగిడి మండల సమతా సైనిక్ అధ్యక్షుడు తేగల మోహనరావు ఆధ్వర్యంలో బాబాసాహెబ్ 68వ వర్ధంతి జరిపి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మాత్రమే కాకుండా అన్ని వర్గాలకు చెందిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. అన్ని వర్గాలకు బాబాసాహెబ్ రచించిన రాజ్యాంగం కోసం చేసిన త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జరజాన నీలయ్య, బొత్స బుద్ధుడు, సీర అనిల్, రేగిడి మండల దళిత నాయకులు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.

## గురుకుల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు ముప్పు లేదు

సీతంపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త



సీతంపేట ఐటిడిఏ వద్ద ధర్నా చేస్తున్న గిరిజన సంక్షేమ గురుకులాల్లో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులతో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణతో కలిసి శుక్రవారం ధర్నా చేస్తున్న శిబిరం వద్దకు వెళ్లారు. వారితో ముఖాముఖి మాట్లాడారు. ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగాలకు ఎటువంటి ఇబ్బంది లేదని మంత్రి స్పష్టం చేశారు. పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయ, అధ్యాపకులను తొలగించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. డిఎస్సీలో నియామకాలు చేపట్టినప్పటికీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను కొనసాగిస్తామని ఆమె చెప్పారు. జీతాల పెంపుపై చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గతంలో కేవలం రూ.8వేలకు పని చేస్తుంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రూ.18వేలకు పెంచడం జరిగిందని మంత్రి గుర్తు చేశారు. వీటిని 24వేల రూపాయలకు పెంచడానికి ఆర్థిక శాఖ అనుమతికి పంపించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హిమరక వపన్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

కొత్తూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త



కొత్తూరు దళిత మహాసభ ఆధ్వర్యంలో శుక్రవారం మండల ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పలువురు దళిత నేతలు మాట్లాడుతూ మూగబోయిన అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని ఈ సందర్భంగా దళిత నేతలు కొనియాడారు. అలాగే అంబేద్కర్ గొప్పతనాన్ని వివరించారు. అంతకంటే ముందు దళిత నేతలు నాలుగురోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత మహాసభ సీనియర్ నాయకులు విశ్రాంత ఉపాధ్యాయులు దుర్గాశి జయమ్మ, మయుగడ మహేంద్ర కుమార్ తలచంద్ర రాంబాబు, టొంపల తిరుపతిరావు, బొడ్డేపల్లి కృష్ణారావు, వడమ శ్రీనివాసరావు, బొడ్డేపల్లి రామకృష్ణ, పడాల నాగభూషణరావు, గుడబండి పోలయ్య, గుబండి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్ సన్నాహ కార్యక్రమం




రేగిడి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని తునివాడ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు మెగా పేరెంట్స్ మీటింగ్ సన్నాహ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలను సర్వాంగ సుందరంగా అలంకరించడం అలాగే సుందరీకరణ ప్రధానోపాధ్యాయిని ఉప్పాడ పద్మ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పిల్లలు తమ తమ తరగతి గదులను పోటీ పడి సుందరంగా అలంకరించడం జరిగింది. పిల్లలంతా మెగా పీటీఎం ఆకారంలో మైదానంలో కూర్చుని విన్యాసాలు చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బందితో పాటు పీఈటీ ఆర్.బలరాం, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి



కోటబొమ్మాళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండలం లకందిడ్డి పంచాయతీ తలగానిపేట గ్రామానికి చెందిన వడిసి గోపి (34) ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం సాయంత్రం తన పొలంలో ట్రాక్టర్‌కు రోటావిటర్ అమర్చే సమయంలో స్టాటింగ్‌లో ఉన్న ట్రాక్టర్ గేర్ పడి బోల్తా పడడంతో ఈ ప్రమాదం సంభవించిందని ఈ సంఘటనలో గోపి ట్రాక్టర్ కింద ఉండిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య లక్ష్మి, కుమార్తె పల్లవి, కుమారుడు ప్రవీణ్‌లు ఉన్నారు. కుటుంబ పెద్దదిక్కు అయిన గోపి మృతి చెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడిందని గ్రామస్తులు, బంధువులు రోధిస్తున్నారు. అయితే మృతదేహాన్ని సామాజిక ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వి.సత్యనారాయణ తెలిపారు.

## హాస్టళ్ల మరమ్మతులకు నిధులు మంజూరు

ఆముదాలవలస, డిసెంబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మతుల కోసం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడంతో ఆముదాలవలస నియోజకవర్గంలో ప్రభుత్వ భవనాలలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మతులకు రూ.39.33 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధులు ఉపయోగించి త్వరితగతిన మరమ్మతులు చేయబడునని తెలియజేశారు. ఈ నిధులు విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, సోషల్ వెల్ఫేర్, సచివాలయం మరియు వాలంటీర్ వ్యవస్థ శాఖామంత్రి డోల బాల వీరాంజనేయస్వామికి ధన్యవాదాలు తెలిపారు.

## హోలిస్టిక్ ప్రోగ్రెస్‌కార్డులు ఎంఈఓ పరిశీలన

జలుమూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త



జలుమూరు మండలంలోని లింగాలవలస, పాగోడు, శ్రీముఖలింగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనిఆరం జరిగే మెగా పిటిఎం సందర్భంగా హోలిస్టిక్ ప్రోగ్రెస్‌కార్డులను పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు. అదే విధంగా కేజీబీవీ, కెవిఎస్జీహెచ్‌ఎస్, కరవంజి పాఠశాలల్లో ప్రోగ్రెస్ కార్డులను ఎంఈఓ2 రవి ప్రసాద్ పరిశీలించారు.

## విద్యార్థుల శారీరక ఎదుగుదల కొలతలు, రిపోర్ట్స్ ఆన్‌లైన్‌లో నమోదు

జలుమూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

జలుమూరు పిహెచ్‌సికి సంబంధించిన రాణ ఎంఎల్‌హెచ్‌పి గాయత్రి శుక్రవారం ఎంపిపిఎస్ తమ్మయ్యపేట కాలనీ యందు రాష్ట్రీయ బాల స్వస్తీయ కార్యక్రమం (ఆర్‌బిఎస్‌కె)లో భాగంగా విద్యా ర్థులు, శారీరక ఎదుగుదలకు సంబంధించిన కొలతలు మరియు బిఎం ఐ రిపోర్ట్స్ సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేసి తగు సూచనలు సలహాలు అందివ్వడం జరిగింది. అలాగే మన విద్యావ్యవస్థలో అపార్ ఐడి మాదిరిగా మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో విద్యార్థులకు వైద్య సదుపాయాలు కల్పించుట కొరకు ఎబిహెచ్‌ఎ ఐడి క్రియేట్ చేయడం జరిగింది. సిఆర్‌పి వైకుంఠరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

**DOCUMENT LOST**

I, KUPPANNAGARI S.S.V. PRASADA RAO S/o Late Sri K Jagannadham, Residing at Plot No:17, House No:138, Zero Lane, P.N. Colony, Srikakulam - 532005, have lost my Original Regd. Document bearing No : 66/1978 of SRO Ponduru, executed between Sri Ramakrishna Government Employees Co-operative House Building Society Ltd and Kuppannagari Jagannadham, in Etcherla village and Mandalam, Srikakulam District. If anyone found please

**Contact : 9985337393**

# పాల వ్యాపారంతో రూ.3 కోట్లు



కొన్ని విజయాలను వ్యక్తిగత విజయాలుగా మాత్రమే పరిగణించలేము. రేణు సాంగ్వాన్ సాధించిన విజయమలాంటిదే. సంప్రదాయ విధానాలకు, ఆధునిక సాంకేతికత జోడిస్తే సాధించగల విజయం ఆది. చదువుకోకపోయినా కష్టాన్ని నమ్ముకుంటే అద్భుత విజయాన్ని సొంతం చేసుకోవచ్చు అని నిరూపించిన హరియాణా రాష్టం ఝజ్జర్ జిల్లా ఖర్మన్ గ్రామానికి చెందిన రేణు సంగ్వాన్ "కృషి జాగరణ్ మిలియనీర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డు అందుకోనుంది. పాడి పరిశ్రమకు ఆమె చేసిన అసాధారణ సేవా గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మకమైన పురస్కారానికి ఎంపికైంది రేణు సంగ్వాన్... తొమ్మిది దేశవాళీ ఆవులతో రేణు పాడిపరిశ్రమ ప్రయాణం ప్రారంభం అయింది. ఇప్పుడు ఆమె గోకుల్ ఫామ్ శ్రీకృష్ణ 280కి పైగా ఆవులకు నిలయంగా, సుస్థిర పాడి పరిశ్రమ అంటే ఇలా ఉండాలి అని చెప్పుకునేంతటి ఘన విజయం సాధించింది. మూడు కోట్ల టర్నోవర్తో దేశంలోని అత్యుత్తమ పామ్లలో ఒకటిగా పరి గణించబడుతోంది. సాహివాల్, గిర్, థార్పర్కర్లాంటి స్వదేశీ ఆవు జాతులపై ఆధారపడడం రేణు విజయంతో కీలక అంశం. ఈ జాతులు ఔషధ గుణాలుకలిగిన పాలను ఉత్పత్తి చేయడానికి ప్రసిద్ధి చెందాయి. అంతేకాదు.. హైబ్రిడ్ జాతులతో పోల్చితే వాటి ఆలనాపాలనకు అయ్యే ఖర్చు చాలా తక్కువ. ఆవులు స్థానిక బారంలాగా పరిపోగాయి. వాటి పాలు పోకనీ ఇది హైటెక్ ఇంటి చిన్నమైనవి స్వదేశీ వారిని ప్రోత్సహించడం ద్వారా రైతులు ఆర్థిక స్వావల పాదంచివర్సు అంటుంది రేణు గోల్ పామ్ తయారు చేస్తున్న నెయ్యి మన దేశంలో 24 దేశాల్లో ఫామ్ విజయానికి పద్ధతులు కూడా కుమారుడు వినయ్సోసామలో అటోమేటి మిక్కి క్లీనింగ్ యాత్రలు ఏర్పాటు చేసింది. కొటీశ్వరుడయ్యాను కోకల్ పామ్ "కృష్ణ' దేశీయ ఎద్దుల వీర్యాన్ని ఉత్పత్తి చేసి దేశవ్యాప్తంగా రైతులు స్వదేశీ ఆవులను దత్తత తీసుకోని వాటి ఉత్పాదకతను పెంచడానికి ఆధునిక వ్యవసాయ పద్ధతులు ఉపయోగచాపన పాల వస్తువుల ద్వారా ఆదాయాలు పెంచుకోవచ్చు" అంటుంది రేణు, నవాళ్లు లేకుండా ఏ విజయం సాధ్యం ప్రయాణం మొదలు పెట్టినప్పుడు నల్లేరుపై నడకలా కొనసాగలేదు. వనరుల కొరతతో సహా అనేక అడ్డుకులు ఎదుర్కోవలసి వచ్చింది. ఆవులు ఆరోగ్యంగా ఉండేలా, వ్యాధులు బారి నుంచి వాటిని రక్షి ంచడం కూడా పెద్ద సవాలుగా మారింది. పాడిపరిశ్రమలో వ్యాక్సినేషన్ పరిశుభ్రాత

ఎంతో కీలకు అంటున్న రేణు వారికి క్రమం తప్పకుండా టీకాలు వేయించడం నుంచి శుభ్రమైన వాతావరణం ఉండేలా ఎంతో సమయాన్ని వెచ్చించింది. ఆవులకు నాణ్యత గల పశుగ్రాసాన్ని అందించడంపై దృష్టి పెట్టారు. కఠోర శ్రమ, అంకితదావం, సృజనాత్మకతతో దేశవ్యాప్తంగా రైతులు, మహిళలకు ఆదర్శంగా నిలిచిన రేణు సంగ్వాన్ ప్రతిష్టాత్మకమైన 'జాతీయ గోపాల్ రత్న

# ఆత్మీయ అమృత నేస్తం



**తెలుగు పంచాంగం ప్రకారం రోజులో కొంత సమయాన్ని అమృత ఘడియలు' అంటారు. కొందరికి మాత్రం ఆత్మీయులు దగ్గర ఉంటే ఎప్పుడూ అమృత ఘడియలే, మహారాష్ట ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన దేవేంద్ర ఫడ్నవీస్‌కు అమృత భార్య మాత్రమే కాదు.. ఆత్మీయ నేస్తం ప్రముఖ రాజకీయ నాయకుడి భార్యగానే కాదు.. 'మల్టీ టాలెంటెడ్ స్టార్' గా ఎంతో గుర్తింపు తెచ్చుకుంది అమృత ఫడ్నవీస్.**

మీరు ఎప్పుడూ ఇంత ఉత్సాహంగా ఎలా ఉండగలుగుతున్నారో మాకు తెలుసు అంటారు సన్నిహితులు దేవేంద్ర ఫడ్నవీస్తో సరదాగా, ఆ రహస్యంలో 'అమృత' పేరు దాగి ఉంది. దేవేంద్ర భార్య అయిన అమృత మల్టీటాలెంట్‌కు మారుపేరు. నిత్య ఉత్సాహానికి కెరాఫ్ అడ్రస్, ఫైనాన్స్, మ్యూజిక్, యాక్టింగ్, స్పోర్ట్స్ పలు రంగాల్లో ప్రతిభ చాటుకున్న అమృత ఫడ్నవీస్ సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటుంది. నాగపూరుకు చెందిన అమృత డిగ్రీ వరకు అక్కడే చదువుకుంది. పుణెలో ఎంబీఏ చేసింది. యాక్సిస్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ క్యాషియర్‌గా ఆమె ఉద్యోగ ప్రస్థానం మొదలైంది. అమృతకు చిన్నప్పటి నుంచి సంగీతం శాస్త్రీయ అంటే, ఇష్టం. తన గానంతో శ్రోతల ప్రశంసలు అందుకునేది. ప్రకాష్ సినిమాకై గంగా జలల్లో ఒక పాట కూడా పాడింది. సామాజికంతో కూడిన పాటలను రూపొందించడంలో ముందు ఉండే అమృత నది కాలుష్యం నుండి గృహహింస వరకు ఎన్నో సందేశాల పాటలు అలపించింది. స్త్రీ సాధికారతను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక పాటలను రూపొందించింది. ఆపదలో ఉన్న ప్రజలు, అణగారిన వర్గాల పిల్లల సహాయం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. అమృత ప్రతిభలో పాటే కాదు ఆట కూడా ఉంది. స్టేట్‌లెవెల్ టెన్నిస్ ప్లేయర్గా అండర్ 16 టోర్నమెంట్స్లో ఆడింది. "షల్ మీడియా స్టార్‌గా కూడా బాగా పాపులర్ అయిన అమృతకు మిలియన్ ఇన్‌స్టాగ్రామ్‌లో 1.1ల ఫాలోవర్లు ఉన్నాయి. సామాజిక కోణంలో ఆమె ఇన్‌స్పైరింగ్ పోస్ట్‌లకు లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. కెరీర్, కుటుంబాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్న అమృత దేవేంద్ర ఫడ్నవీస్‌కు అక్షరాల ఆత్మీయ నేస్తం. పెళ్లికి మొదట్లో భయపడింది! దేవేంద్ర అమృత వివాహం ప్రేమ వివాహం అనుకుంటారు చాలా మంది, కానీ వారిది పెద్దలు కుదిర్చిన పెళ్లి, అమృత తండ్రి శరద్ రానాడే, తల్లి చారులత... ఇద్దరూ వైద్యులే, అయితే తమలాగే కూతురు కూడా డాక్టర్ కావాలని అనుకోలేదు. కుమార్తెకు స్వేచ్ఛ ఇచ్చారు.



ఇక పెళ్లి విషయానికి వస్తే... పెళ్లికి ముందు దేవేంద్ర, అమృత ఒకరికొకరు అపరిచితులు. వీరిని ఒక కామన్ ఫ్రెండ్ శైలేష్ జోగ్లేక్ ఇంట్లో పెళ్లి కోసం తీసుకువచ్చారు పెద్దలు. ప్రస్తుతం దేవేంద్ర శాసనసభ్యుడు అయ్యాడు, రాజకీయ నాయకుడిని పెళ్లి చేసుకోవడం గురించి మొదట్లో భయపడ్డాను. అయితే ఆయన నిరాడంబర వ్యక్తిత్వంతో నాలో భయం ఎగిరి పోయింది. నా అభిప్రాయం మారి పోయింది అని భర్త దేవేంద్ర గురించి చెబుతుంది అమృత. చాలామంది రాజకీయనాయకులలాగే దేవేంద్ర కూడా గంభీరంగా కనిపిస్తాడు. ఆయన సరదాగా ఉండేలా, అదేపనిగా నవ్వేలా చేయడం అంటే ఆషామాషీ కాదు. అయిననూ... శ్రీమతి అమృత భర్త దేవేంద్రను నవ్విస్తూ ఉంటుంది.. ఒక్కమాటలో చెప్పాలంటే ఆయన పెదాలపై కనిపించే నవ్వు... అమృత సంతకం! □

# చలికాలంలో స్టైల్‌గా!



అందంగా, స్టైల్‌గా కనిపించాలా... అయితే మీ దగ్గర 'కేప్' అందంగా ఉండాల్సిందే. ఫ్యాషనిస్టులు ఈ సూత్రం మనకే కాదు... ప్రపంచవ్యాప్తంగా అందరికీ వర్తిస్తుంది. ఇంగ్లండ్ శిలలో రాణుల ఫొటోలు... అమెరికన్ పురాతన చిత్రాలు ఎప్పుడైనా గమనించారా? వాటిలో తప్పక చిత్రాల్లో కనిపించేది కేప్! నాటి ఫ్యాషన్... ప్రస్తుత కాలానికి తగ్గట్టుగా మారుతూ వస్తోంది. రోజువారీ దుస్తులైనా... మెరిపించాల్సిన వేడుకలైనా చక్కగా నప్పేయడం దీని ప్రత్యేకత. చలివేళ... దుస్తులేవైనా స్వెటర్ మాటున దాగాల్సిందే! ఇలాంటప్పుడు ఫ్యాషన్ గురించి ఏం ఆలోచిస్తామన్న సందేహమా? ఇదిగో ఇలా జాకెట్లను తెచ్చేసుకుంటే సరి. షర్ట్, కుర్తీ, స్కర్ట్, జీన్స్... దేనిమీద వేసినా ఆకర్షించడం ఖాయం. ఫార్మల్, ఇన్ఫార్మల్ దుస్తులతోనూ జత కట్టేస్తుంది. ఆక్రిలిక్, వెల్వెట్, సెరెనెడ్, ప్రింటెడ్, ఉలెన్... ఇలా బోలెడు స్టైల్స్‌లో...భిన్న వస్త్రరకాల్లో దొరుకుతోంది. మీకు తగినదేదో ఎంచుకోవడమే తరవాయికి ఇంకేం. వార్డ్‌రోబ్‌లో చోటిచ్చేయండి. చలి నుంచి రక్షిస్తూ. . స్టైలిష్ లుక్‌నీ అందిస్తున్న ఈ కేప్‌ల్లో మీ ఓటు దేనికో !





ఫ్యాషన్ ఫ్యాషన్

# ఈ స్క్రబ్స్‌తో చేతులు కోమలం..



ఇంటి పని, వంట పని, గిన్నెలు తోమడం, బట్టలుతకడం.. వంటి రోజువారీ పనుల కారణంగా పదే పదే చేతులు నీళ్లలో నాని మరింత పొడిగా తయారవుతాయి. ఫలితంగా దురద, మంట పుట్టడం, అలర్జీలు.. వంటి సమస్యలొచ్చే అవకాశం ఉంది. మరి, వీటి నుంచి బయటపడాలంటే ఇంట్లో లభించే కొన్ని పదార్థాలతో స్క్రాబ్స్ తయారుచేసుకొని వాడితే ఫలితం ఉంటుందంటున్నారు సౌందర్య నిపుణులు. మరి, చేతుల్ని తేమగా, కోమలంగా మార్చే ఆ న్యాచురల్ స్క్రాబ్స్ ఏంటో తెలుసుకొని, మనమూ ట్రై చేసేద్దామా..! టేబుల్‌స్పూన్ ఓట్మీల్ పొడి, అర టేబుల్‌స్పూన్ కొబ్బరి నూనె.. ఈ ఉత్పత్తులను బాగా కలుపుకొని చేతులు, మణికట్టుపై మాస్క్ అప్లై చేసుకోవాలి. పావుగంట పాటు అలాగే ఉంచుకొని ఆపై గోరువెచ్చటి నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది. ఓట్మీల్ చర్మానికి తేమనందించి కోమలంగా మార్చుతుంది. ఈ ప్యాక్ను రోజూ ప్రయత్నించవచ్చు. ఓట్మీల్ పొడిని ఇలా కూడా ఉపయోగించవచ్చు. ఒక టొమాటోను రెండు ముక్కలు చేసి.. ఒక ముక్కను ఓట్మీల్ పొడిలో అద్దాలి. దాంతో చేతిపై, మణికట్టుపై పదిహేను నిమిషాల పాటు మర్దన చేయాలి. ఆపై మరో టొమాటో ముక్కను ఇంతకుముందులాగే ఓట్మీల్ పొడిలో ముంచి మరో చేతిపై రుద్దుకోవాలి. తర్వాత చల్లటి నీటితో కడిగేసుకుంటే సరి. రెండు టేబుల్ స్పూన్ల చక్కెరలో ఐదారు చుక్కల విటమిన్ 'ఇ' నూనె వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని చేతులు, మణికట్టుపై అప్లై చేసి రెండు నిమిషాల పాటు మృదువుగా రుద్దుకోవాలి. ఆ తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి. విటమిన్ 'ఇ' డ్యామేజ్ అయిన చర్మాన్ని రిపేర్ చేసి తిరిగి ప్రకాశవంతంగా మార్చుతుంది. □

# నోడ్యులార్ టి.బి.-2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**రకాలు** : నోడ్యుల్ సైజ్, సంఖ్య, కణజాలాన్ని బట్టి అనేక రకాలుగా ఉంటాయి. నోడ్యుల్ రకాన్ని బట్టి సాలిడ్ వబ్‌సాలిడ్ మరియు లిక్విడ్ రకాలని, నోడ్యుల్ సంఖ్యని బట్టి సింగిల్ మరియు మల్టీపుల్ నోడ్యూల్ అని, లంగ్ కణజాలాన్ని బట్టి సబ్‌ప్లూరల్ నోడ్యుల్స్, బ్రాంఖియల్ నోడ్యుల్స్, సెంట్రీలోబ్యురార్ నోడ్యుల్స్, కాస్టోకాండ్రియల్ నోడ్యుల్స్, పలోశనరీ నోడ్యుల్ అని వివిధ రకాల పేర్లతో వ్యవహరిస్తారు. అంతేగాకుండా నిరుపాయకరమైన నోడ్యూల్స్ మరియు ప్రాణాంతకరమైన నోడ్యుల్స్ అని రెండు రకాలుగా కూడా పరిగణించవచ్చు. **రిస్క్:** పోషకాహార లోపం ఉన్నవారిలో కేన్సర్, హెచ్ఐవి. డయాబెటిక్స్, రోగనిరోధక శకినత తక్కువగా ఉన్నవారిలో వృద్ధుల్లో ముఖ్యంగా 50-80 సంవత్సరాల వారిలో, రేడియేషన్ థిరపీ తీసుకుననవారిలో వంశ చరిత్రలో కేన్సరల్ వ్యాధి ఉన్నప్పుడే, కొన్ని రకాల వృత్తి పనులవారిలో (బొగ్గు, కాటన్ మిల్స్‌లో పనిచేసేవారు), కార్టికోస్టిరాయిడ్ థిరపీ తీసుకునేవారిలో . క్షయవ్యాధికి సరైన చికిత్స తీసుకోకపోయినా, ధూమపానం, ఆల్కహాల్, డ్రగ్స్, వంటి మత్తుపదార్థాలు తీసుకునేవారిలో నోడ్యురార్ టి.బి. వచ్చే అవకాశం ఉంది. **వ్యాధి లక్షణాలు:** అలా మందిలో ఎటువంటి లక్షణాలు కన్పించవు. అరుదుగా నోడ్యుల్స్ సైజ్ పంఖ్యను రకాన్ని బట్టి దగ్గు, ఛాతీ నొప్పి, పిల్లికూతులు ఆయాసం, నీరసం, అలసట, గొంతు బొంగురుపోవడం, ఆకలి లేకపోవడం. బరువు తగ్గడం,. దగ్గినపుడు రక్తం పడడం తయాచుగా నబ్రాంకైటిస్, న్యూమోనియా ఒకరిలో ఉన్న మరొకరిలో ఉండకపోవడం విశేషం. **కాంప్లికేషన్స్ :** ట్యూబర్‌కులస్ ఎఫ్యూజన్, ఎంఫైమా లంగ్ కేన్సర్ న్యూమోనియా వంటి కాంపికేషన్స్ ఏర్పడతాయం . **వ్యాధి నిర్ధారణ :** గళ్ళ పరీక్ష, నబ్రాంకోస్కోపీ, పెట్‌స్కాన్ ఎక్స్‌రే, సిటిస్కాన్, లంగ్ నీడిల్ బయాప్సీవంటి పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చు. **చికిత్స-జాగ్రత్తలు :** తగిన విశ్రాంతి అవసరం తగిన ఆంటిబయోటిక్స్ లేదా క్షయకు చికిత్స చేయాల్సి ఉంటుంది. కొలాప్స్ థిరపీ ఇప్పించాలి. ధూమపానం, ఆల్కహాల్ వంటి దురాలవాట్లు మానివేయాలి. బ్రీతింగ్ ఎక్స్‌ర్‌సైజ్‌లు, యోగా, నడక, రన్నింగ్, లంగ్ ఎక్సర్‌సైజ్‌లు చేయడంలో పాటు వేడి ఆవిరి పట్టడం, గోల్డ్‌మిల్క్ తీసుకోవడం చేయాల్సి ఉంటుంది. సాధారణంగా వృద్ధుల్లో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండడం వల్ల తగిన పోషకాహారాన్ని సమపాళ్లలోన తీసుకోవాలి. డయాబెటిస్, బిపి గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధుల్ని కంట్రోల్‌లో ఉంచుకోవాలి. వ్యాధికి తగిన వ్యాధి నిర్ధారుణ సకాలంలో చేసినట్లయితే వ్యాధిలక్షణాల్ని, కాంప్లికేషన్స్ ఏర్పడకుండా సత్వరమే నివారణ చేసినప్పుడు నోడ్యులార్ టి.బి. రాకుండా నివారించడంలో ఎటువంటి అతిశయోక్తి లేదనడంలో సందేహం లేదు. **హోమియో చికిత్స :** ఫాస్పరస్: వంగిపోయిన నడులతో, కృశించి పోయిన ఛాతీతో రక్తహీనత, నీళ్ల, విరేచనాలతో తరచు బాధపడే వారికిది మంచి మందు బ్రాంకైటిస్‌తో వచ్చునట్టి క్షయ వ్యాధిలో ఊపిరితిత్తివాపు ఛాతీలో నొక్కిచునర్నట్లు బాధగా ఉంటుంది. **ట్యూబర్‌క్యులినమ్ :** తరచు జలుబు, దగ్గు, పిల్లి కూతలతో బాధపడే వారిలో, వంశ చరిత్రలో కేన్సర్ టి.బి. ఉన్నప్పుడు దీన్ని ఇంటర్ కరెంట్ మెడిసిన్‌గా వాడవచ్చు. కాలీసల్ఫ్: పసుపుపచ్చని స్రావాలతో కూడిన బ్రాంకైటిస్, క్షయ వ్యాధికిది మంచి మందు. ఉబ్బసంతో శ్వాస కష్టంగా ఉండే చర్మరోగులకిది మంచి మందు. **కాలీకార్బ్:** రక్తహీనతతో, నిస్త్రాణతో అధిక చెమటలతో ఛాతీకి నీరు పట్టడం వల్ల దగ్గు విడిచి విడిచి రావడం, ఊపిరాడకపోవడం ఊపిరిని వదిలినపుడు ఛాతీలో బిగపట్టినట్లుండే నోడ్యులార్ టి.బి. ఉన్నవారికిది మంచి మందు. ఇవేగాక కాలీ అయోడ్, రోడ్‌డెంనరడాన్, అయోడియం ఇపికాక్ లైకో, లైకో, నేట్రం సల్ఫ్, నేట్రంమూర్ హోమియో మందుల్ని లక్షణానుసారం, రోగి తత్వాన్ని బటదఇవైద్య పర్యవేక్షణలో వాడాల్సి ఉంటుంది. □

# సుబ్రహ్మణ్య షష్ఠి

ఆధ్యాత్మికం

గణేశుడు గణాలన్నిటికీ రాజైతే కార్తికేయుడు సర్వసైన్యాధ్యక్షుడు. మన శరీరంలో కుడివైపున ఉండే పింగళా నాడిని ప్రభావితం చేసే శక్తికి ప్రతీకగా ఉంటాడు. ఆ శక్తి మన ప్రాణశక్తితో అనుసంధానమై ఉంటుంది. కార్తికేయుడి అనుగ్రహం పొందడం వల్ల... తేజస్సు, చక్కటి క్రియాశీలత, చెడుని అంతమొందించే అంతర్గత దైవశక్తి లభిస్తాయి. పూర్వం తారకాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మ దేవుడి గురించి కఠోరమైన తపస్సు చేశాడు. బ్రహ్మదేవుడు ప్రత్యక్షం అయ్యాక తనకు మరణం లేకుండా వరం ఇవ్వాలని కోరాడు. అలాంటి వరం సాధ్యం కాదని బ్రహ్మదేవుడు చెప్పగా... తారకాసురుడు బాగా ఆలోచించి, శివుడి కుమారుడి చేతిలో మాత్రమే మరణించే వరం ఇవ్వాలని అడిగాడు. ఎందుకంటే ఆ సమయానికి శివుని భార్య సతీదేవి అగ్నిలోకి దూకి ఆత్మార్పణ చేసుకుంది. ఆ బాధతో శివుడు హిమాలయాల్లో తపస్సులో లీనమై ఉన్నాడు. శివుడు తపస్సును భగ్నం చేసే సాహసులెవరూ లేరు. ఒకవేళ శివుడు తపస్సు నుంచి బయటకు వచ్చినా... ఆయనకు భార్య లేదు కాబట్టి కుమారుడు కలిగే అవకాశం లేదని తారకాసురుడు భావించాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని అనుగ్రహించాడు. కుమారస్వామి జననం...ఆ తరువాత తనను చంపేవారెవరూ లేరనే గర్వంతో తారకాసురుడు విర్రవీగాడు. ముల్లోకాలను తన దారుణ కృత్యాలతో గడగడలాడించాడు. దేవేంద్రుణ్ణి తరిమేసి స్వర్గలోక ఆధిపత్యాన్ని తీసుకున్నాడు. అప్పుడు తమకు తరుణోపాయం సూచించాల్సిందిగా దేవతలందరూ నారదుణ్ణి వేడుకున్నారు. సతీదేవి పర్వతరాజైన హిమవంతుడి కుమార్తెగా... పార్వతి పేరుతో మళ్ళీ జన్మించిందని, ఆమె శంకరుడికి పత్ని అవుతుందని నారదుడు చెప్పాడు. ఆ తరువాత దేవతలందరూ కలిసి సప్తర్షుల సాయంతో శివ పార్వతులకు వివాహం జరిపించారు. వారి సంతానమే కుమారస్వామి లేదా కార్తికేయుడు. ఆరు ముఖాలు ఉంటాయి కాబట్టి ఆయనకు షడాననుడు, షణ్ముఖుడు అని, నెమలి ఆయన వాహనం కాబట్టి వాహనుడు అని, ఋషి పత్నులైన కృత్తికల దగ్గర పెరగడం వల్ల కృత్తికాసూనుడు, కార్తికేయుడు అనే నామాలు ఏర్పడ్డాయి. ఆయనను సుబ్రహ్మణ్యస్వామి, మురుగన్, వేలాయుధన్, దండపాణి.. ఇలా అనేక పేర్లతో పిలుస్తారు. □

# చక్కని ముఖాకృతి కోసం

సెలబ్రిటీల ముఖాలు చాలా ప్రకాశవంతంగా కనిపిస్తున్నాయి. వాళ్ల ముఖాల్లో అంత ఎలా సాధ్యమవు తోంది? అందరికి వ్యక్తిగతంగా ఏవేవో టిలు ఉపాదాల ఇటావే వాళ్లముఖాల్లో కనిపించకుండా భలే ప్రశాం తంగా నిర్మలంగా కనిపిస్తున్నాయి. అరుకు ట్యూటీ పార్లర్లు, ఫేస్ క్రీంలు అంటున్నారు నిపుణులు సినీస్టార్లు ప్రముఖులు, వర్కౌట్లు, వ్యాక్రమాలతో పాటు ఫి యోగా కూడా చేస్తారని, వారి దైవదిన జీవితంలో భాగస్వామ్యమ వుతారు. అదే వారి అందమైన ముఖాకృతిది.




**ఎలా చేస్తారంటే..?.**

రోజుల్లో ఏస్ యోగా చాలామంది సెలబ్రిటీలకు అష్టమైన వర్కౌటీగా మారింది. ఇది ప్రకాశవంతంగా కనిపించేలా చేయడమే గాక చెక్కిన ముఖాకృతి ఉంటుంది. ముఖ్యంగా వృద్ధాప్య లక్షణాలు కనిపించనివ్వదు. అలాగే ముడతలను నివారిస్తుంది. ఈ ఫేస్ యోగా ముఖం. మొత్తం 57 కండరాలను బలోపేతం చేస్తుంది. అంతేగాదు రక్తప్రసరణ మెరుగ్గా ఉంచి చర్మ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని నిపుణులు చెబుతునా ముఖానికి మంచి మసాజ్‌లా ఉండి సెలబ్రిటీల మాదిరి ముఖాకృతిని పొందేలా చూస్తారు.

**ఎలా చేయాలంటే..** ముఖపై సున్నితంగా టర్ చేయి ముదిటి కండరాల నుండి ఒత్తిడిని విడుదల చేయడానికి రక్త ప్రసరణను నిల్పడానికి తోడ్పడుతుంది. అలాగే కోపాన్ని ఉపయోగపడు తుంది. రెండు చేతులను మొదటిపై నుంచి మెడ వరకు సుతి మెత్తగా టచ్ చేస్తూ పోవాలి. కళ్లకు సంబందించిన వ్యాయామం. కళ్లను పెద్దవిగా చేసి అటు ఇటూ తిప్పడం. అలాగే కొద్దిసేపు గుండ్రంగా తిప్పడం చేయాలి. కళ కండరాలను బలపరుస్తుంది. కనురెప్పలు కుంగిపోకుండా చేస్తుంది. కిస్సింగ్ అండ్ స్మైలేజర్ పోస్ ముఖాన్ని ఇంటి పైడవు చూస్తున్నట్లుగా పైకెత్తాలి. ఈ భంగిమలో పైకి చూస్తూ. కాసేపు నవ్వడం, కిస్‌గా గడ్డం పైదడు వంటిదివృద్ధాప్య సమస్యలకు చక్కటి సహజసిద్ధమైన పరిష్కారం చర్మపు స్థితిస్థాపకతను పెంచుతుంది. ముడతలను తక్కువగా. ధృడమైన యవ్వన రూపాన్ని అందిస్తుంది. ముఖ ఉదిక్తతను తగ్గించి, ఉబ్బడాన్ని నివారిస్తుంది. ఎముకలను చక్కటి ఆకృతిలో ఉండేలా చేస్తుంది. కను రెప్పలు వంగిపోకుండా నివారిస్తుంది. □

# ముగ్గులకు ఆహ్వానం



**ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.**

**సూచనలు :**

★ గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
★ ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
★ మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
★ ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
★ ముగ్గులు క్లియర్‌గా, రంగులతో కనిపించాలి.
★ మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

**ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.**

**Gmail: cheli@vaartha.com**

7-12-TERA PAGE 8.qxd:7-12-TERA PAGE 8.qxd 1/1/02 6:33 AM Page 1



పుష్ప ది రైజ్, యానిమల్ బ్లాక్ బస్టర్ హిట్లతో రష్మిక మందన్న

# డిసెంబరు నా లక్కీ మంత్


రష్మిక మందన్న

నేషనల్ స్టార్‌గా మారింది. సామీ అంటూ అందర్నీ కట్టిపడేసిన శ్రీవల్లి ʻపుష్ప ది రూల్ʼలో ఎలా ఉంటుందా? అనే ఆసక్తి ఆమె అభిమా నుల్లో నెలకొంది. **డిసెంబరు..నా లక్కీమంత్** పుష్ప ది రైజ్, యానిమల్ బ్లాక్‌బస్టర్ హిట్లతో రష్మిక మందన్న నేషనల్ స్టార్‌గా మారింది. సామీ అంటూ అందర్నీ కట్టిపడేసిన శ్రీవల్లి పుష్ప ది రూల్‌లో ఎలా ఉంటుందా? అనే ఆసక్తి ఆమె అభిమానుల్లో నెలకొంది. దక్షిణాది, ఉత్తరాది చిత్రాల్లో తీరిక లేనంతగా బిజీగా ఉన్న ఈ పాన్ ఇండియా స్టార్ ఇటీవల పంచుకున్న కబుర్లివి.. **పుష్ప తొలిరోజు..**పుష్ప సెట్‌లో అడుగుపెట్టిన మొదటిరోజు.. బన్నీని కలుద్దామని ఆయన కోసం వెతికాను కానీ ఎక్కడా కనిపించలేదు. కట్ చేస్తే.. ఆయన ఎదురుగానే నిల్చొని ఉన్నారు. మేకప్, హెయిర్‌స్టైల్ వల్ల పుష్పరాజ్ గెటప్‌లో ఆయన్ని అస్సలు గుర్తుపట్ట లేకపోయా. అచ్చంగా శ్రీవల్లి గెటప్‌లో, మేకప్ లేకుండా ఉన్న నన్ను కూడా ఎవరూ గుర్తుపట్టలేకపోయేవారు. కొంతమంది అయితే నేరుగా నా దగ్గరకే వచ్చి రష్మిక ఎక్కడ అని అడిగేవారు. ఇలాంటి అనుభవం అదే తొలిసారి. **ఎంత బిజీగా ఉన్నా..** ఎంత బిజీ షెడ్యూల్స్ ఉన్నా వర్కవుట్స్ అస్సలు మిస్సవ్వను. మొదట్లో వర్కవుట్స్, ఆహార నియంత్రణ ఎవరికైనా చాలా కష్టంగా అనిపిస్తుంది. కానీ ఒక్కసారి అలవాటు చేసుకుంటే అద్భుతాలు గమనించొచ్చు. సహజంగానే ప్రయాణాలంటే నాకు చాలా ఇష్టం. కాస్త విరామం దొరికితే విదేశాల్లో వాలిపోతా. **మితిమీరితే ఊరుకోను** యానిమల్ విడుదల య్యాక నా గురించి చాలా రకాలుగా ట్రోల్ చేశారు. ఒక డైలాగ్ దగ్గర నా ఎక్స్‌ప్రెషన్ బాగాలేదని సోషల్ మీడియాలో విమర్శించారు. నటిగా అరంగేట్రం చేసినప్పటి నుంచి నాపై ఈ విమర్శల దాడి జరుగుతూనే ఉంది. మొదట్లో ఇలాంటివి చూసి బాధపడేదాన్ని. దేనికైనా ఒక పరిమితి ఉంటుంది. అది మితిమీరితే మాత్రం నా స్టైల్‌లో ఘాటుగా స్పందిస్తా. నా జీవితం పూలపాన్పేమీ కాదు. చిన్నతనంలో దుర్భరమైన పేదరికం అనుభవించా. నాన్న చేసిన వ్యాపారాలు ఒక్కసారిగా నష్టాల్లో కూరుకుపోవడంతో కొన్నేళ్ల పాటు తీవ్ర ఇబ్బందులు పడ్డాం. ఆ సమయంలో ఇంటిని నడిపించేం దుకు నాన్న చాలా కష్టపడ్డారు. ఇంటి అద్దె కూడా చెల్లించలేని స్థితికి వచ్చేశాం. దాంతో ఇల్లు ఖాళీ చేయమని యజమాని ఒత్తిడి పెట్టేవారు. అలా అద్దె కట్టలేక ప్రతీ రెండు నెలలకొకసారి ఇల్లు మారుతూనే ఉండేవాళ్లం. **కన్నీళ్లు ఆగలేదు** యానిమల్‌లో రణ్‌బీర్‌ను కొట్టే సన్నివేశం నటిగా నాకొక సవాల్ అనిపించింది. ఆ సన్నివేశంలో భావోద్వేగాలు బలంగా పండాలని, చాలా సహజంగా సీన్ రావాలని దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా చెప్పారు. కేవలం ఆ ఒక్క మాటే నేను గుర్తుపెట్టుకున్నా. ʻయాక్షన్ʼ అనగానే రణ్‌బీర్ మీద కేకలు వేస్తూ, కోపం తో అతడి చెంపపై కొట్టా. షాట్ ఓకే అని దర్శకుడు చెప్పినానాకన్నీళ్లు మాత్రం ఆగలేదు. బాగా ఏడ్చేశా. దాదాపు ఎనిమిది నిమిషాల నిడివి గల ఆ సన్నివేశాన్ని కేవలం సింగిల్ టేక్‌లో పూర్తి చేశా.

# 'జాట్' టీజర్ విడుదల

**బాలీవుడ్ సూపర్ స్టార్** సన్నీ డియోల్ యాక్షన్‌ప్యాక్డ్ మూవీ జాట్ కోసం మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో ఫస్ట్ టైం కొలాబరేట్ అయ్యారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్‌తో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్ సినిమాపై ఎక్సయిట్మెంట్ మరింతగా పెంచింది. టీజర్ రెండు పాత్రల మధ్య సాగే డైలాగ్ తో ప్రారంభమవుతుంది, వారిలో ఒకరు పోలీసు ఆఫీసర్. డైలాగ్ హీరో నటోరియస్ నేచర్, శత్రువులను భయపెట్టే విధ్వంస మార్గాన్ని తెలియజేస్తోంది. విలన్స్ చేతులు, కాళ్లను గొలుసులతో కట్టి ఉంచిన సన్నీ డియోల్ క్యారెక్టర్ ఇంటెన్స్ ఇంట్రడక్షన్ ని ప్రజెంట్ చేస్తోంది.టీజర్‌లోని చాలా మూమెంట్స్ సన్నీ డియోల్ ఫిజిక్ ప్రజెన్స్, ఇంటెన్స్ క్యారెక్టర్ గురించి తెలియజేస్తున్నాయి. మ్యాసీవ్ ఫ్యాన్‌ని ఉపయోగించి ఫైట్ సీక్వెన్స్ అదిరిపోయింది. రణదీప్ హుడాను మెయిన్ విలన్‌గా పరిచయం చేయడంతో టీజర్ థ్రిల్లింగ్ నోట్‌తో ముగిసింది. రాపిడ్‌ఫైర్ యాక్షన్, స్టన్నింగ్ విజువల్స్‌తో టీజర్ రోలర్‌కోస్టర్ రైడ్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. ప్రతి సన్నివేశంతో ఆడియన్స్‌ని సీట్ ఎడ్జన ఉంచుతుంది. గ్లింప్స్ సూచించినట్లుగా, సన్నీ డియోల్, రణదీప్ హుడా మధ్య ఇంటెన్స్ పేస్ ఆఫ్ మెయిన్ హైలైట్‌లలో ఒకటి. దర్శకుడు గోపీచంద్ మలినేని మాస్‌అప్పీలింగ్ యాక్షన్‌ని తీయడంలో తన స్కిల్ అద్భుతంగా చూపించారు. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లపై నిర్మించిన ఈ సినిమా నిర్మాణ విలువలు అత్యద్భుతంగా వుంటాయి. థమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ యాక్షన్‌ని ఎలివేట్ చేసింది. రిషి పంజాబీ అద్భుతమైన సినిమాటోగ్రఫీ ప్రతి యాక్షన్ సన్నివేశాన్ని బ్రెత్ టేకింగ్ విజువల్ గా నిలిపింది. హార్డ్ హిట్టింగ్ డైలాగ్స్, ఎక్స్‌ఫ్లోజివ్ యాక్షన్, పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో టీజర్ మాస్ ఫీస్ట్‌ను అందిస్తుంది. ఈ చిత్రంలో వినీత్ కుమార్ సింగ్, సయామి ఖేర్, రెజీనా కసాండ్రా కీలక పాత్రలు పోషిస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్‌ను పర్యవేక్షించగా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేస్తున్నారు. పీటర్ హెయిన్, అన్ల్ అరసు, రామ్ లక్ష్మణ్, వెంకట్ యాక్షన్ కొరియోగ్రాఫర్‌లు వర్క్ చేస్తున్నారు. ఏప్రిల్ 2025 వేసవిలో ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది. తారాగణం: సన్నీ డియోల్, రణదీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్, సయామి ఖేర్, రెజీనా కసాండ్రా, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: గోపీచంద్ మలినేని, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, టిజి విశ్వ ప్రసాద్, బ్యానర్లు: మైత్రి మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంగీతం: థమన్ ఎస్, డీవోపీ: రిషి పంజాబీ ఎడిటర్: నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: బాబా సాయి కుమార్ మామిడిపల్లి, జయ ప్రకాష్ రావు (జేపీ), యాక్షన్ కొరియోగ్రాఫర్: పీటర్ హెయిన్, అన్ల్ అరసు, రామ్ లక్ష్మణ్, వెంకట్, డైలాగ్స్: సౌరభ్ గుప్తా, సాయి మాధవ్ బుర్రా, రైటింగ్ టీం: ఎం వివేక్ ఆనంద్, నిమ్మగడ్డ శ్రీకాంత్, శ్రీనివాస్ గవిరెడ్డి, మయూఖ్ ఆదిత్య కృష్ణ కాస్ట్యూమ్ డిజైనర్లు: భాస్కీ (హీరో), రాజేష్ కమర్సు, పబ్లిసిటీ డిజైనర్: గోపి ప్రసన్న పీఆర్వో: వంశీశేఖర్ మార్కెటింగ్: ఫస్ట్ షో.



# 'మన దేశం'కు 75 యేళ్లు

**నటరత్న పద్మశ్రీ డా. యన్.టి. రామారావు** నటించిన ప్రప్రథమ చిత్రం మన దేశం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా డిసెంబర్ 14వ తేదీన విజయవాడలో ఒక వేడుకను చేయుటకు నిర్ణయించడమైనది. ఆ వేడుక ఏర్పాట్లను గురించి చర్చించుటకు తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి హైదరాబాద్ కార్యాలయంలో 04.12.2024వ తేదీన సాయంత్రం 4 గంటలకు తెలుగు చలన చిత్ర పరిశ్రమకు చెందిన తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి, తెలంగాణా స్టేట్ చలన చిత్ర వాణిజ్య మండలి, తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్, తెలుగు సినీ రైటర్స్ అసోసియేషన్, తెలుగు సినీ దర్శకుల సంఘం ప్రతినిధి అందరూ కలిసి పై వేడుకను గురించి వివరముగా చర్చించడం జరిగినది. ఈ వేడుకకు సినీ ప్రదర్శకులు, సినీ పంపిణీ దారులు, సినీ నిర్మాతలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనుటకు నిర్ణయించడమైనది.



# చీరకట్టులో ఒదిగిపోయిన మీనాక్షి చౌదరి..

**మీనాక్షి చౌదరి..** ఇటీవల కాలంలో ఇండస్ట్రీలో బాగా వైరల్ అవుతున్న హీరోయిన్. అమ్మడు సోషల్ మీడియాలో కూడా తన గ్లామర్‌తో సరికొత్త స్టిల్స్‌తో ఎంతగానో ఎట్రాక్ట్ చేస్తోంది. ఇక తన తాజా గ్లామర్ ఫోటోషూట్‌తో సోషల్ మీడియాలో సంచలనం సృష్టించారు. ఎర్రటి చీరలో తన అందాల ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్న ఆమె, టాలీవుడ్‌లో నటిగా మాత్రమే కాదు, ఒక ఫ్యాషన్ ఐకాన్‌గా కూడా ఎదిగారు. నాజూకైన చిరునవ్వు, చీరకట్టులో ఒదిగిపోయిన ఆమె నడుము అందంతో ఫాలోవర్స్ మనసులను దోచేస్తోంది. ఈ ఫోటోలు నెటిజన్లను తెగ ఆకర్షిస్తున్నాయి. హర్యానాలో జన్మించిన మీనాక్షి చౌదరి తన కెరీర్‌ను వెబ్ సిరీస్ అవుట్ ఆఫ్ లవ్‌తో ప్రారంభించారు. బాలీవుడ్‌లో అప్‌స్టార్ట్స్‌తో అరంగేట్రం చేసిన ఆమె, తరువాత తెలుగు సినీ పరిశ్రమలో అడుగుపెట్టారు. తన తొలి చిత్రం ʻఇచ్చట వాహనములు నిలుపరాదుʼలో నటనకు మంచి గుర్తింపు తెచ్చు కున్న ఆమె, తరువాత రవితేజ సరసన ʻఖిలాడీʼలో తన నటనతో ప్రేక్షకుల మనసును గెలుచుకున్నారు. ఆ తర్వాత అడివి శేష్‌తో చేసిన హిట్ 2 సినిమాతో మీనాక్షి తొలి సక్సెస్ అందుకున్నారు. ఈ చిత్రం ఆమెకు టాలీవుడ్‌లో ఒక మంచి గుర్తింపును తీసుకొచ్చింది. గుంటూరు కారం చిత్రంలో మహేశ్ బాబుతో కలిసి నటించి, ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సినిమా పెద్దగా హిట్ కాకపోయినా, మీనాక్షి గ్లామర్ పరంగా ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం మీనాక్షి చేతిలో అనేక ప్రాజెక్టులు ఉన్నా యి. ఇటీవల విడుదలైన లక్కీ భాస్కర్‌లో దుల్కర్ సల్మాన్ సరసన నటించి ప్రేక్షకుల మనసును దోచుకున్నారు. సినిమా విడుదలైనప్పటి నుంచి మీనాక్షి పేరు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. మీనాక్షి మరోసారి తన నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. నెక్స్ట్ వెంకటేష్ తో కలిసి నటించిన సంక్రాంతి వస్తున్నాం సినిమా రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇక పాన్ ఇండియా మూవీ మట్కాలో వరుణ్ తేజ్ సరసన కనిపించిన విషయం తెలిసిందే. అయితే ఆ సినిమా అంతగా క్లిక్ కాలేదు. ఇక లేటెస్ట్‌గా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలను చూస్తే ఆమె ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌పై ఎంత దృష్టి పెట్టిందో అర్థమవుతుంది.



# నల్ల చీరలో మెరిపించే అందం

**సంయుక్త మీనన్** ఇటీవలి ఫోటోషూట్ లతో మరింత అందంగా కనిపిస్తోంది. ఎప్పటికప్పుడు ఫ్యాషన్ ట్రెండ్‌కు తగ్గట్లే అమ్మడు ఫాలోవర్స్‌ను ఎట్రాక్ట్ చేస్తోంది. ఇక లేటెస్ట్‌గా బ్లాక్ శారీలో ఆమె అందం మరింత మెరిసిపోయింది. నాజూకైన డిజైన్ ఉన్న శారీ, సింప్లిసిటీతో కూడిన మేకప్ ఆమె అందాన్ని మరింత హైలైట్ చేసింది. ఈ ఫోటోల్లో ఆమె చూపించిన భావాలు, చిరునవ్వు నెటిజన్లను విశేషంగా ఆకర్షించాయి. స్టైలిష్ జువెలరీతో ఆమె మరింత గ్రేస్ చూపించింది. సంయుక్త మలయాళ చిత్రరంగంతో తన కెరీర్ ప్రారంభించింది. మొదట చిన్న సినిమాల ద్వారా క్రేజ్ అందుకుంది. ఇక టాలీవుడ్‌లో భీమ్లా నాయక్‌తో టాలీవుడ్‌లో అడుగుపెట్టింది. ఆ చిత్రంలో ఆమె నటనకు మంచి గుర్తింపు వచ్చింది. విరూపాక్ష, బింబిసార చిత్రాలు ఆమెకెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్స్‌గా నిలిచాయి. ఈసినిమాల్లో ఆమె టాలెంట్ ప్రేక్షకులను విశేషంగాఆకట్టుకుంది. సోషల్‌మీడియాలో సంయుక్త చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్ లో తనఫోటోలు షేర్ చేస్తూ ఫ్యాన్స్‌ను ఎంటర్టైన్ చేస్తుంది. సాధారణ అవుట్ ఫిట్స్‌లోనూ ఆమె నాజూకైన అందం స్పష్టంగా హైలెట్ అవుతోంది. ప్రతి ఫోటోలో ఆమె చూపించే స్టైల్, నడవడికకు నెటిజన్లు ఫిదా అవుతారు. సాంప్రదాయమైన దుస్తుల్లో కూడా ఆమె స్టైలిష్‌గా కనిపిం చడం విశేషం. ఇక అమ్మడి చేతిలో ప్రస్తుతం మంచి కంటెంట్ ఉన్న సినిమాలే ఉన్నాయి. ప్రస్తుతం నిఖిల్ హీరోగా రూపొందుతున్న స్వయంభు, శర్వానంద్‌తో లవ్ స్టోరీలో నటిస్తోంది. పవర్‌ఫుల్ లైనప్‌తో ముందుకువెళ్తూ బాలీవుడ్, మలయాళ చిత్రాల లోనూ అవకాశాలను అందుకుంటోంది. టాలీవుడ్‌లో ఆమెకు మంచి బ్రేక్ రావాలని అభిమానులు ఆశిస్తున్నారు. సంయుక్త తన టాలెంట్‌తో మరిన్ని విజయాలను సాధించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.



# సాగర్ పాత్రలో హీరో క్యారెక్టర్ లుక్ అదుర్స్

**ఉస్తాద్ రామ్ పోతినేని** వెర్సటైల్ యాక్టర్. క్యారెక్టర్లు, లుక్స్ పరంగా ఎప్పటి కప్పుడు డిఫరెన్స్ చూపించే హీరో. ఇప్పుడు మరో కొత్త లుక్, క్యారెక్టర్‌తో హీరోగా ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఆయన కథానాయకుడిగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో యువ దర్శకుడు మహేష్ బాబు పి తెరకెక్కిస్తున్న సినిమా హీరో క్యారెక్టర్ లుక్ విడుదల చేశారు. మహేష్ బాబు పి దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, రవి శంకర్ యలమంచిలి నిర్మిస్తున్న సినిమా హీరోగా రామ్ 22వది. ఇంకా టైటిల్ ఖరారు చేయలేదు. ఈ సినిమాలో సాగర్ పాత్రలో రామ్ నటిస్తున్నారు. ఆయన క్యారెక్టర్ లుక్ విడుదల చేశారు. మీకు సుపరిచితుడు.. మీలో ఒకడు.. మీ సాగర్ అంటూ రామ్ పాత్రను పరిచయం చేశారు దర్శకుడు మహేష్ బాబు. రామ్ క్యారెక్టర్ లుక్ చూస్తే.. వింటేజ్ ఫీలింగ్ కలుగుతుంది. పాత రోజుల్లో ఉపయోగించే సైకిల్, రామ్ లాంగ్ హెయిర్ అండ్ క్లీన్ షేవ్, అన్నిటికి మించి రామ్ ముఖంలో నవ్వు..ఫస్ట్‌లుక్ చూడగానే ఒక ఆహ్లాదకరమైన ఫీలింగ్ కలుగుతోంది. ఫస్ట్ లుక్ విడుదల చేయడంతో పాటు రెగ్యులర్ షూటింగ్ మొదలైందని దర్శక నిర్మాతలు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీలో షూటింగ్ జరుగుతోంది. రామ్ జంటగా భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా, ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: మధు నీలకందన్, మ్యూజిక్: వివేక్ మెర్విన్, సీఈవో: చెర్రీ, ప్రొడక్షన్ హౌస్: మైత్రి మూవీ మేకర్స్, ప్రొడ్యూసర్స్: నవీన్‌ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి, కథకథనం, దర్శకత్వం: మహేష్ బాబు పి.



# బాలీవుడ్‌లోకి పుష్ప విలన్

**పుష్ప చిత్రాలతో** ప్రతినాయకుడిగా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మలయాళ కథానాయకుడు ఫహద్ ఫాజిల్.. ఇప్పుడు హిందీ చిత్రపరిశ్రమలో తొలి అడుగు వేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఆయన ప్రధాన పాత్రలో దర్శకుడు ఇంతియాజ్ అలీ ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. దక్షిణాదిలో తనేంటో నిరూపించుకున్న ఫహద్.. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టాలని కొన్ని నెలలుగా ఇంతియాజ్‌తో చర్చలు చేస్తున్నారు. చివరకు దర్శకుడు చెప్పిన కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారాయన. ఈ ప్రాజెక్టులో ఫహద్ సరసన త్రిప్తి డిమ్రీ నటించనుంది. వచ్చే ఏడాదిలో చిత్రీకరణ ప్రారంభించనున్నారని ఫహద్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.


ఫహాద్ ఫాజిల్

# మిస్సెస్ క్వీన్ ఆఫ్ తెలంగాణ పోస్టర్ రిలీజ్

**మిస్సెస్ క్వీన్ ఆఫ్ తెలంగాణ** పోస్టర్ ను సంయుక్తంగా విడుదల చేసిన హీరోయిన్స్ ఇంద్రజ, రాశి.. బి మీడియా ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో మిసెస్ క్వీన్ అఫ్ తెలంగాణ అందాల పోటీ డిసెంబర్ 28న నిర్వహించబడుతోంది. దీనికి సంబంధించిన పోస్టర్ లాంచ్ ఈవెంట్ ఫిల్మ్ ఛాంబర్ లోవైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ తారలు రాశి, ఇంద్రజ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు వారిద్దరి చేతుల మీదుగా పోస్టర్ లాంచ్ జరిగింది. అలాగే ఈ ఈవెంట్‌లో మాజీ మిసెస్ ఇండియా ఫైనలిస్ట్ ప్రియ కసబా, నటి సోని చరిష్ట, సీరియల్ ఆర్టిస్ట్ మహతి, యాంకర్ హాసిని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈవో కిరణ్ మాట్లాడుతూ ఈ ఈవెంట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం స్త్రీ సాధికారత. మహిళలు కేవలం ఒంటింటి కె పరిమితం అవ్వకుండా ఇలాంటి కార్యక్రమాల్లో పార్టిసిపేట్ చేసి తమ టాలెంట్ ప్రూవ్ చేసుకునే అవకాశం కలిపిస్తోంది. ఈవెంట్ ఆడిషన్స్ ఈనెల 14 నుంచి 21 వరకు జరుగుతాయి .అలాగే గ్రాండ్ ఫైనల్ ఈవెంట్ డిసెంబర్ 28న వైభవంగా జరగనుంది అని బి మీడియా కిరణ్ తెలిపారు.





శ్రీ లీలా న్యూ లుక్

07-12pg10exHMNWJQEK.qxd OKk:07-12pg10exHMNWJQEK.qxd 1/1/02 7:48 AM Page 1



# మరోసారి చేతులెత్తేసిన టీమిండియా

## తొలిటెస్ట్‌లో180 పరుగులకే ఆలౌట్

## 94 పరుగుల వెనుకంజలో ఆస్ట్రేలియా



**న్యూఢిల్లీ:** అడిలైడ్ వేదికగా భారత్ ఆస్ట్రేలియాతో మధ్య జరుగుతున్న డే/నైట్ టెస్టులో మొదటి రోజు ఆట ముగిసింది. తొలిరోజు ఆట పూర్తయ్యే సమయానికి ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 94 పరుగుల వెనకంజలో ఉంది. ప్రస్తుతం ఆసీస్ స్కోర్ 86-1గా ఉంది. ఉస్మాన్ ఖ్వాజా 13 పరుగులతో ఔట్ కాగా, మార్నస్ లబుషేన్ 20 పరుగులు, నాథన్ మెక్స్వీని 38 పరుగులతో క్రీజ్లో ఉన్నారు. ఉస్మాన్ ఖ్వాజా వికెట్ బుమ్రాకు దక్కింది. అంతకు ముందు టీమిండియా బ్యాటింగ్ ప్రారంభించి 180 పరుగులకు ఆలౌట్ అయింది. టీమిండియా బ్యాటర్లందరూ మరోసారి చేతెలెత్తేయడంతో భారత జట్టు తక్కువ పరుగులకే ఆలౌట్ అయింది. నితీష్ కుమార్‌రెడ్డి 42 పరుగులు, రాహుల్ 37 పరుగులు, శుభమన్ గిల్ 31 పరుగులు చేశారు. రిషబ్ పంత్ 21 పరుగులు చేయగా, అశ్విన్ 21 పరుగులు చేశారు. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ఆరు వికెట్లుతీసి భారత బ్యాటింగ్‌ను కుప్పకూల్చాడు. ఈ మ్యాచులో టాస్‌గెలిచిన టీమిండియా బ్యాటింగ్ ఎంచుకుంది. భారత జట్టుకు మ్యాచ్ తొలి బంతిలోనే దిమ్మతిరిగే షాక్ తగిలింది. తొలి ఇన్నింగ్స్ తొలి బంతికే యశస్వీ జైస్వాల్ ఔటయిపోయాడు. స్కోరు బోర్డుపై ఒక్క పరుగు కూడా చేరకముందే భారత జట్టు తొలి వికెట్ కోల్పోయింది. తొలి బంతికే యశస్విని మిచెల్ స్టార్క్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. ఆ తర్వాత కేఎల్ రాహుల్, శుభ్ మన్ గిల్ టీమిండియాను ఆదుకున్నారు. కంగారు బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ జోడీ స్కోరు బోర్డును 50 పరుగుల దాటించి భారత్‌ను మళ్లీ రేసులోకి తెచ్చింది. అయితే 51 బంతుల్లో 31 పరుగులు చేసిన శుభమన్ గిల్ అవుటవ్వడంతో 69 పరుగుల వద్ద భారత జట్టు రెండో వికెట్ కోల్పోయింది.

ఆ తర్వాత భారత బ్యాటర్లు స్కోర్లు చేసినా వాటిని భారీ స్కోర్లుగా మలచడంలో మాత్రం విఫలమయ్యారు. కేఎల్ రాహుల్ కూడా 37 పరుగులు చేసి స్టార్క్ బౌలింగ్లో పెవిలియన్ కు చేరడంతో భారత్ కష్టాల్లో పడింది. ఓ దశలో 69 పరుగుల వరకూ ఒక్కటే వికెట్ కోల్పోయిన టీమిండియా, ఆ తర్వాత 77 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఎన్నో ఆశలు పెట్టుకున్న విరాట్ కోహ్లీ కూడా 7 పరుగులకే అవుట్ కావడంతో 81 పరుగుల వద్ద భారత జట్టు నాలుగో వికెట్ కోల్పోయింది. 81 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన టీమిండియా కష్టాలు తర్వాత కూడా కొనసాగాయి. రోహిత్ శర్మ మరోసారి విఫలం అయ్యాడు. 87 పరుగుల వద్ద రోహిత్ వికెట్‌ను కూడా కోల్పోయింది. హిట్ మ్యాన్ రోహిత్ కేవలం 3 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. కానీ రిషభ్ పంత్‌తో జత కలిసిన నితీశ్ కుమార్ భారత్‌ను మరోసారి ఆదుకున్నాడు.

టాపార్డర్ బ్యాటర్లంతా వెనుదిరుగుతున్నా దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. 21 పరుగులు చేసి పంత్ వెనుదిరిగినా, నితీశ్ మాత్రం కంగారు బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. 54 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 42 పరుగులు చేసిన నితీశ్‌ను స్టార్క్ అవుట్ చేశాడు. అశ్విన్ కూడా 22 పరుగులతో పర్వాలేదనిపించాడు. దీంతో టీమిండియా 180 పరుగులైనా చేయగలిగింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ఆరు వికెట్లు తీసి భారత బ్యాటింగ్‌ను కుప్పకూల్చాడు. బొల్లాండ్ 2, కమిన్స్ రెండు వికెట్లు తీశారు.



## టి20లలో.. సెంచరీల స్పీడ్ గన్స్

### అంతర్జాతీయ క్రికెట్‌లో ట్రిబుల్ సెంచరీల డైనమైట్స్

**న్యూఢిల్లీ:** ప్రస్తుత క్రికెట్‌లో బ్యాటర్స్ ఆధిపత్యం జరుగుతోంది. ఫార్మెట్ ఏదైనా సరే బాల్‌ను బౌండరీకి తరలించే పనిలో బ్యాటర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో స్కోర్ బోర్డ్స్‌లో భారీ నంబర్స్ కనపడుతున్నాయి. ఇక పోతే, ప్రస్తుతం జరుగుతున్న దేశవాళీ టోర్నీలో గుజరాత్ ఓపెనర్ ఉర్విల్ పటేల్ ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నాడు. ఐపీఎల్ 2025 వేలంలో అమ్ముడు పోని ఈ క్రికెటర్ టీ20 క్రికెట్ టోర్నమెంట్లో వరుసగా రెండోసారి 40 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. టీ20 క్రికెట్ చరిత్రలో వరుసగా రెండోసారి ఇటువంటి సెంచరీ చేసిన ప్రపంచంలోనే తొలి బ్యాట్స్‌మన్ ఉర్విల్ పటేల్ నిలిచాడు. టీ20 క్రికెట్లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన టాప్ బ్యాట్స్‌మన్ గూర్చి తెలుసుకుంటే ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ సైప్రస్పై 27 బంతుల్లో సెంచరీ చేసి ఫాస్టెస్ట్ టి20 సెంచరీ రికార్డును కలిగి ఉన్నాడు. అలాగే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో గుజరాత్‌కు చెందిన 26 ఏళ్ల వికెట్ కీపర్, బ్యాటర్ త్రిపురపై 28 బంతుల్లో సెంచరీ కొట్టి చరిత్రలో తన పేరు రాసుకున్నాడు. ఇక యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ 2013లో 66 బంతుల్లో 175 పరుగులు చేశాడు. ఇది ఇప్పటికీ టి20 క్రికెట్లో వ్యక్తిగత బ్యాటర్ చేసిన అత్యధిక స్కోరు. అలాగే భారత వికెట్ కీపర్ రిషబ్ పంత్ 2018 ఐపీఎల్‌లో ఢిల్లీ తరపున ఆడుతున్నప్పుడు బెంగళూరులో పూణే వారియర్స్‌పై 32 బంతుల్లో సెంచరీ చేశాడు. దక్షిణాఫ్రికా ఆటగాడు లింపోపోపై నార్త్ వెస్ట్ తరఫున 33 బంతుల్లో సెంచరీ చేశాడు. కాగా అత్యంత వేగవంతమైన ట్రిపుల్ సెంచరీచేసిన ప్లేయర్లలో వీరేంద్ర సెహ్వాగ్ ఒకడు. 2008లో చారిత్రాత్మక ఇన్నింగ్స్ ఆడి ఈ రికార్డు సృష్టించాడు. దక్షిణాఫ్రికాతో చెన్నైలో జరిగిన టెస్టు మ్యాచ్‌లో సెహ్వాగ్ 319 పరుగుల మారథాన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఇన్నింగ్స్ 278వ బంతికి సెహ్వాగ్ ట్రిపుల్ సెంచరీ పూర్తి చేశాడు. ఈ చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లో 42 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు. సెహ్వాగ్ రెండవ ట్రిపుల్ సెంచరీ పాకిస్థాన్‌పై అతను సాధించిన వేగవంతమైన ట్రిపుల్ సెంచరీల జాబితాలో నాల్గవదిగా మారింది. 2004లో ముల్తాన్‌లో జరిగిన మ్యాచ్‌లో 309 పరుగుల ఇన్నింగ్స్ ఆడిన సెహ్వాగ్.. 364 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ పూర్తి చేశాడు. అంతేకాకుండా ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ సాధించిన బ్యాట్స్‌మెన్స్‌లో వీరేంద్ర సెహ్వాగ్ 278 బంతులు, హ్యారీ బ్రూక్ 310 బంతులు, మాథ్యూ హేడెన్ 362 బంతులు, వీరేంద్ర సెహ్వాగ్ 364 బంతులతో రికార్డు నమోదు చేశారు.



### ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో..

## గుకేశ్, డింగ్ మధ్య కొనసాగుతున్న డ్రా

**న్యూఢిల్లీ:** ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్-2024 మ్యాచ్‌లో వరుసగా గేములు డ్రాగా కొనసాగుతున్నాయి. భారత్ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్, చైనాకు చెందిన డింగ్ లిరెన్ మధ్య జరిగిన తొమ్మిదోగేమ్ 54 ఎత్తుల్లో డ్రాగాముగిసింది. ఇద్దరిమధ్య మొత్తం 14 గేములు జరుగుతాయి. ఇందులో ఇప్పటికి తొమ్మిది గేములు పూర్తయ్యాయి. మరో ఐదు గేములు మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం ఇద్దరూ 4.5 పాయింట్లతో సమఉజ్జీగా ఉన్నారు. ఇక మొదట 7.5 పాయింట్లు సాధించిన ప్లేయర్ విశ్వవిజేతగా నిలుస్తాడు. డింగ్ లిరెన్ తొలి గేములో గెలుపొందగా, చెన్నైకిచెందిన 18ఏళ్ల గుకేశ్ మూడోగేమ్ నెగ్గాడు. మిగతా ఏడుగేములు డ్రాగాముగిశాయి. శనివారం పదోగేమ్ జరుగుతుంది.

## వరల్డ్ టూర్‌లో తరుణ్ సంచలనం

### టాప్ సీడ్ ప్రియాన్షుపై విజయం



**న్యూఢిల్లీ:** తెలంగాణ బ్యాడ్మింటన్ రైజింగ్ స్టార్ తరుణ్ మన్నేపల్లి తన కెరీర్లో గొప్ప విజయాన్ని సాధించాడు. గువాహటి మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-100 టోర్నీలో టాప్ సీడ్, ప్రపంచ 35వ ర్యాంకర్ ప్రియాన్షు రజావత్‌ను బోల్తా కొట్టించి తరుణ్ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. అంతకు ముందు జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంప్రచ 77వ ర్యాంకర్ తరుణ్ 24-22, 15-21, 21-13తో ప్రియాన్షును మట్టి కరిపించాడు. 70 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్లో తొలి ఆటలో తరుణ్ మూడు గేమ్ పాయింట్లను కాచుకొని గేమును సొంతం చేసుకున్నాడు.

రెండో గేమ్‌లో ప్రియాన్షు తేరుకోగా, నిర్ణాయక మూడో గేమ్‌లో తరుణ్ పైచేయి సాధించి అద్భుత విజయాన్ని అందుకున్నాడు. ఇక రాత్రి జరిగే క్వార్టర్ ఫైనల్లో ఆరో సీడ్, చైనాకు చెందిన వాంగ్ జెంగ్ జింగ్‌తో తరుణ్ తలపడనున్నాడు. కాగా భారత్‌కే చెందిన సతీశ్ కుమార్, రవి, ఆయుశ్ శెట్టి కూడా క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు. మరోపక్క భారత్ క్రీడాకారిణి వలిశెట్టి శ్రియాన్షి పోరాడి ఓడింది. మహిళల సింగిల్స్ విభాగంలో హైదరాబాద్ ప్లేయర్ శ్రియాన్షి పోరాటం ప్రిక్వార్టర్ ఫైనల్లో ముగిసింది. చైనాకు చెందిన వు లువో యుతో జరిగిన మ్యాచ్లో శ్రియాన్షి 21-19, 12-21, 12-21తో ఓటమిపాలైంది. అలాగే భారత్‌కే చెందిన మాన్సి సింగ్, తన్వీ శర్మ, అన్మోల్ ఖరబ్ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు.

మహిళల డబుల్స్‌లో తనీషా క్రాస్టో-అశ్విని పొన్నప్ప, ప్రియ-శ్రుతి మిశ్రా జోడీలు క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాయి. కాగా మిక్స్డ్ డబుల్స్ విభాగంలో తనీషా క్రాస్టో-ధ్రువ్ కపిల, రోహిత్-రిదువర్షిణి, అశిత్-అమృత, కనపురం సాతిక్స్ రెడ్డి-వైష్ణవి జోడీలు క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాయి.

## అండర్19 ఆసియా కప్‌లో..ఫైనల్‌కు భారత్

**న్యూఢిల్లీ:** షార్జా వేదికగా జరుగుతున్న అండర్19 ఆసియా కప్‌లో భారత్ అదరగొడుతోంది. వరుస విజయాలతో ఫైనల్‌కు దూసుకువెళ్లింది. శుక్రవారం శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. 174 పరుగుల లక్ష్యాన్ని 21.4 ఓవర్లలో మూడు వికెట్లు నష్టపోయి ఛేదించింది. టీమ్‌ఇండియా బ్యాటర్లలో 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మెరుపు అర్ధశతకాన్ని బాదాడు. 24 బంతుల్లోనే అతడు హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం 36 బంతులు ఎదుర్కొన్న అతడు 6 ఫోర్లు, 5 సిక్సర్లు బాది 67 పరుగులు చేశాడు. అతడితో పాటు మరో ఓపెనర్ ఆయుష్ మాత్రే (34) రాణించారు. లంక బౌలర్లలో విహాస్ థెమ్మిక, విరన్ చాముదిత, ప్రవీణ్ మనీషాలు తలా ఓ వికెట్ తీశారు. అంతకు ముందు మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక 46.2 ఓవర్లలో 173 పరుగులకు ఆలౌటైంది. లక్విన్ (69) హాఫ్ సెంచరీ చేశాడు. షరుజన్ (42) రాణించాడు. భారత బౌలర్లలో చేతన్ శర్మ మూడు వికెట్లు తీశాడు. కిరణ్, ఆయుష్‌లు చెరో రెండు వికెట్లు పడగొట్టారు. హార్దిక్, గుహాలు చెరో వికెట్ సాధించారు. భారత బౌలర్ల ధాటికి లంక 8 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో లక్విన్ - షరుజన్ జోడీ లంకను ఆదుకుంది. వీరిద్దరు నాలుగో వికెట్‌కు 93 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఆ తరువాత భారత బౌలర్లు మరోసారి విజృంభించడంతో లంక ఓ మోస్తరు స్కోరుకు పరిమితమైంది. ఇక ఫైనల్ మ్యాచ్ డిసెంబర్ 8 ఆదివారం జరగనుంది.

వాణిజ్యం

# కీలక వడ్డీరేట్లు యథాతథం

**ముంబై, డిసెంబరు 6:** విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లను యథాతథంగా కొనసాగించింది. ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ శుక్రవారం ప్రకటించారు. రెపో రేటు 6.5శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది 11వ సారి కావడం విశేషం. డిసెంబరు 4 నుంచి మూడు రోజుల పాటు ఆర్‌బిఐ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష జరిగింది. ఆ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ శుక్రవారం వెల్లడించారు. ద్రవ్యోల్బణం, ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకొని ఈ సారి కూడా వడ్డీరేట్లలో మార్పులు చేయొద్దని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సారి స్థిర విధాన వైఖరిని కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. 2024-25లో వాస్తవ జిడిపి వృద్ధిరేటు అంచనా 6.6శాతం. గత ద్వైమాసిక సమీక్షలో దీన్ని 7.2 శాతంగా అంచనా వేయగా, ప్రస్తుతం కాస్త తగ్గించాల్సి వచ్చింది. జులై-సెప్టెంబరు త్రైమాసికంలో వృద్ధిరేటు అంచనాల కంటే తక్కువగా 5.4శాతంగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాలు పెంపు. గతంలో దీన్ని 4.5 శాతంగా పేర్కొనగా, తాజాగా 4.8శాతం ఉండొచ్చని అంచనా. ఆహార పదార్థాల ధరల పెరుగుదలతో ద్రవ్యోల్బణం అంచనాలను పెంచాల్సి వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనూ కరెంట్ ఖాతా లోటు స్థిరంగా ఉంటుంది. ద్రవ్యలభ్యత మిగులుస్థాయిలోనే ఉంది. బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు బలంగా కొనసాగుతున్నాయి. ఆర్థిక రంగం ఉత్తమంగా ఉంది. క్యాష్ రిజర్వ్ రేషియోను 4.5శాతం నుంచి 4 శాతానికి తగ్గిస్తున్నాం. బ్యాంకులకు రూ.1.16 లక్షల కోట్ల నగదును అందుబాటులో ఉంచుతాం. రూపాయి విలువను బలోపేతం చేసేందుకు ఎన్‌ఆర్‌ఐ డిపాజిట్లపై వడ్డీరేటు పరిమితిని పెంచుతున్నాం. వ్యవసాయ రంగంలో తనఖా లేని రుణాల పరిమితిని రూ.1.6లక్షల నుంచి రూ.2 లక్షలకు పెంచుతున్నామన్నారు.



## ఒకే రోజు మూడు ఐపిఒలు

**ముంబై, డిసెంబరు 6:** కేలెండర్ సంవత్సరం చివరి నెల అయిన డిసెంబర్‌లోనూ ఐపిఒల సందడి కొనసాగనుంది. హ్యుందాయ్, స్విగ్గీ, ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ వంటి పేరు మోసిన కంపెనీలు ఇప్పటికే పబ్లిక్ ఇష్యూకు రాగా.. వచ్చేవారమూ అదే తరహా సందడి నెల కొనబోతోంది. ఈ జాబితాలో విశాల్ మెగామార్ట్, మొబిక్విక్, సాయి లైఫ్ సెన్సెన్ కంపెనీలు ఉన్నాయి. ఈ మూడు ఐపీఓలు ఒకేరోజు (డిసెంబర్ 11న) సబ్‌స్క్రిప్షన్‌కు రానున్నాయి. మూడు కంపెనీల ఇష్యూ పరిమాణం, ధరల శ్రేణి, ఇతర వివరాలు ఇప్పుడు చూద్దాం.

గురుగ్రామ్‌కు చెందిన ఫిన్టెక్ సంస్థ మొబిక్విక్ (వన్ మొబిక్విక్స్ సిస్టమ్స్) ఐపీఓ డిసెంబర్ 11న ప్రారంభం. 13న ముగియనుంది. ఐపీఓలో ధరల శ్రేణిని రూ.265278గా నిర్ణయించారు. రిటైల్ ఇన్వెస్టర్లు 53 ఈక్విటీ షేర్లు కలిగిన లాట్ను కొనుగోలు చేయవలసి ఉంటుంది. మిగిలిన ధర వద్ద రూ.14,787 వెచ్చించాల్సి ఉంటుంది. పూర్తి తాజా షేర్ల జారీ ద్వారా ఈ పబ్లిక్ ఇష్యూ జరగనుంది. ఐపీఓ ద్వారా రూ.572 కోట్లు కంపెనీ సమీకరించనుంది. ఈ నిధులను ఫైనాన్షియల్, పేమెంట్ సర్వీసెస్ వృద్ధికి, మెషిన్ లెర్నింగ్, ఏఐ అందిపుచ్చుకోవడంతో పాటు టెక్నాలజీ మెరుగునకు వినియోగించనుంది. కొంత మొత్తం సాధారణ అవసరాలకు వినియోగించబడుతుంది. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న సాయి లైఫ్‌సెన్సెస్ తొలి పబ్లిక్ ఆఫర్ కూడా డిసెంబర్ 11న ప్రారంభమై 13నముగియనుంది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ.950 కోట్ల విలువైన షేర్లను జారీ చేయనున్నారు. అలాగే 3.81 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించబడుతుంది. గరిష్ఠ ధర వద్ద మొత్తం రూ.3043 కోట్లు కంపెనీ సమీకరించనుంది. ఇష్యూలో ధరల శ్రేణిని రూ.522రూ.549గా నిర్ణయించింది. కనీసం 27 షేర్లకు (లాట్) దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రూ.14,823 అవసరం అవుతాయి. ఐపీఓ ద్వారా వచ్చిన నిధులను రుణాల చెల్లింపులకు, సాధారణ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 6:** ఆర్బీఐ పరపతి సమీక్ష నిర్ణయాలు మదుపర్లను మెప్పించగా వరుసగా ఐదు రోజుల లాభాలకు బ్రేకపడింది. కీలకమైన రెపోరేటును స్థిరంగా ఉంచిన ఆర్బీఐ.. క్యాష్ రిజర్వ్ రేషియోను మాత్రం 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. జీడీపీ వృద్ధి మందగించిన వేళ సీఆర్ఆర్ తగ్గించొచ్చన్న అంచనాకు మదుపర్లు ముందే రావడంతో.. ఆర్బీఐ ప్రకటన మార్కెట్లో జోష్ నింపలేదు. దీంతో రోజంతా పెద్దగా మెరుపుల్లేకుండానే సూచీలు ఒడుదొడుకుల్లో చలించాయి. సెన్సెక్స్ ఉదయం 81,881.54 పాయింట్ల వద్ద స్వల్ప లాభాలలో అంచనా. ఇంట్రాడేలో 81,506.19-81,825.81 మధ్య కదలాడింది. చివరికి 56.74 పాయింట్ల నష్టంతో 81,708,12 వద్ద స్థిరపడింది.



 నిఫ్టీ సైతం 35.85 పాయింట్ల నష్టంతో 24,6725 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.68గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, మారుతీ సుజుకీ, ఎల్అండ్, బటీసీ ప్రధానంగా లాభపడగా, అదానీ పోర్ట్స్, భారతీ ఎయిర్‌టెల్, ఏషియన్ కంపెనీస్, ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫినెసర్స్ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 1162 బ్రాండ్ వద్ద కొనసాగగా, బంగారం ఔన్స్ ధర 2660 డాలర్ల వద్ద ట్రేడయింది.

సోషల్ మీడియాలో ఆర్బీఐ ఉన్నతాధికారుల ద్వారా ఆర్థికసలహాలు ఇస్తున్నట్లు ప్రసారమవుతున్న నకిలీ వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిందిగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రజలని హెచ్చరించడమైనది.

రిజర్వ్ బ్యాంక్ కొన్ని పెట్టుబడి పథకాలను ప్రారంభించినట్లు లేదా మద్దతు ఇస్తున్నట్లు పేర్కొంటూ సోషల్ మీడియాలో ఆర్బీఐ గవర్నర్‌కు సంబంధించిన నకిలీ వీడియోలు ప్రసారం అవుతునట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దృష్టికి వచ్చింది. ఈ వీడియోలు సాంకేతిక సాధనాలను ఉపయోగించి ఇటువంటి పథకాలలో తమ డబ్బును పెట్టుబడి పెట్టమని ప్రజలకు సలహా ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నాయి.

భారతీయ రిజర్వ్ బ్యాంక్ యొక్క ఏ అధికారి కూడా అటువంటి కార్యకలాపాలలో పాల్గొనడం లేదా మద్దతు ఇవ్వడం లేదని మరియు ఈ వీడియోలు నకిలీవని స్పష్టం చేయడమైనది. రిజర్వ్ బ్యాంక్ ఇలాంటి ఆర్థిక పెట్టుబడి సలహాలు ఇవ్వదు.

అందువల్ల సోషల్ మీడియాలో ప్రసారం చేయబడిన ఇటువంటి నకిలీ (డీప్‌ఫేక్) వీడియోలతో ప్రభావితులయ్యి వాటి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రజలని హెచ్చరించడమైనది.

ఆర్బీఐ వెబ్ సైట్‌ని సందర్శించేందుకు ఇక్కడ స్కాన్ చేయండి.

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.